04-10Pg1exHMNWJQEBPRCKLT.qxd:04-10Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 5:59 AM Page 1

నెరవేరుతున్న మరో హామీ
ఆటోడ్రైవర్ల సేవలో
శ్రమజీవులకు గౌరవం, స్వావలంబనకు ప్రోత్సాహం

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-10-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 243 పేజీలు: 16 వెల: 6.50

నెరవేరుతున్న మరో హామీ
ఆటోడ్రైవర్ల సేవలో
శ్రమజీవులకు గౌరవం, స్వావలంబనకు ప్రోత్సాహం



04-10pg2exHMNWJQEC.qxd:04-10pg2exHMNWJQEC.qxd 1/1/02 7:10 AM Page 1





వరద పరిస్థితులపై వివరాలు సేకరిస్తున్న హోంమంత్రి అనిత

## భారీ వర్షాలు, వరదలపై హోంమంత్రి అనిత సమీక్ష

>> ప్రభావిత ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితులపై మంత్రి ఆరా తీశారు.ప్రజలకు ఎటువంటి అసౌర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని,ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు 24/7 ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సహాయక చర్యల్లో ఎన్‌డిఆర్‌ఎఫ్,ఎస్‌డిఆర్‌ఎఫ్,పోలీసు,ఫైర్ సిబ్బంది సమర్ధవంతంగా, వేగంగా స్పందించాలని మంత్రి స్పష్టంచేశారు.వంశధార,నాగావళి నదుల తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులను ఆదేశించారు.విపత్తు సమయంలో ప్రజలు తక్షణమే టోల్ ఫ్రీ నెం.112,1070,1800 425 0101ద్వారా సమాచారం పొందవచ్చని మంత్రి తెలిపారు.విపత్తుల సంస్థ నుంచి హెచ్చరిక సందేశం వచ్చిన వేంటనే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళాలని సూచించారు.

# ఒడిశాలోని గోపాల్‌పూర్ వద్ద తీరం దాటిన తీవ్ర వాయుగుండం

### విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ టెలికాన్ఫరెన్స్

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశాలోని గోపాల్‌పూర్ వద్ద తీవ్ర వాయుగుండం తీరం దాటినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. వాయువ్య దిశగా కదిలి బలహీన పడుతున్నట్లు పేర్కొంది. తీరం దాటినా తీవ్ర వాయుగుండం ప్రభావం కొనసాగుతుందని అధికారులు తెలియజేశారు. నేడు ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు చెప్పారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు.ఒడిశాలో కురిసిన వర్షాల కారణంగా శ్రీకాకుళం జిల్లాలో వరద ఉధృతి పెరిగింది. అటు నుంచి వచ్చిన నీరు వంశధార, నాగావళి, బహుదా, మహేంద్రతనయ నదుల్లో ప్రవేశిస్తోంది. దీంతో హిరమండలం గొట్టా బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఆ బ్యారేజీ నుంచి వచ్చిన వంశధార నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. బూర్జ మండలంలోని నారాయణపురం ఆనకట్ట వద్ద నాగావళి నదిలో వరద ప్రవాహం పెరుగుతోంది. మహేంద్రతనయ నదిలో పెరిగిన నీటి ప్రవాహం కారణంగా శ్రీకాకుళం పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్, మహేంద్రనగర్ వీధిలోకి వరద వచ్చి చేరింది. దీంతో నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను జిల్లా కలెక్టర్ అప్రమత్తం చేశారు. వరద ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాల్లో కలెక్టర్, ఎస్పీ పర్యటించారు. జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.తీవ్ర వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అలెర్ట్ అయ్యింది. ఉత్తరాంధ్ర జిల్లా కలెక్టర్లతో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వాయుగుండం ప్రభావంతో ఈరోజు రాత్రి, రేపు ఉత్తరాంధ్రలో కొన్ని చోట్ల భారీ వర్షాలు పడతాయని అంచనా. ఇప్పటికే శ్రీకాకుళం జిల్లాల్లో అతిభారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. తీరం వెంట ఈదురుగాలులకు ఆస్కారం ఉంది. ఈ రాత్రికి అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలన్నారు. రోడ్డు మీద పడే చెట్లను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. వంశధార, నాగావళి వరదకు ఛాన్స్ ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ఉత్తరాంధ్రలో భారీ వర్షాలపై విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల వల్ల ఏర్పడిన విద్యుత్ అంతరాయాన్ని ఎప్పటికప్పుడు పునరుద్ధరించాలని ఆదేశించారు. చెట్లు కూలి, కొమ్మలు విరిగి తలెత్తే విద్యుత్ అంతరాయం సమస్యలకు యంత్రాంగం తక్షణమే స్పందించాలన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఫిర్యాదులు ఇప్పటికే 70 శాతం పరిష్కరించామని అధికారులు వివరణ ఇచ్చారు. వచ్చిన ఫిర్యాదుల్ని నిర్ణీత కాలపరిమితి పెట్టుకుని పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు.

# దక్షిణ మధ్య రైల్వేలో సిబిఐ దాడులు

### లంచం డిమాండ్ చేసిన రైల్వే ఆసుపత్రి ఆఫీసు సూపరింటెండెంట్ అరెస్టు

### త్వరలో విజయవాడ, గుంతకల్లు రైల్వే డివిజన్‌లలో కూడా..

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 3, ప్రభాత వార్త:** దక్షిణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న అవినీతి అక్రమార్కులపై సి బి ఐ మరోసారి పంజా విసిరింది.. దక్షిణ మధ్య రైల్వే నాందేడ్ డివిజన్ లో క్లీనింగ్ పనులకు సంబంధించిన రూ.91,576 రూపాయల బిల్లును మంజూరు చేసేందుకు, ఓ ప్రైవేటు కంపెనీకి హౌస్ కీపింగ్, క్లీనింగ్ పనులకు సంబంధించి రూ.1.25 లక్షల రూపాయల విలువైన పనులనుకు సంబంధించి సదరు ఆఫీసు సూపరింటెండెంట్ పాతికవేల రూపాయలను డిమాండ్ చేయగా బాధితులు 20 వేల రూపాయల లంచాన్ని చెల్లించేందుకు ముందస్తు ఒప్పందం కుదుర్చుకున్నారు. బాధితులు విషయాన్ని సి బి ఐ కి ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన సి బి ఐ వర్గాలు దక్షిణ మధ్య రైల్వే నాందేడ్ డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆఫీసు సూపరింటెండెంట్ తోపాటు మరోకరిని అరెస్టు చేసినట్లు సి బి ఐ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా, దక్షిణ మధ్య రైల్వే జోన్ లోని విజయవాడ, గుంతకల్లు రైల్వే ఆసుపత్రిలలో కూడా దీర్ఘకాలిక సిక్ లీవు, మెడికల్ డీక్యాటగిరైజేషన్, రియంబర్స్ మెంట్, వికాలాంగుల ధృవీకరణ వంటి కేసులు ఏళ్ళతరబడి పెండింగ్ లో ఉన్న వాటిపై కూడా సి బి ఐ, సి వి సి వర్గాలు నిఘా ఉంచినట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం.

# వరద ముంపులో ఉత్తరాంధ్ర

### భారీగా పంటనష్టం

### నలుగురు మృతి

**విజయనగరం, అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** వర్షాలు, వరదలు ఉత్తరాంధ్రాని అతలా కుతలం చేస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా మూడు జిల్లాలు తీవ్రంగా నష్టపోయాయి. నలుగురు ప్రాణాలు కోల్పోగా వందలాది ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లింది. శ్రీకాకుళం జిల్లా మందస మండలం తొబ్బురులో ఇద్దరు, విజయనగరం జిల్లా కురుపాం మండలంలో ఒకరు, విశాఖలో మృతి చెందారు. భారీ వర్షాలతో వాగులు,వంకలు. వంశధార, నాగావళి పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం రెడ్అలర్ట్ ప్రకటించింది. అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. జిల్లా కలెక్టర్లు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తున్నారు.



# భారత్ సత్తా ప్రపంచం చూసింది

### ఎయిర్ చీఫ్ మార్షల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** ఆపరేషన్ సిందూర్ సత్తా ఎలాంటిదో ప్రపంచం చూసిందని వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. స్పష్టమైన లక్ష్యంతో ఆపరేషన్ సిందూర్‌ను భారత్ ప్రారంభించిదని, లక్ష్యం నెరవేరిన తర్వాత త్వరగా యుద్ధాన్ని ముగించిందని వ్యాఖ్యానించారు. యుద్ధాన్ని ఎలా ముగించాలో భారత్‌ను చూసి ప్రపంచం నేర్చుకోవాలని సూచించారు. భారత్ దాడుల్లో పాక్‌కు చెందిన ఎఫ్16, ఎఫ్17 యుద్ధ విమానాలు నేలకూలినట్లు తెలిపారు. సుదర్శన్ చక్ర గగనతల రక్షణ వ్యవస్థ కోసం త్రివిధ దళాలు పని చేయడం మొదలుపెట్టినట్లు తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోయే ఒక పాఠంలా నిలుస్తుంది. ఈ యుద్ధం స్పష్టమైన లక్ష్యంతో ప్రారంభించాం. దానిని దీర్ఘకాలం పొడిగించకుండా త్వరగా ముగించాం. ప్రస్తుతం ప్రపంచంలో ఏం జరుగుతుందో మనం చూస్తున్నాం. రెండు యుద్ధాలు (గాజాఇజ్రాయెల్, రష్యా ఉక్రెయిన్) ముగింపు గురించి అసలు ఎలాంటి చర్చలు లేవు. కానీ మేం త్వరగా పాకిస్తాన్ కాల్పుల విరమణ కోసం అడిగేలా చేశాం. నిర్దేశించిన లక్ష్యాలు నెరవేరినందున ఆ శత్రుత్వాలను ముగించాలని మేం కూడా నిర్ణయించాం. ఈ విషయాన్ని ప్రపంచం మనల్ని చూసి నేర్చుకోవలసిన అంశంగా నేను భావిస్తున్నా' అని ఏపీ సింగ్ తెలిపారు.ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్‌కు చెందిన 5 యుద్ధ విమానాలను, త్రివిధ దళాల సమన్వయంతో పాక్‌కు చెందిన పది ఫైటర్ జెట్ విమానాలను ధ్వంసం చేసినట్లు తెలిపారు. వాటిలో ఎఫ్16, ఎఫ్17 యుద్ధ విమానాలు ఉన్నట్లు పేర్కొన్నారు. శత్రువుల స్థావరాలను గురిచూసి కొట్టడంతో పాక్‌లోని ఉగ్రస్థావరాలతో పాటు రాడార్ వ్యవస్థలు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు,రన్‌వేలు, హ్యాంగర్‌లు, యుద్ధ విమానాలు,ధ్వంసమయ్యాయని వివరించారు. దీంతో కాల్పుల విరమణపై పాక్ కాళ్ల బేరానికి వచ్చిందన్నారు.ఈ విషయంలో మరెవరి జోక్యం లేదని, ఇస్లామాబాద్ కోరడంతోనే తాము కాల్పులవిరమణకు అంగీకరించామని తెలిపారు. భవిష్యత్తు భద్రతా సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొనేందుకు రక్షణ రంగంలో స్వావలంబన ముఖ్యమని ఏపీసింగ్ స్పష్టం చేశారు. సుదర్శన్ చక్ర గగనతలరక్షణ వ్యవస్థ కోసం త్రివిధ దళా లు పని చేయడం మొదలుపెట్టినట్లు తెలిపారు.



శుక్రవారం హర్యానాలోని రోహతక్‌లో జరిగిన ఖాదీ మహోత్సవ్‌లో పాల్గొన్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# అమరావతికి 'భూసేకరణ'

>> ని ఎస్సీసీకి ఇచ్చారని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టును గత జగన్ ప్రభుత్వం మూలన పడేసిందని విమర్శించారు. తిరుపతిలో ప్రతి సంవత్సరం ఫ్లోటింగ్ పాపులేషన్ పెరుగుతూనే ఉందని తెలిపారు.ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకొని అవసరమైన పనులు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అనంతపురం ఉరవకొండ - వజ్రకరూరుకి కొత్త లిఫ్ట్ స్కీంకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్. దీని ద్వారా 10వేల 500 ఎకరాలకు సాగునీరు, తాగునీరు వస్తుంది. ఈ పనులకు మంత్రి మండలి ఆమోదం. ఏపీ టూరిజం పాలసీలో క్యారవాన్ టూరిజం, హోమ్‌స్టే ప్రోత్సాహకాలు చేర్చాం. పెన్నా నదిపై మిడ్ పెన్నా రిజర్వాయర్‌ని 1962లో నిర్మించారు. గత ఐదేళ్ల నిర్వహణ చేయకపోవడంతో చాలా ఇబ్బందులు వచ్చాయి. స్త్రీ శక్తి పథకాన్ని 10 కోట్ల మంది మహిళలు ఉపయోగించుకున్నారు. రూ.15వేల చొప్పున ఆటోడ్రైవర్‌లకు ప్రతి జిల్లాల్లో ఆటోడ్రైవర్‌ల సేవలో పథకం అమలు చేస్తున్నాం. పథకం ద్వారా 2 లక్షల 90వేల 669 మందికి లబ్ధి చేకూరనుంది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024 -2029కి క్యారవాన్ పార్కులు, క్యారవాన్‌లకి కేబినెట్ ఆమోదం. క్యారవాన్లు పెట్టేవారికి లైఫ్ ట్యాక్స్ , పార్కులు ఏర్పాటు చేసేవారికి స్టాంప్ డ్యూటీ మినహాయింపు. బదిలీల్లో 100శాతం ఇన్సెంటివ్ ఉంటుంది. మొదటిగా వచ్చిన 25 క్యారవాన్‌లకు 100శాతం లైఫ్ టాక్స్ మాఫీ. తర్వాత వచ్చే వాటికి ఇన్సెంటివ్‌లు ఉంటాయి. హోంస్టేలకు సంబంధించి టూరిజం పాలసీకి ఆమోదం. 1 నుంచి 6 రూములు హోంస్టేల కిందకు వస్తాయని.. అంతకు మించితే హోటల్‌గా పరిగణిస్తాం. ఈ హోంస్టేలలో ఓనర్‌లు కూడా అందులో నివాసం ఉండాలి అనే నిబంధన తప్పనిసర్థి అని తెలిపారు. **నూతన ఎమ్మెల్యేల పని తీరుపై సీఎం అసంతృప్తి:** ఏపీ అసెంబ్లీలో నూతన ఎమ్మెల్యేల పని తీరుపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశాల్లో వారు ఏ అంశాలపై మాట్లాడుతున్నారో ఆలోచన ఉండాలన్నారు.కేబినెట్ భేటీ తర్వాత పలు అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఎమ్మెల్యేలను నియంత్రించాల్సిన బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులదేనని స్పష్టం చేశారు. అసెంబ్లీలో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టారీతిన మాట్లాడారని ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జి మంత్రుల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. శాఖాపరంగా ఎలాంటి విమర్శలొచ్చినా గట్టిగా స్పందించాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. చరిత్రలో తొలిసారి 93 శాతం రిజర్వాయర్లు నింపామని విజన్2047లోని 10 సూత్రాల్లో ఇదో కీలక పరిణామమని సీఎం అన్నారు. పూర్వోదయ పథకంలో ఏపీకి స్థానం లభించిందన్న సీఎం చంద్రబాబు తద్వారా రాష్ట్రానికి రూ.65 వేల కోట్లు వచ్చే అవకాశమున్నట్లు వెల్లడించారు. అలానే ఉద్యాన, ఆక్వా రంగాల్లో రూ.65 వేల కోట్లు వచ్చే అవకాశం ఉందన్న సీఎం పశువుల హాస్టళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ విజయవాడ ఉత్సవ్ తరహా ఈవెంట్లు పెట్టాలని స్థానిక పండుగలను ప్రోత్సహించేలా నెలకో ఈవెంట్ ఉండేలా చూడాలని సూచించారు. కడపలో జిందాల్ ఉక్కు పరిశ్రమను 2028 లోపు పూర్తి చేస్తామన్న చంద్రబాబు ఈ నెల 16న ప్రధాని కర్నూలు పర్యటనను విజయవంతం చేయాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృత్తం కాకుండా ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 16వ తేదీన జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమావేశాన్ని విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు వివరించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## 100మందిపైగా మావోయిస్టుల లొంగుబాటు

>> చుట్టారు.నెలరోజుల క్రితం బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ ఎదుట 80 మంది మావోయిస్టులు లొంగిపోగా తాజాగా గురువారం 103 మంది మావోయిస్టులు లొంగిపోవడం సంచలనం కలిగించింది.లొంగిపోయిన వారిలో ఇరవై మంది మహిళలు ఉన్నారు.మరో 49 మంది పై సుమారు కోటి రూపాయల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు.లొంగిపోయిన మావోయిస్టులకు తక్షన పరిహారం ఒక్కొక్కరికి యాభై వేల రూపాయల నగదును అందజేసారు.మావోయిస్టు ఉద్యమంలో ఉండి సాధించేది ఏమి లేదని చత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షమ పథకాలు వినియోగించుకోవాలని జనజీవన స్రవంతిలో కలిసిపొయి ప్రశాంత జీవనం గడపాలని ప్రభుత్వం లోన్ వర్కట్ (ఇంటికి రండి ) కార్యక్రమానికి ఆకర్షితులై లొంగిపోతున్నారని ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు.

# వరద బాధితులకు అండగా ఉంటాం

>> ఉత్తరాంధ్ర జిల్లాల్లో దాదాపు 90 శాతం మేర విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని ఈపీడీసీఎల్ అధికారులు వెల్లడించారు. ఈ రోజు సాయంత్రంలోగా అన్ని ప్రాంతాల్లోనూ విద్యుత్ పునరుద్ధరించాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్దరణలో ఎక్కడా జాప్యం లేకుండా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస, సరుబుజ్జిలి మండలాల్లో వంశధార నదీ ఉధృతంగా ప్రవహించడంతో 2 మండలాల్లో పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. నది ఉధృతిని ఆముదాలవలస ఎస్సై బాలరాజు సిబ్బందితో కలిసి పరిశీలన చేపట్టారు. వరద ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని, గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే ఆమదాసలవలస నిర్వాసిత ప్రాంతానికి తరలిస్తామని గ్రామస్థులకు తెలిపారు. సరుబుజ్జిలి మండలంలో పెద్ద మాలపేట, అగ్రహారం, ఎరగాం, పాతపాడు, చిన్న కాకితాపల్లి, పెద్ద సబలాపురం వద్ద వరి, మొక్కజొన్న, ఉద్యాన పంటలు ముంపునకు గురయ్యాయి. శ్రీకాకుళం జిల్లాలోని ఆమదాలవలస మండలం మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాల కారణంగా విద్యుత్ శాఖకు రూ.9 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని వర్చువల్ సమావేశంలో విద్యుత్ శాఖ ఏఈలు శ్రీనివాస్, రవికుమార్ తెలిపారు. భారీ వర్షం ఈదురు గాలులకు పలు ప్రాంతాల్లో 11 పెద్ద విద్యుత్ స్తంభాలు, 7 చిన్న విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో ఎక్కడికక్కడ విద్యుత్ వైర్లు తెగిపడిపోయాయని తెలిపారు. 2 రోజుల నుంచి రాత్రి, పగలు పని చేస్తూ విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. కొన్ని ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉందన్న వాతావరణ శాఖ సమాచారంతో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను ఎప్పటికప్పుడు అలెర్ట్ చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటలు సేవలు అందిస్తూ, అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. పరిస్థితిని ఎదుర్కొనేందుకు బృందాలుసిద్ధంగా ఉండాలని, అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. మంత్రులు,విపత్తునిర్వహణ బృందాలు పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలనిఅలానే అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.

## వారం - వర్జ్యం

04-10-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, శుక్లపక్షం
ద్వాదశి సా.5.03
ధనిష్ఠ ఉ.9.06
వర్జ్యం : మ.3.58-సా.5.30
దు.తె.5.59-ఉ.7.35
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ప్రముఖులను కలుసుకొని ముఖ్య విషయాలపై చర్చిస్తారు.

**వృషభం :** ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందాయి. దీర్ఘకాలిక ఋణాలు తీరతాయి.

**మిథునం:** ఎంతటి కార్యాన్నైనా దీక్ష పట్టుదలతో సాధిస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**కర్కాటకం :** జీవితభాగస్వామి సలహాలు స్వీకరిస్తారు. నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**సింహం:** అవకాశాలు సద్వినియోగం చేసుకుంటారు. ప్రయాణాలు.

**కన్య :** నూతనవ్యక్తులతో పరిచయాలు. మిత్రత్వానికి దారితీస్తాయి.

**తుల :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ధన లాభం.

**వృశ్చికం:** కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. వస్తు లాభం.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మకరం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీ కారం చుడతారు.

**కుంభం:** రాజకీయ, కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలు మినహా పూర్తి వ్యాపారాలు లాభాల బాటలో ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఇంటర్ పరీక్షలు

>> ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒకే సమయానికి రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలు జరుగుతాయి. పరీక్షల ఇలా జరుగుతాయి. ఫిబ్రవరి 23న మొదటి సంవత్సరం 2 లాంగ్వేజ్ పేపర్ -1 ఫిబ్రవరి 24న రెండో సంవత్సరం-2 లాంగ్వేజ్ పేపర్-2, ఫిబ్రవరి 25న మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పేపర్ - 1 ఫిబ్రవరి 26న రెండో సంవత్సరం ఇంగ్లీష్ పేపర్ -2, ఫిబ్రవరి 27న మొదటి సంవత్సరం హిస్టరీ పేపర్ - 1,ఫిబ్రవరి 28న రెండో సంవత్సరం హిస్టరీ / బోటనీ పేపర్ - 2.మార్చి 2న మొదటి సంవత్సరం మ్యాథ్స్ పేపర్ - 1, మార్చి 3న రెండో సంవత్సరం మ్యాథ్స్ పేపర్ - 2ఏ/ సివిక్స్ - 11,మార్చి 5న మొదటి సంవత్సరం జూలాజీ / మ్యాథ్స్ - 1బి, మార్చి 6న రెండో సంవత్సరం జూలాజీ - 2/ ఎకనామిక్స్ - 2 మార్చి 7న మొదటి సంవత్సరం ఎకనామిక్స్ - 1 మార్చి 9న రెండో సంవత్సరం మ్యాథ్స్ పేపర్ - 2బి, మార్చి 10న మొదటి సంవత్సరం ఫిజిక్స్ - 1 మార్చి 11న రెండో సంవత్సరం ఫిజిక్స్ / కామర్స్ / సోషియాలజీ/మ్యూజిక్ -2 పరీక్షలు జరుగుతాయి. మార్చి 12న మొదటి సంవత్సరం కామర్స్ / సోషియాలజీ / మ్యూజిక్ -1 మార్చి 13న రెండో సంవత్సరం ఫిజిక్స్ - 2 మార్చి 14న మొదటి సంవత్సరం సివిక్స్ - 1. మార్చి 16న రెండో సంవత్సరం మోడ్రన్ లాంగ్వేజ్ / జియోగ్రఫీ-2 మార్చి 17న మొదటి సంవత్సరం కెమిస్ట్రీ - 1, మార్చి 18న రెండో సంవత్సరం కెమిస్ట్రీ -2, మార్చి 20న మొదటి సంవత్సరం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్/లాజిక్ - 1 మార్చి 23న రెండోసంవత్సరం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ / లాజిక్ -2 మార్చి 24న మొదటి సంవత్సరం మోడ్రన్ లాంగ్వేజ్/జియోగ్రఫీ-1 పరీక్షలు జరుగుతాయి.

# అరేబియా సముద్రంలో తొలి తుపాను 'సైక్లోన్ శక్తి'

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశ పశ్చిమ తీరంలో 'సైక్లోన్ శక్తి' మంచుకొస్తోంది. ఈ యేడాది అరేబియా సముద్రంలో తొలి తుపాను ఏర్పడనుందని భారత వాతావరణశాఖ వెల్లడించింది. ద్వారకకు నైరుతి దిశగా 240 కిలోమీటర్లు పోర్‌బందర్‌కు పశ్చిమం వైపు 270 కి.మీ.దూరంలో అరేబియా సముద్రంలో ఈ అల్పపీడనం ఏర్పడింది. అది వాయుగుండంగా బలపడి గంటకు 12 కి.మీ. వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోంది. మరో మూడుగంటల్లో ఇది తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రానున్న 24 గంటల్లో తీవ్ర తుపానుగా మారవచ్చని అంచనా వేసింది. ఈ తుపానుకు 'శక్తి' అని పేరు పెట్టారు.ప్రపంచ వాతావరణ సంస్థ ఆదేశాల ప్రకారం హిందూ మహాసముద్రం తీరప్రాంతంగా కలిగిన 13 దేశాలు తుపాను పేర్లను నిర్ణయిస్తాయి. భారత్, బంగ్లాదేశ్, ఇరాన్, మాల్దీవులు, మయన్మార్, ఒమన్, పాకిస్తాన్, ఖతార్ సౌదీ అరేబియా, శ్రీలంక, థాయిలాండ్, యుఎఇ, యెమెన్ ఆ దేశాలు. కొన్ని తుపానుల ప్రభావం వారం కన్నా ఎక్కువ రోజులు ఉంటుంది.

# ఆటో డ్రైవర్ సేవలో..

>> లబ్ధిదారు నష్టపోకూడదని సిఎం స్పష్టం చేయడంతో గతానికంటే ఆర్థిక సాయం పెరగడంతో పాటు లబ్ధిదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. గత ప్రభుత్వంలో ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. గుంతల రోడ్ల కారణంగా ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతినేవి. వీటి రిపేర్ల ఖర్చు తడిసిమోపెడు అయ్యేది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమస్య నుంచి గట్టెక్కించింది. రూ.1,000కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసింది. అంతేకాకుండా పాతవాహనాలపై గత ప్రభుత్వం భారీగా వేసిన గ్రీన్ ట్యాక్స్‌ను కుదించింది. నాడు రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్‌ను రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు పెద్దమొత్తంలో ఉపశమనం కలిగించింది. దీంతో ఆటోలు, క్యాబ్ లపై పెద్ద ఎత్తున భారం తొలగింది. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా చేయాలని అధికారులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేకుంటే... వారి సమస్యను పరిష్కరించిన వెంటనే లబ్ధిదారుల జాబితాలో చేర్చేందుకు ఏర్పాట్లు చేశారు. దీని కోసం ప్రత్యేకంగా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఓ వ్యవస్థను ఏర్పాటు చేసింది. వాట్సాప్ ద్వారా ఒక ప్రత్యేక గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్‌ను కూడా అందుబాటులోకితెచ్చింది.లబ్ధిదారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# రక్తం చిందిన దేవరగట్టు

>> నాటుసారా, అక్రమ మద్యం అరికట్టడంలో జిల్లా ఉన్నతాధికారులు పూర్తిగా విఫలం చెందారని భక్తులు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి దేవరగట్టు కొండపై విజయదశమి బన్ని ఉత్సవ కర్రల సమరం అత్యంత ఉత్కంఠ,ఉద్రిక్త వాతావరణంలో కొనసాగింది. జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ ఐపిఎస్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ల పర్యవేక్షణలో సుమారు 800మందితో భారీ పోలీసు బందోబస్తు మధ్య దేవరగట్టు బన్ని జైత్రయాత్ర జరిగింది. సుదూర ప్రాంతాల నుండి లక్షల్లో భక్తులు దేవరగట్టు జైత్రయాత్రను తిలకించేందుకు తరలివచ్చారు. రాత్రి 11గం॥ల వరకు కాలినడకన వేలాదిగా భక్తులు దేవర గట్టు ప్రాంతానికి చేరుకున్నారు. అర్ధరాత్రి గిరిపైకి డుర్రు..గోపరాక్.. బహు పరాక్ అంటూ భక్తాదులు ఒక్కసారిగా ఇనుప రింగుకర్రలతో కదంతొక్కారు. అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న దేవరగట్టు పరిసర ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కాగడాలు,దివిటీలతో నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట,ఎల్లార్తి గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామప్రజలు కర్రలతో సమరానికి సై అంటూ ఉరకలేస్తూ గట్టుపైకి చేరుకున్నారు. శ్రీ మాళమల్లేశ్వరస్వాముల కళ్యాణ మహోత్సవం అనంతరం ఒంటిగంట ప్రాంతంలో కొండపై నుండి పాదాల కట్ట వద్దకు ఉత్సవ పల్లకిని ఊరేగింపుగా(జైత్రయాత్ర) తీసుకొచ్చారు. మణి,మల్లాసుర అనే రాక్షసుల బారి నుండి రుషులు తమనురక్షించుకునే క్రమంలో మాళవి మల్లేశ్వరులను ఆశ్రయించి రాక్షసులను అంతమొందించిన పిమ్మట విజయబావుట ఎగరేస్తూ మాలమల్లేశ్వరుల కళ్యాణోత్సవ జైత్రయాత్ర నిర్వహించడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం. ప్రతి ఏట జరిగే ఈ జైత్రయాత్రలో చెదురు ముదురు సంఘటనలు మినహా ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పోలీసులు ఊపిరిపీల్చుకునేవారు. ముళ్ల బండవద్ద ఉన్న రక్తపడి వద్ద గొరవయ్య రక్తపుబొట్టు చిందించడంతో జైత్రయాత్రకు తెరపడింది. **వైభవంగా కళ్యాణ మహోత్సవం:** శ్రీ మాలమ్మకు,శ్రీ మల్లయ్యకు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణోత్సవం నిర్వహించారు. విశేష పూజల అనంతరం స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఉంచి గిరిపై నుండి సింహాసన కట్టవద్దకు తీసుకొచ్చారు. మరోవైపు ఉత్సవ మూర్తులను దక్కించుకోవడానికి కర్రలతో తలపడ్డారు. ఈ క్రమంలో 100మందికిపైగా భక్తులకు గాయాలు కాగా 40మంది తీవ్ర గాయాలయ్యాయి. ఐదు మంది భక్తులు హొళగుంద మండలం బిజిహాళ్లి గ్రామానికి చెందిన గురులింగ, ధర్మవరం సమర, విరుపాపురం వీరేష్,తెర్నేకల్ మారెన్న,అరికెర బలరాం లకు తీవ్రగాయాలు కాగా వారిని దేవరగట్టులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం నుండిఆదోని,ఆలూరు ఆసుపత్రులకు వైద్యులు రెఫర్ చేశారు. అలాగే అరికె రకుచెందిన తిమ్మప్ప(40), ఆదోనికిచెందిన ఆంజనేయ(50)లు మృతిచెందారు. **భవిష్యవాణి వినిపించిన గిరిమల్లయ్య స్వామి:** ఉత్సవమూర్తులను పాదాల గట్టు,శమీవృక్షం,రక్తపడి వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం పల్లకిని ఎదురు బసవన్నగుడి వద్దకు తీసుకొచ్చారు. అక్కడ ఆలయ పూజారి గిరిమల్లయ్య స్వామి భవిష్యవాణి (కార్ణికం) కన్నడ భాషలో వినిపించారు. ఈ ఏడాది తెల్ల పంట అయిన పత్తి రూ.7200లు, జొన్నలు రూ.3400లు ముందుగా భారీగా పెరిగి మళ్లి తగ్గుతాయన్నారు. ఉత్సవ మూర్తులు పల్లకిలో సింహాసన కట్టవద్దకు చేరిన వెంటనే గొరవయ్యలు డుర్రుగొబరక్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

# ఆసక్తిలేని సిఎం

>> కృష్ణా జలాల విషయంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, 1995లో ఆల్మట్టి ఎత్తు 209.16 మీటర్ల నుండి 524.25 మీటర్లకు పెంచుతుంటే కనీసం పట్టించుకోలేదని పేర్కొన్నారు. అప్పట్లోనూ టిడిపి ఎంపిల బలం మీదే కేంద్రం ఆధారపడి ఉందని అన్నారు. అయినా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆ బలాన్ని వాడలేదని విమర్శించారు. గడిచిన రెండున్నర దశాబ్దాలుగా వర్షాభావం నెలకొన్న సంవత్సరాల్లో ఆల్మట్టి ఎత్తు పెంపు ప్రభావం తీవ్రంగా ఉందని, కృష్ణా జలాలపై ఆధారపడ్డ ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు మరలా ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నారని తెలిపారు. నీటి నిల్వ సామర్థ్యాన్ని 129 టిఎంసిల నుండి 279 టిఎంసిలకు పెంచాలని నిర్ణయం తీసుకోవడంతోపాటురానున్న మూడేళ్లలో రూ.70 వేల కోట్లు ఖర్చు చేయాలని కర్ణాటక నిర్ణయించిందని తెలిపారు. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రిగా చంద్రబాబు కనీస స్పందన లేదని విమర్శించారు. ఇప్పుడు కూడా కేంద్రంలో బలం ఉందని, దాంతో ప్రాజెక్టు ఎత్తు పెంపును ఆపాలని కోరారు. అలాగే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు రాష్ట్రం వినిపిస్తున్న వాదనలు బలహీనంగా ఉన్నాయని పేర్కొన్నారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.27/VMC/CDB/2025-26, Dt.03-10-2025
Roads, Drain, Culvert, Water supply, Buildings, Labour Charges, repairs (Total 44 works)-Est. Amount Rs.,713.86 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in
S/d-
for COMMISSIONER

04-10Pg3FKV.qxd:04-10Pg3FKV.qxd 1/1/02 7:11 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-10-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 243 పేజీలు: 16 వెల: 6.50


జిఎస్టీ వసూళ్లలో ఏపి రెండో స్థానం

ప్రముఖ నవలా రచయిత లల్లాదేవి కన్నుమూత

5లో






## వరద బాధితులకు అండగా ఉంటాం



శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ తదితర జిల్లాల కలెక్టర్లతో సమీక్షించిన సీఎం చంద్రబాబు

మృతుల కుటుంబాలకు రూ.4లక్షల పరిహారం

వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని సీఎం ఆదేశం

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ వర్షాలకు పంట,ఆస్తి నష్టం జరిగిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. భారీ వర్షాల బాదిత కుటుంబాలకు తక్షణ నష్టం పరిహారం అందిస్తామన్నారు. ఎవ్వరు కంగారు పడవద్దని, వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని చెప్పారు. వరదలు పూర్తిగా తగ్గేవరకు వరద సహాయక శిబిరాల్లో ఆశ్రితులను ప్రభుత్వమే ఆదుకుంటుందని వివరించారు. ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ తదితర జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ప్రస్తుతం జిల్లాల్లో ఉన్న పరిస్థితులను సీఎం అడిగి తెలుసుకున్నారు. గొట్టా బ్యారేజికి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లికి 44 వేల క్యూసెక్కుల వరద వస్తోందని శ్రీకాకుళం కలెక్టర్ వివరించారు. ఒడిశాలోని ప్రాంతాల్లో పడిన భారీ వర్షాల కారణంగా వంశధారకు 1.05 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. భారీ వర్షాలు, ప్రమాదాల కారణంగా నలుగురు మృతి చెందినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. విశాఖలోని కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో ఒకరు మృతి చెందినట్లు తెలిపారు. బాధితకుటుంబాలకు 4 లక్షల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రస్తుతం ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షం లేదని, ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో నదుల్లో వరద ఉందని సీఎంకు వివరించారు. భారీ వర్షాల కారణంగా కొన్ని చోట్ల చెట్లు కూలాయని, ఇప్పటికే 90 శాతం కూలిన చెట్లను తొలగించామని చెప్పారు.

>>2

# అమరావతికి 'భూసేకరణ'

ల్యాండ్‌పూలింగ్‌లో ఇవ్వని భూములను సేకరణ ద్వారా తీసుకోవడానికి కేబినెట్ ఆమోదం

కారవాన్ టూరిజం, హోంస్టేల పాలసీని ఆమోదించిన కేబినెట్

పలు సంస్థలకు భూకేటాయింపులు, కార్మిక చట్టాల్లో సవరణలకు గ్రీన్‌సిగ్నల్



శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశం

సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు

**విజయవాడ,అక్టోబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల వాగ్దానాలతో నిమిత్తం లేకుండా, ప్రజా అవసరాలను గుర్తించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. పేదరికం లేని వ్యవస్థ మనకు ముఖ్యమన్నారు, ఆర్థికంగా ఇబ్బందులున్నా మనం అనేక నూతన పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఆదాయం, సంపద సృష్టికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం మధ్యాహ్నం తరువాత ఏపీ సచివాలయంలో మంత్రి మండలి సమావేశం దగ్గరదగ్గర మూడు గంటల పాటు జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేబినెట్‌తో చర్చించారు సీఎం చంద్రబాబు. ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్‌కు కేబినెట్ ఆమోదించింది. జలవనరుల శాఖ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. కారవాన్ పర్యాటకంపై నిర్ణయం తీసుకుంది. అమృత్ పథకం 2.వీ పనులను ఏపీ కేబినెట్ ఆమోదించింది. ఈ బేటీలో రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది.

అమరావతి నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీఏకు ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతి కోసం ల్యాండ్ పూలింగ్ కోసం కొందరూ రైతులు భూములు ఇవ్వలేదు. వారి నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇచ్చి పూలింగ్‌కు భూములు ఇవ్వని రైతుల భూముల్లో ప్లాట్‌లు వచ్చిన వారికి ఊరట లభించింది. అటూ ప్రభుత్వ భవన సముదాయాల పక్కన ఉండి ల్యాండ్ పూలింగ్‌కు ఇవ్వని భూములను కూడా సేకరణ ద్వారా తీసుకోవాలని నిర్ణయం తీసుకుంది మంత్రి మండలి. ఈ నిర్ణయంతో అమరావతి భూముల విషయంలో పూర్తిస్థాయిలో అడ్డం కులు తొలగిపోయాయి. ఏపీలో అన్ని చెరువులు పూర్తి స్థాయిలో నీటి నిల్వలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ అధికారులను అభినందించారు సీఎం చంద్రబాబు. పూర్ణోదయ పథకంలో ఆంధ్రప్రదేశ్‌ను చేర్చాలని సూచించారు.

విజయవాడ ఉత్సవాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులను సీఎం అభినందించారు. ఇలాంటి ఉత్సవాలు ప్రతి జిల్లాలో జరిగే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కడప స్టీల్ ప్లాంట్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. హంద్రీ-నీవా ప్రాజెక్ట్‌లో అమిద్యాల లిఫ్ట్ స్కీంని కేబినెట్ ఆమోదించింది ప్రకాశం బ్యారేజ్- దివిసీమ ప్రాంతాల్లో వరద నష్టం పనులకు అనుమతులను గత సంవత్సరమే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకోసం రూ.107 కోట్లను కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తుచేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద, దివిసీమ వద్ద వీక్ అయిన బండ్స్‌ను రూ.4.49 కోట్లకు పనులు చేయడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపిందని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో మైలవరం రిజర్వాయర్‌ని 1981-1982లో నిర్మాణం చేశారని తెలిపారు. 2021లో వచ్చిన భారీ ఫ్లడ్‌ను పట్టించుకోకపోవడంతో రూ. 3 కోట్లతో రిపేర్లు చేయించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. లక్ష 15వేలఎకరాలకు నీరు అందించడం, తిరుపతి, తిరుమలకు తాగునీరు అందించేందుకు 2017-2018లో టెండర్ల

>>2

# ఆటో డ్రైవర్ సేవలో..

కొత్త పథకాన్ని నేడు ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు

ఆటో, క్యాబ్ డ్రైవర్లకు యేటా రూ.15 వేలు

2.90 లక్షల మందికి లబ్ధి

**విజయవాడ, అక్టోబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసింది. ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం ఈ క్రమంలో డ్రైవర్ల సంక్షేమం కోసం "ఆటో డ్రైవర్ సేవలో..' పథకానికి శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించింది. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇవ్వ నున్నారు. ఈ పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిం చనున్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో ఉదయం 11 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హాజరుకానున్నారు. సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.436 కోట్లను కేటాయించింది. ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10వేలు మాత్రమే ఇచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోంది. అలాగే గత ప్రభుత్వం ఈ పథకానికి కేవలం 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ. 261.51 కోట్లే ఖర్చు పెట్టింది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమి సర్కారులో లబ్ధిదారులు సుమారు 30 వేల మంది పెరిగారు.. అలాగే డ్రైవర్లకు రూ.175 కోట్లు అదనంగా లబ్ధి చేకూరుతోంది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఆటో డ్రైవర్లు 2,25,621 మంది, త్రీ వీలర్ ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు 38,576 మంది, మోటార్ క్యాబ్ డ్రైవర్లు 20,072 మంది, మ్యాక్సి క్యాబ్ డ్రైవర్లు 6,400 మంది ఉన్నారు. విశాఖ పట్నం జిల్లాలో అత్యధికంగా 22,955 మంది డ్రైవర్లకు లబ్ధి కలగనుంది. వాస్తవంగా చూస్తే ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అనే కార్యక్రమం పార్టీ మేనిఫెస్టోలో చెప్పలేదు. అయితే స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దే శ్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తోంది. ఏ ఒక్క

>>2

## వచ్చే ఫిబ్రవరిలో ఇంటర్ పరీక్షలు

షెడ్యూలు విడుదల చేసిన ఇంటర్ బోర్డు

**విజయవాడ,అక్టోబరు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు 2026 సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ పరీక్షల తాత్కాలిక షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఏపీ ఇంటర్ బోర్డు. 2026 ఫిబ్రవరి 23వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 24వ తేదీ వరకు పబ్లిక్ ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జనవరి 23వ తేదీన జరుగుతుంది. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతాయి. ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 23న సోమవారం ప్రారంభమవుతాయి. సెకండ్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 24న మంగళవారం మొదలవుతాయి.

>>2

## 100మందిపైగా మావోయిస్టుల లొంగుబాటు

పోలీసులకు లొంగిపోయిన వారిలో సీనియర్‌నేత మల్లోజుల ఉన్నట్లు సమాచారం

**చర్ల,అక్టోబరు 3, ప్రభాతవార్త:** దాదాపు నాలుగుదశాబ్దాల పాటు చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో సామాంతర పాలన చేసిన మావోయిస్టు పార్టీ నేడు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుంది. ఉద్యమానికి ఊతం ఇచ్చిన ప్రాంతంలో నేడు మనుగడ ప్రశ్నార్ధకంగా మారింది. గడిచిన ఏడాదిన్న కాలంలో మునుపెన్నడూ చవిచూడవి ఎన్ కౌంటర్లు లొంగుబాట్లు ఆపార్టీ కకావికలం చేస్తుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి 31 నాటికి మావోయిస్టు రహిత సమాజాన్ని చూస్తారని ప్రకటించారు. అందుకు అణుగుణంగానే నేటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర కమిటీ సభ్యులను ఐదుగురు పోగొట్టుకున్న పార్టీకి మరో ఇద్దరు కేంద్రకమిటీ సభ్యులు సుజాత మల్లోజుల వేణుగోపాలరావు పోలీసుల ఎదుట లొంగిపోయారు. దట్టమైన దండకారణ్యంలో వర్షాకాలంలో సైతం విశృత కూబింగ్ చేపడుతున్న భధ్రతా బలగాల గాలింపు చర్యలను ఎదుర్కోవడం మావోయిస్టులకు పెను సవాల్ గా మారింది. భద్రాతా బలగాల దాటికి తట్టుకోలేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉద్యమాన్ని ముందుకు సాగిస్తున్నారు కొందరు. మరికొందరు పార్టీలో ఉండి ప్రాణాలు పోగొట్టుకోవడం కన్నా లొంగిపోయి ప్రజాజీవనంలో కలవడమే మంచిది అన్న అలోచనతో లొంగుబాట్లకు శ్రీకారం

>>2



## రాష్ట్ర ప్రయోజనాలపై ఆసక్తిలేని సిఎం

మాజీ సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రయోజననాల పట్ల సీఎం చంద్రబాబుకు ఏ మాత్రం ఆసక్తి లేదని మాజీ సిఎం వైఎస్ జగన్ విమర్శించారు. చంద్రబాబు పరిపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కట్టు కథలు అల్లుతున్నారన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు కనీసం స్పందించడం లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా గాలికొదిలేశారని . దీనిపై సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ప్రకటన విడుదల చేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచడం కోసం కర్ణాటక చకచకా అడుగులు వేస్తూ కేబినెట్లోనూ ఎత్తు పెంపు కోసం ఆమోదం తెలుపుకుందని తెలిపారు. దీనిపై సిఎం చంద్రబాబుకు చీమకుట్టినట్లయినా లేదని, రాష్ట్ర హక్కులను కాపాడాల్సిన స్థానంలో ఉండి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయం లోనూ

>>2

# రక్తం చిందిన దేవరగట్టు



బన్ని జైత్రయాత్రలో కర్రలతో తలపడుతున్న భక్తులు

ఆగని రింగుకర్రల సమరం

బన్ని జైత్రయాత్రలో ఇద్దరు మృతి, 100 మందికి పైగా గాయాలు

లక్షల్లో వచ్చిన వివిధ రాష్ట్రాల భక్తులు


**ఆలూరు,అక్టోబరు 3,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని హోళగుంద మండలం దేవరగట్టు బన్ని జైత్రయాత్ర దేశవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచింది. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరగట్టు కొండపై మాళవి మల్లేశ్వర స్వాముల జైత్రయాత్ర వేడుకలో రక్తం చిందింది. సాంప్రదాయ వేడుకగా జరుగుతున్న ఈ జైత్రయాత్రను తిలకించేందుకు దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి లక్షల్లో భక్తులు తరలివచ్చారు. శ్రీ మాళమల్లేశ్వరుల కళ్యాణ మహోత్సవం అనంతరం కొండపై నుండి ఊరేగింపుగా శ్రీ మాళమల్లేశ్వర స్వాముల ఉత్సవమూర్తుల వేడుక ఉత్కంఠభరితంగా కొనసాగింది. అనాదిగా వస్తున్న ఆచారంమేరకు నేరణి, నెరణికి తాండ, కొత్తపేట, దేవరగట్టు గ్రామస్తులు మాళమల్లేశ్వ రుల ఉత్సవ మూర్తులను గురువారం అర్ధరాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో గిరిపై నుండి కిందకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ప్రజలు, భక్తులు డివిటిలు పెట్టుకొని రింగుకర్రలతో డుర్రు.. గొబరక్ అంటూ నినదిస్తూ గట్టుపైకి ఒక్కసారిగా ఎగబా కారు. దేవరగట్టులో ప్రతిఏటా విజయదశమి రోజున అర్ధరాత్రి జరిగే మాళవి మల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవ ఊరే గింపు సంబరం ఇనుప రింగుకర్రల సమరానికి వేదికగా నిలిచింది. సాంప్రదాయాల ముసుగులో కొందరు రింగుకర్రలతో తలపడి ఆటవిక చర్యలకు పాల్పడుతుండడం సాదారణంగా మారిపోయింది. కర్రల సమరం కట్టడికి పోలీసులు చేపడుతున్న ముందస్తు చర్యలు భక్తుల కర్రల కరతాళనృత్యం ముందు చిన్నబోయాయి. గత 15రోజుల నుండి దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలకు బన్ని ఉత్సవాలపై కలెక్టర్, ఎస్‌పితో పాటు అధికారులు ముందస్తు అవగాహన కార్యక్రమాలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. అలాగే

>>2

## భారీ వర్షాలు, వరదలపై హోంమంత్రి అనిత సమీక్ష

**సచివాలయం,అక్టోబరు 3,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదులు ఉప్పొంగుతున్ననేపథ్యంలో హోంమంత్రి వంగలపూడి అనిత శ్రీకాకుళం, విజయనగరం, మన్యంజిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వరద

>>2

వార్త

తాము అజ్ఞానులమని ప్రజలు తెలుసుకోవడం కష్టం. ఎందుకంటే ఆ విషయం తెలుసుకోవడానికి విజ్ఞానం ఉండాలి.

-జేమ్స్ టైల్

# కాటేస్తున్న కాలుష్యం

కాలుష్య నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా పాలకులు కాలుష్య నివారణకు రూపొందిస్తున్న నిబంధనలు, చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. అంతకంతకు కాలుష్యమేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలోని అనేక నగరాల్లో పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతున్నది. దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పిపోతున్నది. దీపావళి పండుగ వస్తున్నదంటేనే సామాన్యుల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పండుగ సందర్భంగా విధించిన నిబంధనలు కొందరు పాటించకపోవడం, ఇష్టానుసారంగా దీపావళి మందులు కాల్చడంతో ప్రతిసారి పరిస్థితి అదుపు తప్పుతున్నది. ఈయేడాది ఢిల్లీలో రాబోయే దీపావళి సందర్భంగా మందులు కాల్చడం నిషేధించారు. అయితే ఒక్క ఢిల్లీలోనే కాలుష్యం వెదజల్లే ఈ దీపావళి మందులను నియంత్రించడం ఏమిటని, మిగిలిన ప్రాంతాల్లో ఎందుకు కట్టడి చేయలేరని న్యాయస్థానాలు కూడా ప్రశ్నిస్తున్నాయి. గత రెండు, మూడేళ్లుగా ఇష్టానుసారంగా దీపావళి మందులు కాల్చడంతో పరిస్థితి అదుపు తప్పిపోయింది. దీంతో ఏకంగా కేవలం కాలుష్యం కారణంగానే అక్కడ పదిరోజులపాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. దీనికితోడుఎందరో ఈ కాలుష్య భూతానికి భయపడి చలికాలంలో ఢిల్లీవదలి కుటుంబ సమేతంగా సుదూర ప్రాంతాలకు వెళ్లి కాలుష్య భూతం శాంతించిన తర్వాతనే ఢిల్లీకి చేరుకుంటున్నారు. ఇలా వెళ్లే వారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. ఢిల్లీలోనే కాదు దేశంలో అనేక నగరాలలో కాలుష్య పరిస్థితి ప్రమాదస్థాయికి చేరుకుంటున్నదనే వార్తలు అందుతున్నాయి. ముఖ్యంగా కోల్‌కతా, ముంబయి నగరాలతోపాటు దక్షిణాదిన బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లలో వాయు నాణ్యత క్షీణిస్తున్నది. మరొకపక్క ఢిల్లీకి పొరుగునున్న యుపి, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలో కూడా ఈ కాలుష్య భూతం విస్తరిస్తూనే ఉన్నది. ఆప్రాంతాల్లో వ్యవసాయ వ్యర్థాలను కాల్చడంతో దట్టమైన పొగలు వ్యాపించి కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇది ప్రతియేడాది జరుగుతున్నా, అధికారులు నియంత్రిస్తున్నట్లు చెప్తున్నా ఆచరణకు నోచుకోవడంలేదు. కొన్నినగరాల్లో వాయు కాలుష్యం ప్రజారోగ్యాన్ని పట్టిపీడిస్తుంటే మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం తీవ్రస్థాయిలో ఉన్నట్లు వెలుగుచూసింది. హైదరాబాద్ నగరంలో నీటికాలుష్యంతోపాటు నిర్మాణ రంగంవల్ల వచ్చే గాలిని పీల్చడంవల్ల ధూళికణాలతో ఆరోగ్యం దెబ్బతింటున్నట్లు వైద్యనిపుణులే చెబుతున్నారు. ఇక గ్రామాల నుండి నగరాలకు వలసలు పెరిగిపోవడంతో ఒక క్రమపద్ధతి ప్రణాళిక లేకుండా ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారంగా కాలనీలను నెలకొల్పుకుంటున్నారు. కొన్నిప్రాంతాల్లో చిన్ననీటి వనరులను ఆక్రమించుకొని నిర్మాణాలు జరగడంవల్ల వర్షాకాలంలో ఆ కాలనీల్లో నీరు బయటకు వెళ్లడం గగనమైపోతున్నది. మురికినీరు బయటకు వెళ్లే మార్గాలు లేక దోమల్లాంటి క్రిమికీటకాలకు స్థావరాలై రకరకాల వ్యాధులను విస్తరింపచేస్తున్నాయి. మురికివాడల నిర్మూలనకు ప్రత్యేకకార్యక్రమం చేపడుతున్నా ఈవలసలతో అవి ఎక్కడికక్కడ పెరిగిపోతున్నాయి. కాలుష్యం తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. 2019లో భారత్‌లో ఎంపిక చేసిన 102నగరాల్లో ధూళికణాలు ముప్పును ఇరవైశాతం వరకు తగ్గించేందుకు జాతీయ వాయుశుద్ధి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఆతర్వాత క్రమేపీ దాన్ని మరో ముప్పైనగరాలకు విస్తరించారు. 2025-26 నాటికి సూక్ష్మకణాలను యాభైశాతం వరకు నియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాదాపు ఏడువేల కోట్ల రూపాయ లకుపైగా వెచ్చించినా పరిస్థితుల్లో పెద్దగా మార్పురావడం లేదు. పశ్చిమ బెంగాల్, యూపి, తదితర రాష్ట్రాల్లో నిబంధ నలు పట్టించుకోవడం లేదు. అంతర్జాతీయంగా చైనా, అమెరికా లాంటి దేశాలు వాయుకాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కాలుష్యానికి మూలమైన దాదాపు ఐదువందలకు పైగా కార్ల మోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్యరహితంగా మార్చేందుకు చైనా తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాలు ఇచ్చాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు ఆ దేశం దాదాపు ఫుల్‌స్టాప్ పెట్టించింది. అడవుల సంరక్షణకు ప్రత్యేకదృష్టిసారించింది. భారత్‌లో పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదుకు మించిన పొగను వదులుతున్న వాహనాలసంఖ్య కోట్లల్లో ఉండొచ్చు. వాటిని నియంత్రించేందుకుఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. నిబంధనలను విధించారు. జరిమానాలు వేస్తున్నారు. అయినా ఇది ఏమాత్రం ఆగడంలేదు. చాలావరకు చట్టం కాగితాలకే పరిమితం అవుతున్నది. భారత్‌లో ధూళి కణాలుండాల్సి న స్థాయికన్నా ఐదురెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్‌దాకా రకరకాల వ్యాధులకు కారణమవుతున్నాయని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్న ఈకాలుష్య భూతాన్ని నియంత్రించాల్సి న అవసరం ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణంపట్ల సామాన్యుల్లో సైతం అవగాహన పెంచేందుకు కృషి జరగాలి.

ఆలోచన వికసించే పుష్పం వంటిదైతే, ఆలాపన దాని అంకురం, ఆచరణ ఫలం.



ఎమర్సన్

అభిప్రాయాలు ఎప్పుడూ మార్చుకోని వ్యక్తి నిల్వ నీటితో సమానం. నిల్వ నీటిలో ఎన్నో జీవులు పెరుగుతాయి.



ఆస్కార్‌వైల్డ్

# జారుడు మాటలతో దిగజారుతున్న ప్రతిష్ట

**పథకాలన్నింటికి తమ పార్టీ పేరో, లేక నేతల పేరో ఉండేలా ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఒక ముఖ్యమంత్రి దాదాపు రెండు డజన్లకుపైగా పథకాలకు తన పేరేపెట్టుకున్నారు. కానీ ఆయన దిగిపోయిన తర్వాత ఆయన పేరును దుర్భిణి పెట్టి వెతికినా రాష్ట్రంలో ఎక్కడా కన్పించకుండా పోయింది. ఇక కొందరైతే ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు పథకాలకు, ప్రాజెక్టులకు పోటీపడి వారి పేర్లనే పెట్టారు. అవకాశం లేకనో, ఆలోచన రాకనో ఏమోకానీ కృష్ణా, గోదావరి లాంటి జీవన నదుల పేర్లు మార్చి ఆ పెద్దల పేర్లుపెట్టి తమ స్వామిభక్తిని ప్రదర్శించుకోకపోవడం మన అదృష్టం. ఏదిఏమైనా అందరికి ఆదర్శంగా అనుకరణీయంగా ఉండాల్సి న నేతల్లో కొందరు నాయకులు ఇలా వ్యవహరించడం వల్ల తమ ప్రతిష్టను తామే దిగజార్చుకొంటున్నారు.**

దామెర్ల సాయిబాబ

కాలు జారితే వెనక్కి తీసుకోవచ్చు. ఒకవేళ విరిగినా ఆస్పత్రికి వెళ్లి అతికించుకోవచ్చు. కానీ మాట జారితే వెనక్కి తీసుకోలేం, ఆ తర్వాత చేయగలిగిందేమీ ఉండదు. కీలక పదవుల్లో ఉన్నవారు ప్రతి విషయంలోనూ ఆచితూచి మాట్లాడాల్సి న అవసరం ఎంతైనా ఉంది. బాధ్యతలు, అంతస్తులు, అధికారాలు పెరిగే కొద్దీ మాటలకు విలువ పెరుగుతుంది. వారు మాట్లాడే ప్రతి మాటకు ఎంతో గౌరవం ఉంటుంది. అందుకే ఎవరు ఎంత రెచ్చగొట్టినా ఎంత విపత్కర పరిస్థితులు ఎదురైనా కీలకబాధ్యతలు నిర్వహించే వ్యక్తులు ఎంతో సంయమనంతో వ్యవహరించాలి. బాధ్యతాయుతంగా మాట్లాడాలి. ఎందుకో కానీ ఇటీవల కొందరు నాయకుల మాటలకు అదుపు లేకుండాపోతున్నది. ఏం మాట్లాడుతున్నారో, ఎలాంటి భాషవాడుతున్నారో వారికే తెలియకుండా పోతున్నది. కీలక పదవుల్లో ఉన్నవారు సైతం రెచ్చగొట్టే విధంగా కొన్నిసందర్భాల్లో బూతులు మాట్లాడటానికి కూడా వెనుకాడడం లేదు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ సంస్కృతి విస్తరించిపోతున్నది. కొందరు నేతలు మాట్లాడుతున్న భాష సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నది. పత్రికల్లో రాయలేని భాష మాట్లాడుతున్నారు. అయితే గతంలో అలాంటి వారు వాడిన భాషను పత్రికలు ప్రచురించకపోవడంతో ప్రజలకు అంతగా తెలిసే అవకాశం లేకపోయేది. కానీ ఎలక్ట్రానిక్ మీడియా ముఖ్యంగా యూట్యూబ్ వచ్చిన తర్వాత యధాతథంగా ప్రసారం అవుతున్నాయి. కుటుంబ సభ్యులందరూ ఇంట్లో కూర్చొని టీవీల్లో చూడలేని, వినలేని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. వీరా మన ప్రజాప్రతినిధులు? అంటూ ముక్కున వేలేసుకుంటున్నవారెందరో ఉన్నారు. అసలు రాజకీయంగా బూతులు మాట్లాడకపోతే నాయకులం కాలేమన్న భావన పెరిగిపోతుందేమోననిపిస్తున్నది. వ్యక్తిగత దూషణకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇలా ఒకరినొకరు తీవ్ర పదజాలంతో దూషించుకోవడం ఆ తర్వాత ఏదో సందర్భంలో కలుసుకున్నప్పుడు ఆప్యాయంగా, ఆహ్లాదకరంగా నవ్వుతూ మాట్లాడుకోవడాన్ని చూస్తున్నవారు ఏమనుకుంటారో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. రాజకీయంగా వేసే అడుగులు, విమర్శలు రాజకీయాలకే పరిమితం కావాలి. రాజకీయాలు ఎప్పుడు ఎలా ఉంటాయన్నది, సమీకరణలు ఎలా మారుతాయో, ఎప్పుడు ఏ పార్టీకి కప్పదాట్లకు పాల్పడతారో ఊహకందని పరిస్థితులు నెలకొన్నాయి. దేశవ్యాప్తంగా కూడా నెలకొన్న పరిస్థితులు ఏ పార్టీతో ఎవరు పొత్తుపెట్టుకుంటారో, ఎవరెవరు లోపాయికారీ ఒప్పందాలు చేసుకుంటారో చెప్పలేని పరిస్థితి. కత్తులు దూసుకున్నవారే కలిసిపోతున్నారు. ఎన్నికలు దగ్గరకు వచ్చే కొద్దీ కప్పదాట్లు పెరిగిపోతున్నాయి. చొక్కాలు మార్చినట్లుగా పార్టీలు మారుస్తున్న ఈ రోజుల్లో పార్టీ నేతలు కూడా దీన్ని ప్రోత్సహిస్తున్నారు. గతంలో పార్టీలు మారే సంప్రదాయం లేదని చెప్పడం లేదు. అప్పుడు కూడా ఈ సంస్కృతి కొద్దో గొప్పో ఉంది. ఆనాడు పార్టీలు మార్చాలనుకుంటే ప్రజలు ఏమనుకుంటారో? తమను భుజాన పెట్టుకొని మోసిన పార్టీ కార్యకర్తలకు ఏమని సమాధానం చెప్పాలనే జంకు, భయం, బిడియం ఉండేవి. సిద్ధాంతపరంగా విభేదాలు ఏర్పడినప్పుడు పార్టీలు మార్చిన వారు సైతం కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారితో చర్చించి తాము ఎందుకు పార్టీలు మార్చాల్సి వచ్చిందో వివరించి తామున్న పార్టీ ద్వారా వచ్చిన పదవులను, హోదాలను తృణప్రాయంగా త్యజించి పార్టీలు మార్చేవారు. ఇప్పుడు వేళ్ల మీద లెక్కపెట్టినవారు మాత్రమే ఇలాంటి సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. ఇక ఒకపార్టీలో ఉన్నప్పుడు ప్రత్యర్థి

## ఒక్క మాట

పార్టీని, అందులోని నేతలను ఇష్టానుసారంగా హద్దుపద్దు లేకుండా ఆరోపణలు, విమర్శలు చేసి మరుసటి రోజు మళ్లీ అదే ప్రత్యర్థి పార్టీలోకి మారిపోయి గతంలో తమకు రాజకీయ భిక్ష పెట్టిన పార్టీని, పార్టీ నేతలపై విమర్శనాస్త్రాలు, వ్యక్తిగత ఆరోపణలు గుప్పిస్తున్నారంటే ఏమనుకోవాలి. ఇదేదో ఎవరినో విమర్శించడానికి రాయడం లేదు. ఎవరికివారే ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అందుకే పెద్దలన్నారు విడిపోయేటప్పుడు మళ్లీ కలుసుకుంటామని విడిపోవాలి. అలాగే కలుసుకునేటప్పుడు మళ్లీ విడిపోతామని కలుసుకోవాలి. ఈ సూత్రాన్ని గుర్తుంచుకొని పాటిస్తే ఎవరి పరిధిలో వారుంటారు. ఇది పార్టీ నేతలకే కాదు, కుటుంబాలకు, స్నేహితులకుకూడా వర్తిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో పొల్లుమాటలతో తమ ప్రతిష్టను తామే దిగజార్చుకుంటున్నారు. ఈ పార్టీ, ఆపార్టీ అని కాదు. అందరూ కాకపోయినా కొందరు నేతల మాటలకు అదుపులేకుండాపోతున్నది. ఎవరిపై విమర్శలు గుప్పిస్తున్నా గౌరవమైన ఉన్నత పదవుల్లో ఉన్నవారిని కూడా ఏకవచనంతో సంభోదించి వ్యక్తిగత దూషణలకు పాల్పడడం ఎంత వరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. సాక్షాత్తుభారత దేశ ప్రధానమంత్రిని కూడా ఏకవచనంతో సంభోదిస్తూ విమర్శలు చేస్తున్న చోటానాయకులు ఇటీవలకాలంలో పెరిగిపోతున్నారు. ఇందువల్ల వారి గౌరవప్రతిష్టలు వారే దిగజార్చుకుంటున్నారు. ఇలాంటి భాష వాడినప్పుడు బహిరంగ సభల్లో కేరింతలతోపాటు చప్పట్లు కొట్టవచ్చు. ఆ చప్పట్ల కోసమే కొందరు నేతలు అలాంటి భాష మాట్లాడుతుండవచ్చు. అది సభ్యతా సంస్కారం కాదు. ప్రజలకుఆదర్శంగా, అనుకరణీయంగా ఉండాల్సి న నేతలు అలాంటి భాషను మాట్లాడడం ఏరకంగా చూసినా సమర్థనీయం కాదు. అలాంటి భాష మాట్లాడిన వారినెందరినో తెలుగు రాష్ట్రాల్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మూలన కూర్చో పెట్టారు. ఇప్పుడు ఈదుస్సంస్కృతి గ్రామాలకు కూడావిస్తరిస్తే మాటలకే కాక, చేతల యుద్ధాలుగా మారుతాయి. ఇక ప్రతీకార రాజకీయాల పర్వం కూడా తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతున్నది. ఇది ఏమాత్రం వాంఛనీయం కాదు. అధికారంలోఉన్నప్పుడు తప్పులుచేస్తే చట్టాలున్నాయి. న్యాయస్థానాలున్నాయి. వ్యక్తిగతంగా కక్షలు తీర్చుకునేందుకు అధికారాన్ని వినియోగించడం సమంజసంకాదు. గతంలో ఇలా వ్యవహరించిన నాయకులు ఫలితాలను చవిచూస్తున్నారు. అసలు ఈ వ్యక్తిగత ప్రతీకారకక్షలు తీర్చుకునే సంస్కృతి ఒకనాడు పొరుగునున్న తమిళనాడు పతాకస్థాయిలోఉండేది. ఇప్పుడు అక్కడ మార్పులు వచ్చాయి, వస్తున్నాయి. పొగడ్తలు, వ్యక్తిగతవిమర్శలన్నింటిని నియంత్రించేందుకు అక్కడ ముఖ్యమంత్రి స్టాలిన్ శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారు. అసలు పొగడ్తలకు తలవంచని మనిషి అంటూ ఉండడు. ఒకసారి పొగడ్తలకు అలవాటుపడితే వదిలిపెట్టడం సులువు కాదంటారు. పూర్వం రాజుల కాలంలో వారిసభల్లో కేవలం పొగడ్తల కోసమే కొందరు ఉండేవారు. పొగిడించుకోవడం కోసమే వారికి జీతభత్యాలతోపాటు భూములు, మాన్యాలిచ్చి రాజులు పోషించేవారు. పొగిడేవారికి ఎలాఉన్నా పొగడ్తలు ఎంత కమ్మగా, ఆనందంగా, తీయగా ఉంటాయో పొగిడించుకునే వారికే తెలుస్తుందంటారు. రాజులు, రాజ్యాలు పోయాయి. ప్రజాప్రభువులు వచ్చారు. ప్రజాప్రభువుల్లో పొగిడించుకునేందుకు పోటీ పడేవారు ఎక్కువైపోతున్నారు. అలాంటిది మొన్న ఆ మధ్య తమిళనాడు శాసనసభలో తమ పార్టీ సభ్యులు పొగడ్తలతో ముంచెత్తుతుంటే ఆ రాష్ట్రముఖ్యమంత్రి స్టాలిన్ అడ్డుకొని ప్రజాధనంతో నిర్వహిస్తున్న శాసనసభలో ముఖ్యమంత్రిని పొగడడం ఏమాత్రం సమంజసంకాదంటూ, అలా ఎవరైనా ఇకనుంచి పొగిడితే వారిపై చర్యలు తీసుకుంటామని సభాముఖంగా ప్రకటించారు. అలాగే గతప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అమ్మ క్యాంటిన్' లాంటి పథకాలు యధాతథంగా అప్పటి ముఖ్యమంత్రి జయలలిత పేరుతోనే కొనసాగించాలన్నారు. ప్రతి పక్షనేతల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి, మంత్రుల ఫొటోలు లేకుండా ప్రభుత్వ ముద్రకే పరిమితం చేశారు. ఇలాంటి చర్యలెన్నో తీసుకుంటూ రాజకీయ హుందాతనాన్నిపాటిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆ పరిస్థితి కన్పించడం లేదు. పథకాలన్నింటికి తమ పార్టీ పేరో, లేక నేతల పేరో ఉండేలా ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఒక ముఖ్యమంత్రి దాదాపు రెండు డజన్లకుపైగా పథకాలకు తన పేరేపెట్టుకున్నారు. కానీ ఆయన దిగిపోయిన తర్వాతఆయన పేరును దుర్భిణి పెట్టి వెతికినా రాష్ట్రంలో ఎక్కడా కన్పించకుండా పోయింది. ఇక కొందరైతే ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు పథకాలకు, ప్రాజెక్టులకు పోటీపడి వారి పేర్లనే పెట్టారు. అవకాశం లేకనో, ఆలోచన రాకనోఏమో కానీ కృష్ణా, గోదావరి లాంటి జీవన నదులపేర్లు మార్చి ఆ పెద్దల పేర్లుపెట్టి తమ స్వామిభక్తిని ప్రదర్శించుకోకపోవడం మన అదృష్టం. ఏదిఏమైనా అందరికి ఆదర్శంగా అనుకరణీయంగా ఉండాల్సి న నేతల్లో కొందరు నాయకులు ఇలా వ్యవహరించడం వల్ల తమ ప్రతిష్టనుతామే దిగజార్చుకొంటున్నారు. ●

# సుస్థిర అభివృద్ధితోనే వికసిత భారత్ సాధ్యం

ఐ.ప్రసాద రావు

నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాదాపు ప్రజలందరినీ పండుగల పేరుతో మతం మత్తులో ముంచి తేలిస్తున్నారు. సహజంగా మన దేశంలో ప్రజలకు దైవభక్తి ఎక్కువ. దీనిని ఆసరాగా చేసుకుని భారత రాజ్యాంగం ప్రకారం ప్రమాణం చేసిన పాలకులు, ఆ ప్రమాణాలను, రాజ్యాంగ లక్ష్యాలను పక్కన బెట్టి, సెక్యులర్ అనే భావన పాటించకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా అనేక మత క్రతువుల్లో పాల్గొంటూ, ప్రజలను కూడా వీటిలో భాగస్వామ్యం చేయడం జరుగుతుంది. దీంతో దేశంలో తాండవిస్తున్న నిరుద్యోగం, అధిక ధరలు, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, మానవ అభివృద్ధి వంటి అంశాలు పక్కదోవ పట్టిస్తూ, ప్రజలను మభ్య పెడుతున్నారు. ప్రజలు కూడా ఇటువంటి అంశాలను సీరియస్‌గా ఆలోచించకుండా పండుగలు జరుపుకుంటూ కాలం వెలిబుచ్చుతున్నారు. ఈ మత మైకంలో వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోకపోవడం బాధాకరం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా, నేటికీ మన అక్షరాస్యత 74 శాతంగా ఉంది. ఇది కూడా కేవలం సంతకాలు చేసిన వారినికలుపుకుంటే. లేదంటే అరవై శాతం లోపే. దీనివల్ల ప్రజల్లో చైతన్యం, అవగాహన లేకపోవడం వల్ల అసలు సమస్యలు, దేశంలో తాండవిస్తున్న నిరుద్యోగం అధిక ధరలు ప్రైవేటీకరణ వంటి అంశాలు అర్థం చేసుకోలేకపోవడంతో పాలకులు చెప్పే మాటల గారడీలో పడిపోతున్నారు. అందుచేతనే వారి జీవితాలు అన్నిరకాలుగా అంతంత మాత్రంగానేఉన్నాయి. నేటికీ దాదాపు సగం జనాభా ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ పథకం, సంక్షేమ పథకాలు, ఉచిత పథకాల మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని వివిధ రకాల పండుగలు మనదేశంలో ఉన్నాయి. పూర్వకాలంలో పండుగ కార్యక్రమాలు జరుపుకుని, వారి దైనందిన జీవితంలో మునిగిపోయే వారు. కానీ నేడు పండుగలను 'పెద్ద పెద్ద ఈవెంట్స్' లాగా ప్రభుత్వాలే జరపటం ఆశ్చర్యంవేస్తుంది. కొద్ది మొత్తంలో ప్రభుత్వాలు ఖర్చుచేసి, భారీఎత్తున ప్రజల నుంచి ఆదాయం సమకూర్చుకోవడం జరుగుతుంది. అనగా భక్తిని 'వ్యాపారం'గా మార్చి వేసారు. ప్రజల నుంచి కొన్ని కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. దేవస్థానాలు, ట్రస్టులు, ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు భారీగా ఆర్థికంగా బలపడుతున్న పరిస్థితి. నేటి ప్రభుత్వాలు ప్రజలకు కావలసిన విద్య, వైద్యం, కనీస అవసరాలు తీర్చడం మానేసి, ప్రజలను మభ్యపెట్టే మత క్రతువుల్లో పాల్గనేటట్లు ప్రోత్సహిస్తున్నాయి. ఇవా ప్రభుత్వాలు చేసే పనులు అని ఆలోచన చేయాలి. అసలు ఈ ఆధునిక కాలంలో ప్రపంచ దేశాలతో పోలిస్తే వివిధ రంగాల్లో అనగా అక్షరాస్యత, ఆరోగ్యం, ఉద్యోగ, ఉపాధి విషయంలో, సంతోష సూచిలో, మానవ అభివృద్ధి సూచికల్లో మనం ఎక్కడ ఉన్నాం?అని ప్రశ్నించుకుని, ప్రభుత్వాలు పని చేయాలి. కొంతమంది చేతిలోనే దేశ సంపద కేంద్రీకృతమై, కొద్దిమంది బిలియనీర్ల సంపద పెరుగుదల చూసి దేశం త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుంది అని మురిసి పోవడం చాలా హాస్యాస్పదంగా ఉంది. ఎందుచేతనంటే దాదాపు సగం జనాభా ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత, సంక్షేమ పథకాలతోనే జీవితాలు గడుపుతున్నారు. నిరక్షరాస్యత, నిరుద్యోగం నిరంతరం వెంటాడుతూనే ఉంది అనే వాస్తవాన్ని మరువ రాదు. కావున ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల వాస్తవ జీవన ప్రమాణాలు ఎలా పెంచాలి అనే అంశంపై దృష్టి సారించాలి. అంతర్జాతీయ స్థాయిలో వివిధరంగాల్లో మనదేశం గర్వించదగ్గ స్థాయిలో ఉండే విధంగా చూసుకోవాలి. ఫిన్లాండ్, స్వీడన్, నార్వే వంటి దేశాలను దృష్టిలో ఉంచుకుని మన దేశాన్ని నడిపించాలి. వలసలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి. అవినీతిని నిర్మూలించాలి. దక్షిణ కొరియా, జపాన్, చైనా, క్యూబా వంటి దేశాలు ఉత్పత్తి రంగంలో ఎలా అభివృద్ధి చెందుతున్నాయో చూసి, మన దేశంలో అమలు చేయాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీట వేయాలి. శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలి. 'ఆత్మ నిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా' అనే కార్యక్రమాలు మొదలు పెట్టి దాదాపు దశాబ్దం కాలం గడిచినా ఏమేరకు ఆ లక్ష్యం చేరేమో ఈ ప్రభుత్వాలు పునఃసమీక్ష చేసారా? ఇటువంటి అంశాలపై దృష్టిసారించడంమాని వేసి, కేవలం మత క్రతువులకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తే ఎలా? ప్రపంచ దేశాలు అన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాకెట్లు స్పీడ్‌తో ముందుకు సాగుతుంటే, మన విద్యాలయాల్లో తిరిగి వాస్తు, జ్యోతిష్యం, మతపరమైన అంశాలువంటివి ప్రవేశపెడుతుంటే, ఇక మన విద్యార్థులు అంతర్జాతీయ విద్యార్థిగా ఎలా మారతాడో ప్రభుత్వాలు చెప్పాలి? ఇకనైనా ప్రభుత్వాలు ప్రజలను మభ్య పెట్టే కార్యక్రమాలు విడనాడాలి. ప్రజల తలసరి ఆదాయం పెరగడానికి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి తగు చర్యలు తీసుకోవాలి. ●

# ప్రజావాక్కు



## మాటే మంత్రం

మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఓ రోజు ప్రముఖ సినీ నటుడు, ఎన్.టి.ఆర్. తనయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బావమరిది, హిందూపురం శాసన సభ్యుడు అయిన నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ కొంతమంది వ్యక్తుల మీదనోచ్చుకునే పదజాలాన్ని వాడారు. అందులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అయిన జగన్ మోహన్ రెడ్డినిఅనకూడని మాటలనడం, ప్రముఖ నటుడు, మెగాస్టార్ చిరంజీవి మీద తెచ్చిన ప్రస్తావన సభలోని వారికి, టి.వి. ముందు కూర్చుని యీ భాషణ విన్నవారికి బాధ కలిగించింది. ఆ రోజు అనారోగ్యంతో పవన్ కల్యాణ్, సభలో లేకపోవడం కాకతాళీయం. రాష్ట్రం మొత్తం ఆందోళనలను చేయడానికి సమాయత్తం అవగానే చిరంజీవి తన అభిమానులను వారించి కొత్త సమస్యలను తలెత్తకుండా ప్రశాంతతను కలిగించారు. మనుషుల మధ్య ప్రశాంత వాతావరణం నెలకొనాలంటే మాటే మంత్రంగా పనిచేయాలి.

- ఎన్. రామలక్ష్మి సికింద్రాబాద్

## బాలల అక్రమ రవాణాకు పరిష్కారమేది?

మన దేశంలో బాలల అక్రమ రవాణా ఇంకా ఒక తీవ్రమైన, పరిష్కరించబడని సమస్యగా మిగిలిపోతోంది. ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక బాలుడు లేదా బాలిక గల్లంతవుతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. అయినప్పటికీ, స్వాతంత్ర్యం నుండి ఇప్పటివరకు కేంద్రం గాని, రాష్ట్ర ప్రభుత్వాలు గాని ఈసమస్యకు తగిన ప్రాధాన్యతను చూపలేదు. లక్షల సంఖ్యలో గల్లంతైన పిల్లల వివరాలు ఇంకా చీకటిలో మిగిలిపోవడం మన సమాజానికి బాధాకరం. పోలీస్ శాఖలు, బాలల సంక్షేమ సంస్థల మధ్య సమన్వయం లేకపోవడం ఈ ప్రయత్నాన్ని తక్కువ ప్రభావవంతంగా మార్చింది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## యుద్ధాన్ని ఆపలేరా?

ఇజ్రాయెల్ ఇప్పటికీ గాజా మీద దాడులు చేస్తూనే ఉంది. అమెరికా ట్రంప్ ప్రభుత్వం ఇజ్రాయెల్‌ను సమర్థిస్తూనే ఉంది. ఇండో–పాక్‌ల మధ్య జరిగిన యుద్ధాన్ని నాలుగు రోజులలోనే ఆపేశానని చెప్పుకుంటున్న ట్రంప్ ఉక్రెయిన్, రష్యాల మధ్యయుద్ధాన్ని ఆపలేకపోయాడు. ఏ యుద్ధం జరిగినా ప్రపంచదేశాలన్నిమూల్యం చెల్లించుకోవాలి.

- ఎన్.రామారావు, నల్గొండ జిల్లా

## హింసను ఆపలేమా?

కర్నూలు జిల్లా దేవరగట్టులో ప్రతి సంవత్సరం దసరా రోజున జరిగే బన్నీ ఉత్సవం చారిత్రాత్మకమైనది. శక్తి, ఉత్సాహానికి ప్రతీకగా వందలాది మంది గుంపులుగా చేరి ఒకరిపై ఒకరు కర్రలతో దాడిచేసుకోవడం ఈ ఉత్సవం ప్రత్యేకత. కానీ కాలక్రమేణా ఇది సాంప్రదాయ క్రీడగా కాకుండా ప్రమాదకర హింసగామారింది. ప్రతిసంవత్సరం డజన్లకొద్దీ గాయాలు, మరణాలు సంభవించడం దురదృష్టకరం. సాంప్రదాయం పేరుతో ప్రాణాలకు ముప్పు కలిగించే ఆచారం కొనసాగడమే విచారకరం. సాంస్కృతిక వైభవాన్ని కాపాడుకుంటూనే ప్రజల భద్రతను కూడా కాపాడడం అవసరం. పోలీసు, వైద్యసిబ్బంది నియామకం, అవగాహనకార్యక్రమాలు, ప్రత్యామ్నాయ పద్ధతులలో ఉత్సవాన్ని నిర్వహించే చర్యలుతీసుకోవాలి. యువతలో సహకారం, క్రమశిక్షణ పెరిగితే ఈ ఉత్సవం హింసాత్మక రూపం తగ్గుతుంది. ఆచారాన్ని గౌరవించడం తప్పు కాదు. కానీ దాని కోసం మానవ ప్రాణాలు బలవ్వకూడదు.

-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## సంస్థ నడవడికలో మార్పు అవసరం

ప్రపంచ దేశాల మధ్య శాంతి సౌభ్రాతృత్వం విలసిల్లేలా చేయడానికి వారధిలాగా ఉండే ఐక్యరాజ్యసమితి తన ప్రాసంగికతను కోల్పోతుంది. దానికి ప్రత్యక్ష ఉదాహరణే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కావొచ్చు, గాజా మారణకాండ కావొచ్చు, అయితే వీటి వెనుక అమెరికా ఉందని తెలిసిన సంస్థ నిస్సహాయంగా ఉండిపోయింది. మరోవైపు శాశ్వత సభ్యత్వ దేశాలు వర్ధమాన దేశాలకు ఇంచు మందం సందు ఇవ్వకుండా వాటికి శాశ్వత సభ్యత్వం రాకుండా అడ్డుకుంటున్నాయి. ఇది ఎంత మాత్రం కూడా ప్రపంచ దేశాల మధ్య సమిష్టి తత్వంను ఇచ్చేదిగా ఉండదు. మరి ఆఫ్రికన్ దేశాల నుండి ప్రధాన కార్యదర్శిని చేస్తే అయిన సంస్థ నడవడికలో మార్పు ఉంటుందా చూడాలి.

-భారత అవినాష్, జనగామ

## కాలనీ బోర్డులు అవసరం

తెలంగాణ రాష్ట్రంలో పట్టణాలు నగరాలలో కాలనీలకు జాతీయ నాయకుల పేర్లు పెట్టడం జరిగింది. అట్టి కాలనీలకు ప్రవేశద్వారం వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలి. కాలనీ ప్రజల ఆర్థిక సహాయంతో బోర్డులు ఏర్పాటు చేయాలి. స్థానిక సంస్థల గ్రామ పంచాయతీల వద్ద నమోదు చేసుకోవాలి. ఈ విధానం వలన అడ్రస్ సులువుగా దొరుకుతుంది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్ జిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జీవవైవిధ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

పాతరాతి యుగం నుంచి నేటి వరకు కూడా ప్రపంచ మానవాళి ఆహారం, ఔషధాలు, గృహ నిర్మాణం, ఇంధనం, వస్త్రాల కోసం వనాలపై లేదా అటవీ వృక్ష జంతు జాలాలపై ఆధారపడి ఉంటున్నాడు. ప్రకృతి సహజ అందాల విందులు ఆరబోస్తున్న అటవీ సంపద పర్యావరణ వ్యవస్థను కాపాడడం జరుగుతున్నప్పటికీ మానవ తప్పిదాలతో జంతువుల సంఖ్య తగ్గడం, జీవ వైవిధ్యానికి విఘాతం కలగడం జరుగుతున్నది. అన్నిరకాల వృక్ష జంతు జాతులతో మనిషి కలిసి స్నేహంగా జీవితాలను గడపని యెడల రాబోయే తరాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జంతు సంక్షేమ సమతుల్యత దెబ్బతినకుండా వాటిని రక్షించుకుంటూ, జీవవైవిధ్యానికి పట్టం కట్టవలసిన సమయం ఆసన్నమైనది. భూమిపై సహజంగా జీవితాలను గడుపుతున్న అనేక రకాల జీవరాసులను పరిరక్షించుకోని యెడల పలు జాతులు అంతరించే ప్రమాదంతో పాటు మానవ ఉనికి కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని అందరం తెలుసుకోవాలి. మన పిల్లలకు అపార సంపదలను సంపాదించిపెట్టినప్పటికీ తాగడానికి చుక్క శుద్ధ నీరు, పోల్చడానికి పరిశుద్ధ గాలి లేనప్పుడు మనిషి వద్ద ఎన్నిఉన్నా నిరర్థకమే అవుతాయని తెలుసుకోవాలి. పర్యావరణ వ్యవస్థను కాపాడడం, జీవ వైవిధ్యాలను సంరక్షించడం, సహజ ప్రక్రియలను నియంత్రించడం, మానవ జాతికి కనీస అవసరాలు తీర్చడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరడానికి వన్యప్రాణులు అమూల్య సేవలను అందిస్తున్నాయి. మనిషి అడగక ముందే తనకు కావలసిన కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డను ఇస్తున్న జంతువుల పరిరక్షణ అవసరాలను ప్రజల్లో ఏకరువు పెట్టడానికి, హెచ్చరికలు చేయడానికి సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ అస్సిసీ ఫీస్ట్ డే" రోజు ప్రతి ఏటా 04 అక్టోబర్ ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం లేదా వరల్డ్ ఆనిమల్ వెల్ఫేర్ డే' నిర్వహించడం జరుగుతున్నది. అడవుల్లో దాదాపు 60,000 వృక్ష జాతులు, 80శాతం ఉభయచర జాతులు, 75శాతం పక్షిజాతులు ప్రపంచవ్యాప్త 1.6 మిలియన్ల ప్రజలకు నేరుగా నిత్యావసరాలను తీర్చుతున్నాయి. నేటి జీవజాతుల్లో దాదాపు ఒక్క మిలియన్ వరకు అంతరించే అంచన ఉన్నాయని



భయంకర వాస్తవమే నిజమైతే మానవ శాంతియుత జీవనం బుగ్గిపాలు కావడం తప్పనిసరి. భూమిని, భూగ్రహంపై సహజంగా జీవిస్తున్న జీవరాశులను కాపాడకపోవడం మన కనీస కర్తవ్యం అని తెలపడంతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు అవసర నిధులు కూడా సహకరించడం ప్రధాన అంశమని ఐరాస పేర్కొంటున్నది. ప్రపంచ సగం జిడిపీ ప్రకృతి సంపద మీదనే ఆధారపడి ఉంటున్నది. జీవవైవిధ్య పరిరక్షణకు, పునర్నిర్మాణానికి ప్రతి ఏటా 143 బిలియన్ల డాలర్ల నిధులను ప్రపంచ దేశాలు అందిస్తున్నాయని, ఈ సత్కార్య నిర్వహణకు 824 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని, కనీసం ఏడాదికి 500బిలియన్ డాలర్లు అయినా ప్రపంచ దేశాలు వెచ్చించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి పేర్కొనడం విశేషం. ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎండేంజర్డ్ స్పీసీస్ ఆఫ్ వైల్డ్ ఫానా అండ్ ఫ్లోరా అనే సంస్థ 50వ వర్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో జంతు సంక్షేమ కార్యాలు పటిష్ట పథకాలతో నడవాలి. ప్రపంచ జంతు సంక్షేమ దినం 2025 ఇతివృత్తంగా జంతు సంరక్షణతో భూగృహ పరిరక్షణ (సేవ్ ఆనిమల్స్, సేవ్ ది ప్లానెట్) అనబడే అంశాన్ని తీసుకున్నారు. ప్రపంచ మానవాళి ఆయురారోగ్యాలకు జీవవైవిధ్యంతోపాటు పర్యావరణ వ్యవస్థల సమతుల్యత అవసరం అవుతాయని, వీటి సాధనకు అవసరమైన ఆర్థిక నిధులు అందించారని ప్రపంచదేశాలను, ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలను కోరడం జరుగుతున్నది. ప్రపంచ జంతు సంక్షేమ దినం వేదికగా ప్రజలకు అవగాహన కల్పించడం, వన్యప్రాణులను కాపాడే సంస్థలు లేదా వ్యక్తులను గుర్తించడం, ఆర్థిక నిధుల సేకరణ, ప్రభుత్వాల చొరవ, ప్రజల సహకారం, ఎన్జీవోల చొరవ లాంటివి నిర్వహిస్తేనే వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యకతను వివరించేకార్యశాలలు, సెమినార్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ అవగాహనలు, నిధుల సేకరణ కార్యక్రమాలు, ప్రపంచ దేశాల సమన్వయ సహకారాలు, విజ్ఞాన వితరణలు లాంటివి నిర్వహించడం మంచిది. పర్యావరణ సమతుల్యతకు గొడుగు పట్టడం, జీవవైవిధ్యానికి ఊపిరులూదడం, సహజ అందాలను ఆస్వాదిస్తూ కాపాడుకోవడం లాంటివి నిరంతరం కొనసాగాలి. జీవవైవిధ్య పరిరక్షణతో ఆహార భద్రత, ఔషధాల లభ్యత, శుద్ధ జలాలు/పీల్చే గాలులు, వాతావరణ సానుకూల మార్పులు సమకూరుతాయి. ఈ విషయాలను నేటి మనిషి పెడచెవిన పెట్టివిధ్వంసానికి పాలుపడితే రేపటి తరం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, మనం కూర్చున్నా కొమ్మను మనమే నరుక్కోవద్దని గుణపాఠం నేర్చుకోవడంతో పాటు జీవవైవిధ్య దీపం ఉండగానే భూగృహాన్ని చక్కదిద్దుకుందాం. ●

4-10Pg5exHMNWJQE.qxd:4-10Pg5exHMNWJQE.qxd 1/1/02 6:29 AM Page 1





# వచ్చే బ్రహ్మోత్సవాలకు మాడవీధుల్లోని గ్యాలరీలకు పైకప్పు!

- అంగప్రదక్షిణటోకెన్లు విడుదలపై బోర్డులో చర్చించి నిర్ణయం
- ఆన్‌లైన్‌లో బల్క్‌బుకింగ్స్ అక్రమాలపై విచారణ
-'డయల్ యువర్ ఇఒ'లో ఎకె సింఘాల్

**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి తిరుమలకు వస్తున్న భక్తులు ఇచ్చే విలువైన అభిప్రాయాలు, సూచనలతో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. భక్తుల సలహాలతో ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ కొన్ని అమలుచేస్తున్నారు. భక్తుల అభిప్రాయాలతోనే టిటిడి తిరుమలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. దేవదేవుని ఆశీస్సులు, భక్తుల ఆశీర్వాదాలతోనే టిటిడి ఇఒగా రెండవసారి రావడం తనపై సిఎం చంద్రబాబు మరింత బాధ్యతలు గుర్తుచేశారన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో 'డయల్ యువర్ ఇఒ'కార్యక్రమం జరిగింది. అనంతరం ఇఒ సింఘాల్ మీడియాప్రతినిధులతో మాట్లాడారు. ఈ వారం 23మంది భక్తులు తమతమ అమూల్యమైన సూచనలు, సలహాలు చేశారన్నారు. ఇందులో ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీలకు పైకప్పు(షెల్టర్)ఏర్పాటుచేస్తే వర్షం వచ్చినా భక్తులకు ఇబ్బంది ఉండదని సూచించారన్నారు.దీనిపై ఆగమపండితులతో, బోర్డుతో చర్చించి అవకాశం ఉన్నచోట వచ్చే బ్రహ్మోత్సవాలకు ఈ పనులు చేపడతామన్నారు. అంగప్రదక్షిణటోకెన్లను ఆన్‌లైన్‌లో విడుదల చేయడంలో లక్కీడిప్‌లో కేటాయించడం మంచిదికాదని, దీన్ని మార్పుచేయాలని భక్తులు కోరారన్నారు. ఈ విషయంపై బోర్డు సమావేశంలో చర్చించి తగిన విధంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అందించిన సేవలు, సౌకర్యాలపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఆన్‌లైన్ లక్కీ డిప్‌లో బల్క్ బుకింగ్స్ లో అవకతవకలు జరిగాయంటూ భక్తుల నుండి ఫిర్యాదులు వచ్చాయని, దీనిపై విచారణ చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. భక్తుల సూచనలు, సలహాలను టిటిడి బోర్డు దృష్టికి తీసుకెళ్లి సానుకూలమైన నిర్ణయాలు తీసుకుంటామన్నా రు. భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించామన్నారు. హైదరాబాద్‌నుండి శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ నవంబర్ 14నుండి 16వతేదీ వరకు పరకామణిసేవ బుక్ చేసుకున్నామని, 14వతేదీ రిపోర్టుచేయాలని ఉందన్నారు. దీనిపై ఇఒ సింఘాల్ సమాధానంగా సాఫ్ట్‌వేర్‌లో మార్పులుచేశామని, 13వతేదీనే రిపోర్టుచేయాలని తెలిపారు. తిరుపూర్‌నుండి నాగేశ్వరరావు మాట్లాడుతూ వెండివాకిలినుండి బంగారువాకిలి వరకు భక్తుల మధ్య తోపులాట ఎక్కువగా ఉందని, అక్కడ విధుల్లో ఉండే సెక్యూరిటీ సిబ్బంది, శ్రీవారిసేవకులు, టిటిడి సిబ్బంది భక్తులపట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ ప్రశ్నకు సమాధానంగా ఇఒ ఆ ప్రాంతంలో భక్తుల పట్ల వ్యవహరించాల్సిన విధానంపై శిక్షణనిస్తున్నామన్నారు. స్వామివారి దర్శనానికి 20గంటలపైగా పడుతోంది,కావున భక్తులు నిమిషంపాటు స్వామివారిని చూడాలనుకుంటున్నారు. క్యూలైన్లు సాఫీగా ఉండేలా చర్యలు చేపడతామన్నారు. హైదరాబాద్‌నుండి సుబ్బలక్ష్మి,అరుంధతి మాట్లాడుతూ వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇదివరకు తిరుమలలోనే ప్రతిరోజూ కేటాయించే విధంగా దర్శన టోకెన్ల విధానం మార్చాలని, ఆన్‌లైన్‌లో మూడునెలల ముందుగానే 1500 కోటాను ముందు విడుదల చేయాలని కోరారు. ఇందుకు ఇఒ సింఘాల్ స్పందిస్తూ వీలైనంతవరకు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణ, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, పిఆర్ఓ నీలిమ, డిప్యూటీ ఇఒలు భాస్కర్, రాజేంద్రకుమార్, సోమన్నారాయణ, డిఎఫ్ఒ ఫణికుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# భారత దేశమే అతిపెద్ద మార్కెట్.. యాచించే స్థాయి పోయింది..శాసించే స్థాయికి రావాలి

## - సిఎం చంద్రబాబునాయుడు

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** మన దేశం ప్రపంచాన్ని యాచించే స్థాయిని దాటిపోయిందని...ఇకపై శాసించే స్థాయికి భారత్ చేరుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్ లో విజయదశమి సందర్భంగా ఏర్పాటు చేసిన ఖాదీ సంత కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆత్మ నిర్బర్ అభియాన్ లో భాగంగా ఏర్పాటు చేసిన స్వదేశీ ఖాదీ సంత కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ముందుగా వేదిక వద్ద ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులు అర్పించారు. స్వదేశీ ఉద్యమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఖాదీ సంత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం పరిశీలించారు. దేశీయంగా చేతివృత్తుల కళాకారులు ఉత్పత్తి చేసిన వివిధ ఉత్పత్తులను, ఆర్గానిక్ ఉత్పత్తులను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఖాదీ ఉద్యమంలో...స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకున్న వారి ఫొటో ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు తిలకించారు. అలాగే ఆర్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్ ను సీఎం సందర్శించారు. ఖాదీసంత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాట్నంపై చంద్రబాబు నూలు వడికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."దసరా రోజు సంకల్పించిన ప్రతీ పని విజయవంతం అవుతుంది. స్వదేశీ పేరిట ఏర్పాటు చేసిన ఈ ఖాదీ సంత కార్యక్రమం కూడా విజయం సాధిస్తుంది. ఖాదీసంత, స్వదేశీ భారతీయ ఉత్పత్తులకు గ్లోబల్ సంతగా తయారవుతుందని ఆశిస్తున్నాను. ఆ దిశగానే భారత్ ముందడుగులు వేస్తోంది. ఇప్పటి వరకూ విదేశీ వస్తువులు, విదేశీ టెక్నాలజీనే వాడుతూ వచ్చాం. ఇప్పుడు ప్రధాని మోదీ టెక్నాలజీ రంగంలోనూ స్వదేశీకి పిలుపునిచ్చారు. అందుకే బీఎస్ఎన్ఎల్ ఇటీవలే స్వదేశీ 4 స్టాక్ ను దేశ ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. కోవిడ్ సమయంలో భారత్ ఉత్పత్తి చేసిన వ్యాక్సిన్లే వివిధ దేశాల ప్రజల ప్రాణాలు కాపాడాయి."అని సీఎం అన్నారు. గతంలో ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి నుంచి భారత్ ఇప్పుడు పటిష్టమైన స్థానానికి ఎదిగింది. 2038కి ఆర్థికంగా రెండో స్థానానికి భారత్ చేరుతుంది.

2047 నాటికి అగ్రస్థానంలోకి వస్తాం. ఇదే భారత మాతకు నిజమైన నివాళి అవుతుంది. గతంలో శాటిలైట్ లను ఇతర దేశాల నుంచి ప్రయోగించే పరిస్థితి నుంచి ప్రైవేటు వ్యక్తులు కూడా ఉపగ్రహాలను తయారు చేసి లాంచ్ చేసే పరిస్థితికి వచ్చేశాం. ప్రధాని మోదీ భారత దేశ మూలాలను ఎప్పుడూ గుర్తు తెస్తూనే ఉంటారు. ఆ మూలాలను వదిలిపెట్టకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. స్వాతంత్ర్యానికి పూర్వం 60 శాతం మేర వివిధ ఉత్పత్తుల ఎగుమతులు భారత్ నుంచి జరిగేవి. బ్రిటిషర్లు వచ్చాక పరిస్థితులు మారి విదేశీ వస్తువులు మనం వాడే స్థితికి చేరుకున్నాం. ఈ పరిస్థితి మారాలి. బీ ఇండియన్ బై ఇండియన్ అన్న నినాదం దేశమంతా రావాలి. దేశంలో ఉండే జనాభా మనకు అతిపెద్ద ఆస్తి, సంపద, అతిపెద్ద మార్కెట్.



# అమరావతిలో పర్యటించిన మలేసియా బృందంతో మంత్రి నారాయణ

**విజయవాడ,అక్టోబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** మలేషియా ప్రజాప్రతినిధుల బృందం రాజధాని అమరావతిలో శుక్రవారం పర్యటించింది. రాజధానిలోని నిర్మాణాల గురించి వారికి మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, అదనపు కమిషనర్ భార్గవ్ తేజ వివరించారు. సీడ్ యాక్సెస్ రహదారి పక్కనే నిర్మిస్తున్న సీఆర్డీఏ నూతన కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. ఈ సముదాయాల వివరాలను మలేషియా బృందానికి అధికారులు తెలిపారు. రెండున్నరేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచలో టాప్ 5 రాజధానుల్లో అమరావతిని ఒకటిగా రూపుదిద్దుతామని స్పష్టం చేశారు. అమరావతిలో పెట్టుబడులు పెట్టడానికి మలేషియాకు చెందిన పలు ప్రైవేటు సంస్థలు ఆసక్తి కనబరిచినట్లు మంత్రి తెలిపారు. రాబోయే 5 ఏళ్లలో రూ.6 వేల కోట్ల నుంచి రూ.10 వేల కోట్ల వరకు పెట్టుబడులు పెట్టేలా పలు ప్రాజెక్టులను మంత్రి నారాయణకు మలేషియా ప్రతినిధులు వివరించారు



# ప్రముఖ నవలా రచయిత లల్లాదేవి కన్నుమూత

లల్లాదేవి

**విజయవాడ, అక్టోబరు 3, ప్రభాతవార్త ప్రతినిధి:** లల్లాదేవిగా తెలుగు పాఠకులకు సుపరిచితులైన నప్రముఖ నవలా రచయిత పరుచూరి నారాయణ చార్యులు(82) శుక్రవారం వేకువజామున కన్ను మూశారు. ఆయన 150పైగా నవలలు రాశారు. 150కిపైగా నవలలు, కొన్ని నాటకాలు.. చారిత్రక ప్రాధాన్యత కలిగిన రచనలు.. ఆమ్రపాలి, మహామంత్రి తిమ్మరుసు, వైద్య విజ్ఞానం పంచే రచనలు ఎయిడ్స్, వాత్సాయన కామసూత్రాలు వగైరా.. ఇలా బహుముఖీనమైన ప్రతిభతో రచనా వ్యాసాంగం ద్వారా తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేశారు. లల్లాదేవి శ్వేతనాగు గత శతాబ్దంలో అంటే 1980-90వ దశకంలో ఒక సంచలనం. వేలకొలది కాపీలు అమ్ముడు పోవడమేకాక కీర్తిప్రఖ్యాతలు తెచ్చిన నవల. ఆ నవలను సినిమా కూడా తీశారు. 1982లో యార్లగడ్డ రాజ్యలక్ష్మీవెంకన్నచౌదరి కళాపీఠం అవార్డు, యల్లాప్రగడ సుబ్బారావు మెమోరియల్ పురస్కారం, డా. పఠాభి కళాపీఠం విజయవాడవారిచే ఉత్తమ నవలారచయితగా ఎంపికై 'గోల్డ్ మెడల్', ప్రశంసా పత్రం, లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్‌అవార్డు, గుంటూరు జిల్లా ఉగాది పురస్కారాలు మూడుసార్లు, 1985 ప్రపంచ తెలుగు మహాసభల సావనీర్‌కు ఎంపికై, కథ ప్రచురితమైంది. 14 నవలలు కన్నడంలోకి అనువాదమై, వివిధ కన్నడ పత్రికల్లో ధారావాహికంగాను, నవలలుగాను వెలువడ్డాయి. ఆయన తిరుచరణాలు చారిత్రక నవల 'శ్రీచరణ్'గా హిందీలోకి అనువాదమై వెలువడింది. ఇక తిరుమల తిరుపతి దేవస్థానంలో, ధర్మప్రచార పరిషత్ (గుంటూరు) పురాణ పండిట్‌గాను, ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌లోను, ఎపి ఆస్థాన పౌరాణిక ప్రవచకారునిగాను, స్వగ్రామంలో వైష్ణవ అర్చకస్వామిగాను, కొన్ని ఛానల్స్‌లో ఆస్ట్రాలజీ ప్రొగ్రామర్‌గా పనిచేసారు. రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ లల్లాదేవి మృతి పట్ల విచారం వ్యక్తం చేసారు.

# సమష్టిగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు విజయవంతం

## - 32లక్షల లడ్డూలు విక్రయం - టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను సమష్టిగా అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు వెల్లడించారు. తొమ్మిదిరోజులు సామాన్యభక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు, అన్ని శాఖలు సమన్వయంతో సమష్టిగా సేవ లందించాయని తెలిపారు. టిటిడి పాలకమండలి,అనుభవజ్ఞులైన అధికారులతో కలసి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించడంపై మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ ఏడాది తిరుమలేశుని సాలకట్ల బ్రహ్మోత్సవాలను దిగ్విజయం చేసిన టిటిడి అర్చకులు, సీనియర్ అధికారులు, ఉద్యోగులు, జిల్లా అధికారులు, పోలీస్ యంత్రాంగం, శ్రీవారి సేవకులు, భక్తులకు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచం నలుమూలల నుండి విచ్చేసిన లక్షలాదిమంది భక్తులకు 16రకాల వాహనసేవలతోబాటు మూలవిరాట్టు దర్శనం కల్పించామన్నారు. తొమ్మిదిరోజులు 7.30లక్షలమంది భక్తులు మూలవిరాట్టును దర్శనం చేసుకున్నారన్నారు. కానుకల ద్వారా హుండీ ఆదాయం 30.51కోట్ల రూపాయలు చేకూరిందన్నారు. ప్రతిరోజూ తాను, టిటిడి ఈఓ,జిల్లా ఎస్పీ అధికారులతో కలసి గ్యాలరీలను పరిశీలించడం, గ్యాలరీల్లో భక్తులతో మాట్లాడామన్నారు. టిటిడి కల్పించిన సౌకర్యాలు,ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.

# బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి రూ.30లక్షలు విరాళం



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాత వార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న అనేక పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు విరివిగా విరాళాలందిస్తున్నారు. ఖమ్మంకు చెందిన గుర్రం వెంకటేశ్వర్లు టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ అంకిత్ టిటిడి బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి 30లక్షలు రూపాయలు డిడి విరాళంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా టిటిడి బోర్డుసభ్యుడు శాంతారామ్ ఉన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**చోడవరం, అనకాపల్లి జిల్లా:** రైతుల సంక్షేమమే లక్ష్యంగా తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, సహకార సంఘాలను బలోపేతం చేసి రైతన్నలకు అండగా నిలుస్తామని గౌరవ ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి శ్రీ అయ్యన్నపాత్రుడు గారు అన్నారు. శుక్రవారం అనకాపల్లి జిల్లా చోడవరంలో నిర్వహించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) అధ్యక్షుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, సహకార రంగం ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమవుతుందని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు, వారికి అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించే బాధ్యత పీఏసీఎస్‌లపై ఉందని గుర్తుచేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వారి అభ్యున్నతే తమ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి రైతుకు చేరేలా చూడటంలో పీఏసీఎస్ అధ్యక్షులు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. చిరు వ్యాపారులకు రుణాలు ఇచ్చి వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

# అరకు కాఫీకి ఛేంజ్ మేకర్ అవార్డుపై సిఎం చంద్రబాబు అభినందనలు..



అరకు కాఫీకి ఛేంజ్ మేకర్ అవార్డును అందుకున్న మంత్రి సంధ్యారాణిని అభినందిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబర్ 3, ప్రభాత వార్తప్రతినిధి:** అరకు కాఫీ ద్వారా జాతీయ స్థాయిలో బిజినెస్ లైన్ ఛేంజ్ మేకర్ అవార్డు దక్కించుకున్న గిరిజన సహకార సంస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. అరకు వ్యాలీకి కాఫీకి ఫైనాన్షియల్ ట్రాన్సఫర్మేషన్ విభాగంలో అవార్డు దక్కడంపై గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జీసీసీ ఎండీ కల్పన కుమారిని ముఖ్యమంత్రి ప్రశంసించారు. శనివారం సీఎం చంద్రబాబును మంత్రి సంధ్యారాణి, ఎండీ కల్పన కుమారి సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా బిజినెస్ లైన్ నుంచి స్వీకరించిన అవార్డును, ప్రశంసా పత్రాన్ని సీఎం పరిశీలించారు. జీఐ ట్యాగ్ పొందిన తర్వాత అరకు కాఫీ అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్ గా మారిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

ఏజెన్సీ ప్రాంతంలో సేంద్రీయ విధానంలో సాగు అవుతున్న అరకు కాఫీ స్వచ్ఛత, సువానలతో పాటు... ప్రత్యేక రుచిని కలిగి ఉందన్నారు. ఈ విశిష్టత కారణంగా అరకకు మంచి బ్రాండ్ అనే పేరు వచ్చిందని సీఎం చెప్పారు. కాఫీ సాగు ద్వారా అరకులోని గిరిజనుల జీవన శైలిలో మార్పు వచ్చిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# జిఎస్టీ వసూళ్లలో ఎపి దేశంలో రెండో స్థానం

## రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ బాబు

**విజయవాడ,అక్టోబరు 3,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీలో గతంలో ఎన్నడూ లేని విధంగా సెప్టెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లలో అత్యధికంగా 7.45 శాతం నమోదు చేయడం జరిగిందని రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ బాబు. ఏ శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 2025 లో విడుదల చేసిన జీఎస్టీ 2.0 ద్వారా పలు లావాదేవీలపై పన్నుల శాతం తగ్గడం వల్ల వ్యాపార లావాదేవీలు మందగించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 2025 లో జీఎస్టీ వసూళ్ల లో గరిష్టంగా రూ. 2,789 కోట్ల నికర జీఎస్టీ వసూళ్లతో నమోదయ్యిందన్నారు. 3,653 కోట్ల స్థూల జీఎస్టీ వసూళ్లతో రెండవ అత్యధిక రికార్డుగా నమోదుకాగా సెప్టెంబర్ 2023 తో పోల్చితే, సెప్టెంబర్ 2025లో నికర జీఎస్టీ వృద్ధి 12.67 పెరిగిందన్నారు. సెప్టెంబర్ 2024 తో పోల్చితే, నికర జీఎస్టీ సేకరణలు 7.45 పెరగగా, స్థూల సేకరణలు అదే కాలక్రమంలో 4.19 కు పెరిగిందన్నారు. సెప్టెంబర్ 2025 లో రాష్ట్ర జీఎస్టీ (వసూళ్ల రూ. 1,185 కోట్లకు చేరాయని, ఇది సెప్టెంబర్ 2024 తో పోల్చితే 8.28 వృద్ధి సాధించాయన్నారు. వినియోగం పెరగడం నమర్థవంతమైన పన్ను విధానం, కఠినమైన అమలు ఈ వృద్ధికి దోహదపడ్డాయన్నారు. సెప్టెంబర్ 2023 తో పోల్చితే 5.50 వృద్ధి నమోదు కావడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 2025 లో ఐజీఎస్టీ సెటిల్‌మెంట్ ద్వారా రాష్ట్రానికి రూ. 1,605 కోట్లు లభించగా, సెప్టెంబర్ 2024 తో పోలిస్తే 6.84 ఎక్కువని, సెప్టెంబర్ 2023 తో పోల్చితే 18.62 వృద్ధి నమోదయ్యిందని, దీనికి ప్రధానంగా సమర్థవంత పర్యవేక్షణ వ్యవస్థలు, నిర్ణీత కాలంలో జరిగిన సమన్వయం, మెరుగైన సెటిల్‌మెంట్ విధానాలని చెప్పారు.సెప్టెంబర్ 2024 తో పోల్చితే నికర జీఎస్టీ వసూళ్లు గణనీయంగా పెరగడం, పన్ను చెల్లింపుల్లో మెరుగైన క్రమశిక్షణ, సమర్థవంతమైన ఐజీఎస్టీ సెటిల్‌మెంట్లు, అలాగే పన్ను పరిధి క్రమంగా పెరగడం వల్ల సాధ్యమైందని అన్నారు. ప్రభుత్వం అమలు కట్టుదిట్టం చేయడం, పన్ను చెల్లింపుదారుల సేవలను మెరుగుపరచడం, డేటా విశ్లేషణ వినియోగించడం స్వచ్ఛంద అనుసరణలను పెంచి ఆదాయాన్ని బలోపేతం చేశాయని పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తుల పుణ్యస్నానాలతో ముగిసిన చక్రస్నానమహోత్సవం



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో తొమ్మిదిరోజులు జరిగిన శ్రీవారి సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాలుచివరిరోజు గురువారం ఉదయం చక్రధారుడి చక్రస్నాన మహోత్సవంతో వైభవంగా ముగిశాయి. విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలా చరించారు. ఉదయం 6గంటల నుండి 9గంటల వరకు శ్రీభూవరాహస్వామి ఆలయం ముఖమండపంలో శ్రీదేవిభూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారికి శ్రీసుదర్శన చక్రత్తాళ్వారుకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో ముందుగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ,ముఖప్రక్షాళన, దూపదీపనైవేద్యం,రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాదనివేదనలో భాగంగా పాలు,తేనె, కొబ్బరినీళ్ళు ,పసుపు,గంధంతో స్నపనం నిర్వహించారు. అభిషేకానంతరం వివిధ పాశురాలను పెద్దజియ్యర్‌స్వామి, చిన్నజియ్యర్‌స్వామి పఠించారు. చక్రస్నానంలో శ్రీవారి సుదర్శనచక్రంకు పుష్కరిణిలో స్నానం నిర్వహించే ముందు శ్రీభూసమేత మలయప్పస్వామివారికి స్నపనతిరుమంజనం నిర్వహించారు.చక్రస్నానసమయంలో అర్చకులు కర్పూరహారతులిచ్చారు. అదే సమయంలో భక్తులు పుష్కరిణిలో గోవిందనామాలతో పుణ్యస్నానాలాచరించారు. తొలినుండి పక్కాప్రణాళికలతో పోలీసుయంత్రాంగం తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఓ మురళీకృష్ణ, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, విజిలెన్స్ విఎస్ఓలు తదితర అధికారులు,సిబ్బంది పక్కాప్రణాళికతో భక్తులను క్రమబద్ధీకరించారు. చక్రస్నానమహోత్సవంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ,సివిఎస్ఓ మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, నరేశ్, శాంతారాం, పనబాకలక్ష్మి,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో న్యాయమూర్తులు



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం నైవేద్యవిరామ సమయంలో పలువురు న్యాయమూర్తులు కుటుంబంతో కలసి దర్శనం చేసుకున్నారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమిత్‌శర్మ, రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూశ్వన్‌గోయల్ కుటుంబసభ్యులతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. రంగనాయకులు మండపంలో వేదాశీర్వచనం చేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

## అనంతాళ్వారు తోటకు మలయప్ప

### - కన్నులపండువగా 'భాగ్ సవారి' ఉత్సవం



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో నిర్వహించే ఉత్సవాలలో ఒకటైన భాగ్‌సవారి ఉత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తయిన మరుసటిరోజు భాగ్‌సవారి ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. సాయంత్రం ఆలయంలో నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి మాఢవీధుల్లో అప్రదక్షిణంగా అనంతాళా ్వరు తోటకు చేరి ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ,ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, పోటుపేష్కార్ శ్రీనివాసులు,అర్చకులు పాల్గొన్నారు.

## భగవంతుని కృప అందరిపై ఉండాలని వేడుకున్నా - బిజెపి ఎంపి పురందేశ్వరి



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించిన టిటిడి బోర్డు, అధికారులు, సహకరించిన భక్తులకు అభినందనలు తెలిపారు బిజెపి ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి. తిరుమలకు వచ్చి భగవంతుడ్ని దర్శనం చేసుకోవడమేగాక క్రమశిక్షణతో మెలగి, ఆ దేవుని వాహనసేవలను వీక్షించడంలో భక్తులు కూడా ఎంతో సంయమనం పాటించడం శుభపరిణామమన్నారు. దేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నానని, తప్పుచేసిన వారిని భగవంతుడు శిక్షస్తాడని ఆమె అన్నారు. శుక్రవారం ఉదయం ఎంపి పురేందేశ్వరి కుటుంబంతో కలసి ఆలయం వద్దకు వచ్చారు. ఆలయ అధికారులు, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అందరికీ భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

## బాంబు బెదిరింపుల ఈమెయిల్స్‌తో పుణ్యక్షేత్రాల్లో హైఅలర్ట్ !

### - తిరుపతి, తిరుమల, తిరుచానూరు, శ్రీకాళహస్తిలలో రంగంలోకి బాంబ్‌స్క్వాడ్



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడు చెన్నై నగరంతోబాటు ఆంధ్రప్రదేశ్‌లోని పుణ్యక్షేత్రాలు తిరుమల,తిరుపతి, శ్రీకాళహస్తిల్లో బాంబుబెదిరింపు ఈ మెయిల్స్‌తో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ మెయిల్‌ద్వారా గుర్తుతెలియని వ్యక్తులు తిరుపతి నగరానికి బాంబు బెదిరింపు రావడంతో శుక్రవారం ఉదయం తీవ్ర కలకలం సృష్టించింది.నగరాన్ని బాంబులతో పేల్చేస్తామంటూ హెచ్చరికలతో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, వెంకట్రావు, డిఎస్పీలు, బాంబునిర్వీర్యం తనిఖీ సిబ్బంది వెంటనే తిరుపతినగరంలోకి రంగంలోకి దిగారు. తిరుపతితోబాటు తిరుమల, తిరుచానూరు, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల్లో హైఅలర్ట్ ప్రకటించి బాంబుస్క్వాడ్ బృందాలతో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఆర్టీసిబస్టాండు, రైల్వేస్టేషన్, అలిపిరి, విష్ణునివాసం, శ్రీనివాసంతోబాటు కపిలతీర్థం ఆలయం, కోర్టు ప్రాంగణం, తిరుపతికి వచ్చే అన్ని ప్రధాన కూడళ్ళలో, ముఖద్వారాల వద్ద నిరంతరాయంగా తనిఖీలు చేస్తున్నారు.

అయినా పోలీసులు అన్ని రకాల ముందు జాగ్రత్తచర్యలు తీసుకుంటున్నా ఈ బాంబు బెదిరింపులతో మరింతగా అప్రమత్తమయ్యారు. ఇప్పటికే పలు రాష్ట్రాలకు బాంబు బెదిరింపు కాల్స్ రావడంతో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత వ్యక్తులు, వస్తువులు పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దని, అనవసరమైన అపోహాలకు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఐఎస్ఐ మాజీ ఎల్టీటిఇ మిలిటెంట్ల కుట్ర అంటూ ఈ మెయిల్స్ రావడంతో తిరుపతిలో అలర్ట్‌అయిన పోలీసులు వెంటనే తనిఖీలు చేపట్టారు. ఇప్పటికే తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో పోలీసు యంత్రాంగం భారీ భద్రత,అనూహ్యరీతిలో తనిఖీలు చేపట్టిన విషయం విదితమే.

4-10pg6exHMNWJQE.qxd:4-10pg6exHMNWJQE.qxd 1/1/02 6:24 AM Page 1



# అమ్మా భవాని... వెన్నంటి ఉండు తల్లీ!

## ముగిసిన విజయదశమి ఉత్సవాలు

**విజయవాడ, అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా దసరాను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. నిన్నటితో ఈ ఉత్సవాలు ముగిసాయి. విజయదశమి రోజు అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. 11 అలంకరణలతో పూజలందుకున్న జగన్మాత చివరిరోజు శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శాస్త్రోక్త పూజల తర్వాత కలశ ఉద్వాసన ఇతర వైదిక కార్యక్రమాలతో ఉత్సవాలు పరిసమాప్తమయ్యాయి. కనకదుర్గ మాల ధారులు ఇరుముడులతో వచ్చి అమ్మవారిని దర్శించుకొని దీక్ష విరమించారు. తలనీలాలు సమర్పించారు. ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, ఎంపీ కేశినేని శివనాథ్ నటుడు శర్వానంద్ అమ్మవారి సేవలో పాల్గొన్నారు. నెల్లూరులో రాజరాజేశ్వరీ, కన్యకాపరమేశ్వరీ ఆలయాలతో పాటు జొన్నవాడ, పెంచలకోనలోని అమ్మవారి ఆలయాలు కిటకిటలాడాయి. మహిషాసుర మర్ధిని ఆలంకరణలో దర్శనమిచ్చారు. మహిళలు జమ్మి చెట్టుకు పూజలు చేశారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారిని రూ.30 లక్షల విలువైన కరెన్సీ నోట్లతో అలంకరించారు.

అనంతపురం జిల్లా తాడిపత్రిలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పార్వతి దేవి విజయదుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కర్నూలులో దసరా పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. నగరంలోని జమ్మిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. బుధవారపేట వద్దనున్న జమ్మిచెట్టు చూట్టూ భక్తులు వాహనాలతో ప్రదక్షిణలు చేసారు. ఏలూరులో ఆలయాలు దుర్గమ్మ నామస్మరణతో మార్మోగాయి. సత్రంపాడులోని సౌభాగ్యలక్ష్మి ఆలయానికి భక్తులు తరలివచ్చారు. అంబికానగర్‌లోని అంబికా దేవి ఆలయం పడమర వీధిలోని పెద్దమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. జంగారెడ్డిగూడెంలో శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు.



శ్రీరాజరాజేశ్వరి దేవి

పశ్చిమగోదావరి జిల్లా తణుకులో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి, శ్రీకనకదుర్గ అమ్మవారు రాజరాజేశ్వరి అలంకారంలో దర్శనమిచ్చారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేసే విజయరూపిణి అయిన అమ్మవారిని ఆరాధిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మండపాకలో వేంచేసియున్న ఎల్లారమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో విజయదశమి పర్వదినాన్ని ఘనంగా చేసుకున్నారు. రాజమహేంద్రవరం దేవీ చౌక్‌లో బాలాత్రిపురసుందరీ దేవి అమ్మవారి 92వ దసరా మహోత్సవాలు వైభవంగా సాగాయి. ఉండ్రాజవరం మండలం పాలంగిలో రాజరాజేశ్వరి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు కుంకుమ, గాజులతో పూజలు చేశారు. కాకినాడ జిల్లా ముమ్మిడివరంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు జరిగాయి. కేంద్రపాలిత యానాం గోపాల్‌నగర్‌లో సరస్వతీదేవి రూపంలో సర్వాలంకరణ భూషితురాలైన అమ్మవారు భక్తులకు అభయప్రదానం చేశారు. కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో దుర్గామాతను 18 రకాల కూరగాయలతో శాకాంబరిగా అలంకరించారు. అంబాజీపేట, అయినవిల్లి, మామిడికుదురు, పిగన్నవరం మండలాల్లోని అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో దుర్గా మల్లేశ్వరి అమ్మవారిని స్పీకర్ అయ్యన్న పాత్రుడు దర్శించుకున్నారు.



కనకాచలంపై వెలసిన దుర్గమ్మకు శాంతి అభిషేకాలు

# దుర్గమ్మకు శాంతి అభిషేకాలు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మకు శుక్రవారం శాంతి అభిషేకాలు జరిపారు. దసరా ఉత్సవాలను 10రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దసరా చివరి రోజు అమ్మవారికి ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.బాపిరెడ్డి ప్రత్యేకంగా సారెను అందించారు. కాగా శుక్రవారం అమ్మవారికి శాంతతి అభిషేకాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఆలయ సూపరింటెండెంట్ సారథ్యంలో ప్రత్యేకంగా శాంతి అభిషేకాలకు సంబంధించిన సుగంధ ద్రవ్యాలను తీసుకొచ్చారు. ఆలయం నుంచి తేరువీధి గుండా సారెను మేళ తాళాలు మంగళవాయిద్యాలతో ఊరేగింపు జరిపారు. 360మెట్ల మీద ఎక్కి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. అలాగే కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయం ఎదురుగా కలశస్థాపన చేసారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలను పఠిస్తుండగా ఉప ప్రధానార్చకులు దక్షిణామూర్తి, ఆలయ పూజారి తులసీ శర్మలు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. భవాని మాల ధరించిన మహిళా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి స్త్రోత్తాన్ని పఠిస్తుండగా శాస్త్రోక్తంగా శాంతి పూజలు నిర్వహించారు. కలశాన్ని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. ఆ కలశ నీటితో అమ్మవారికి అభిషేకించారు. ఈ కార్యక్రమాల్లో చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, సూపరింటెండెంట్ రవి, కడప సుదర్శనం, రమేష్‌రాజు, సిద్దులయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో మెడికల్ విద్యార్థిని ఆత్మహత్య



**నెల్లూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త-వైద్యం:** నెల్లూరు ఏసీఎస్ఆర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థిని బన్నెల గీతాంజలి (20) శుక్రవారం ఉదయం హాస్టల్‌లోని తన గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. దసరా హాలిడేస్ అనంతరం గురువారం సాయంత్రం ఆమె మెడికల్ కాలేజీలోని హాస్టల్‌కు చేరుకుంది. ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రాక్టికల్స్ ఉన్న నేపథ్యంలో గీతాంజలి గురువారమే హాస్టల్‌కి చేరుకుంది. నలుగురు విద్యార్థులు ఉండాల్సిన గదిలో తన తోటి విద్యార్థినితో పాటు ఇద్దరే ఉన్నారు. శుక్రవారం ఉదయం 9గంటలకు బ్రేక్‌ఫాస్ట్ పూర్తయి విద్యార్థులంతా ప్రాక్టికల్స్‌కి చేరుకున్నారు. గీతాంజలి కూడా అందరితో పాటు సంతోషంగా టిఫిన్ చేసింది. గీతాంజలిని తన స్నేహితురాలు ప్రాక్టికల్స్‌కు రమ్మని పిలువగా, తాను మళ్ళీ వస్తానంటూ గదిలోనే ఉండిపోయింది. కాసేపటి అనంతరం కేర్ టేకర్స్ హాస్టల్ గదుల్లో ఎవరైనా ఉన్నారేమోనని పరిశీలించగా గీతాంజలి తన హాస్టల్ రూమ్‌లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని కనిపించింది. నాలుగవ పట్టణ పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకుని మృతదేహాన్ని కిందకి దించి పరిశీలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు గ్రహించారు. గీతాంజలి తల్లి దండ్రులకు సమాచారం అందించి ఆమె మృతికి గల కారణాలపై వివరాలు సేకరిస్తున్నారు. గీతాంజలికి అనారోగ్యంగా ఉండడంతో గురువారం వైద్యం అందించి, కళాశాలకు పంపినట్లు ఆమె తల్లిదండ్రులు నుంచి సమాచారం అందిందని పోలీసులు తెలిపారు. ఆరోగ్యం సరిగా లేని నేపథ్యంలో గీతాంజలి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిందా మరేమైనా ఇతర కారణాలున్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఏదీ ఏమైనా ఇంటి నుండి కళాశాలకు వచ్చిన రెండో రోజే గీతాంజలి మృతి చెందడంతో మెడికల్ కళాశాల హాస్టల్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# గాంధీ కొండ గొప్ప విజ్ఞాన వికాస కేంద్రం

● దశల వారీగా కొండ అభివృద్ధికి చర్యలు ● స్వాతంత్ర్య సమరంలో విజయవాడ పాత్రకు గాంధీకొండ గొప్ప దర్పణం



గాంధీ పర్వతంపై డా. జి.వి.పూర్ణచందు రాసిన ఆంధ్రగాంధీయం పుస్తకాలను ఆవిష్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, యలమంచిలి సుజనా చౌదరి, కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ, అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** సమష్టి కృషితో గాంధీ కొండ చారిత్రక ఔన్నత్యానికి పునర్వైభవం వచ్చిందని పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధులు అన్నారు. 50 రోజుల్లోనే ఆధునీకరణ పనులతో కొండ కొత్త శోభను సంతరించుకుందన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ, సమష్టి కృషితో దశల వారీగా కొండ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. 156వ గాంధీ జయంతి వేడుకలు నగరంలోని గాంధీ హిల్స్‌పై జరిగాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో పాటు గాంధీ హిల్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొని మహాత్మునికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ ఎంత సుందర నగరమో గాంధీహిల్ పైనుంచి చూస్తే తెలుస్తుందన్నారు. వైబ్రెంట్ విజయవాడ నినాదంతో నగర అభివృద్ధికి కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. గాంధీ హిల్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. గాంధీ పీసీ కాజా మాట్లాడుతూ... స్వల్ప వ్యవధిలోనే లిఫ్ట్, ర్యాంప్, హరిత విస్తీర్ణం పెంపు, సుందరీకరణ, వ్యూపాయింట్, టాయ్ ట్రెయిన్ ట్రాక్ మరమ్మతులు తదితర అభివృద్ధి పనులను పూర్తిచేశామని తెలిపారు. మహాత్ముని ఆశయాల స్ఫూర్తితో గాంధీ కొండ గాంధీ గ్లోబల్ సెంటర్‌గా ఎదగాలని కోరుకుంటున్నానని.. దీన్ని సాకారం చేసేందుకు ఫౌండేషన్ చేసే నిర్మాణాత్మక కృషిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ... గాంధీ కొండ వెనుక విజయవాడ చారిత్రక ఔన్నత్యం ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటం పరంగా విజయవాడ పాత్రకు గాంధీ కొండ గొప్ప దర్పణమని పేర్కొన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి మాట్లాడుతూ... యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు, సన్మార్గంలో నడిపించేందుకు గాంధీ కొండ నాంది కావాలన్నారు. ఇదో విజ్ఞాన కేంద్రంగా భాసిల్లాలని కోరుకుంటున్నట్లు శాసనసభ్యులు సుజనా చౌదరి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ... గాంధీ కొండ గొప్ప విజ్ఞాన కేంద్రమని, మహాత్ముని ఆశయాల స్ఫూర్తిగా ముందడుగు వేసేందుకు ఇదో గొప్ప వేదికని అన్నారు. ఈ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నివాళి అర్పించారు. డా. రావి శారద రాసిన తెలుగు నేలపై గాంధీజీ అడుగుజాడలు, డా. జి.వి.పూర్ణచందు రాసిన ఆంధ్ర గాంధీయం పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గాంధీ హిల్ ఫౌండేషన్ కార్యదర్శి వై.రామచంద్రరావు, గాంధీ హిల్ ఫౌండేషన్ మాజీ ఛైర్మన్ గోకరాజు గంగరాజు, ఏపీ గాంధీ స్మారక నిధి వైస్ ఛైర్మన్ డా. చక్రపాణి, గాంధీ హిల్ ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ డా. జంధ్యాల శంకర్, ఫౌండేషన్ సలహాదారులు కేవీఎల్ హరినాథ్, ప్రొఫెసర్ బి.పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# 6న స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానం

● స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ వెల్లడి

**విజయవాడ, అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వచ్ఛభారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానం చేస్తున్న స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డుల తరహాలో రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛాంధ్ర అవార్డులను ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేయనున్నట్లు శుక్రవారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి. అనీల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. రాష్ట్ర స్థాయిలో అనంతపురం జిల్లా స్వచ్ఛ జిల్లాగా అవార్డుకు ఎంపికయ్యిందన్నారు. రాష్ట్ర స్థాయిలో 69 మంది, జిల్లా స్థాయిలో 1,257 మంది, మొత్తంగా 1,326 మంది విజేతలకు బహుమతులు అందజేయ నున్నారన్నారు. ఒకటి నుంచి మూడు లక్షల జనాభా ఉన్న పట్టణాల విభాగంలో గుంటూరు జిల్లాలోని మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపాలిటీ, విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపాలిటీలు అగ్రస్థానాల్లో నిలిచాయని అన్నారు. 50,000 లోపు జనాభా ఉన్న పట్టణాల విభాగంలో చిత్తూరు జిల్లా పలమనేరు మునిసిపాలిటీ, కుప్పం మున్సిపాలిటీ, నెల్లూరు జిల్లా ఆత్మకూరు మునిసిపాలిటీ గుర్తింపు పొందాయని తెలిపారు. ఈ నెల 6న నగరంలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో సాయంత్రం 4గంటలకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి. అనిల్ కుమార్ రెడ్డి తెలియజేశారు.

# దసరా కార్నివాల్ ... గిన్నెస్ బుక్ రికార్డు



దసరా కార్నివాల్ డప్పు కళాకారులు సాధించిన గిన్నిస్ బుక్ అవార్డును స్వీకరిస్తున్న సీఎం చంద్రబాబు



**విజయవాడ. అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకుని భావితరాలకు అందివ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. విజయవాడ నగరంలో గత 11 రోజుల నుంచి విజయవాడ ఉత్సవ్ పేరుతో జరుగుతున్న వివిధ కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. దసరా వేడుకల్లో భాగంగా చేపట్టిన సాంస్కృతిక సంబరాల్లో భాగంగా ఇందిరా గాంధీ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకూ సాంస్కృతిక కవాతు నిర్వహించారు. ఈ కవాతును ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 3 వేల మందితో వివిధ కళా రూపాలు, నృత్యాలతో భారీ ఎత్తున కవాతు జరిగింది. ఇక వేల మంది కళాకారులతో నిర్వహించిన దసరా కార్నివాల్ గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించింది. అత్యధిక మంది డప్పు కళాకారులు పాల్గొన్న వేడుకగా గుర్తింపు పొందింది. ప్రశంసా పత్రాన్ని గిన్నిస్ బుక్ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు అందజేశారు. అనంతరం గొల్లపూడి ఎక్స్‌పో గ్రౌండ్సులో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఎక్స్ పోలో ఏర్పాటు చేసిన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సుతో కూడిన రోబో కిచెన్ విశేషాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "సంక్షేమం, అభివృద్ధి అవసరం... అదే సమయంలో మానసిక ఆనందం కూడా అవసరమే. మన సంస్కృతీ సంప్రదాయాలు కాపాడుకోవాలి. మానసికంగా ప్రజలకు ఉల్లాసం ఉండాలి. నృత్య రీతులు, సంగీతం, సాహిత్యం, కళలు అన్నీ మన సంస్కృతిలో భాగం. కనుమరుగవుతున్న ఇలాంటి కళల్ని కాపాడుకోవాలి. వారసత్వంగా వచ్చిన ఈ కళలను భావితరాలకు అందివ్వాలి" అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ జి.లక్ష్మీశ, నగర పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ మళ్లింపు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయారు. భద్రతను దృష్టిలో ఉంచుకుని అదనపు సిబ్బందిని నియమించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, పాలచూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమజంటలు, ఒంటరి అమ్మాయిలే టార్గెట్

● గోప్యతను వీడియో తీసి ఆపై బెదిరించడం
● మైనర్ బాలిక అత్యాచార ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు



**చిత్తూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** చిత్తూరు మురకంబట్టు నగరవనం పార్కు పరిసరాల్లో ప్రేమజంటలు, ఒంటరి అమ్మాయిలను లక్ష్యంగా చేసుకుని వారి గోప్యతను వీడియోలు తీసి వారిని బెదిరించి వారి వద్ద వున్న నగదు దోచుకోవడంతో పాటు వారిని శారీరకంగా అనుభవించడమే మైనర్ బాలిక అత్యాచారం కేసులో అరెస్టైన నిందితుల వృత్తి అని చిత్తూరు డిఎస్పీ సాయినాథ్ పేర్కొన్నారు. మురకంబట్టు నగరవనంలో అత్యాచారంకు గురైన మైనర్ బాలిక కేసులో ముగ్గురు నిందితులను శుక్రవారం చిత్తూరు తాలుకా పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను డిఎస్పీ సాయినాథ్ శుక్రవారం చిత్తూరు జిల్లా పాత పోలీసు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నిందితులైన చిత్తూరు మురకంబట్టు జికెనగర్‌కు చెందిన ఎం.మహేష్ అలియాస్ కట్టమంచి మహేష్(21), మురకంబట్టు ఎం.ఆగ్రహారంకు చెందిన పి.కిషోర్(31), సంతపేట మంగసముద్రంకు చెందిన జె.హేమంత్ ప్రసాద్(27)లను పోలీసులకు అందిన సమాచారం మేరకు శుక్రవారం చిత్తూరు నగరంలోని చెన్నమగుడిపల్లి రహదారి వద్ద వాకర్స్ అసోసియేషన్ నిర్మించిన యోగ అరుగుల సమీపంలో అరెస్టు చేశామన్నారు. ఈ కేసులో నిందితుడైన మహేష్ 2019 సంవత్సరంలో చిత్తూరు తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మైనర్ అమ్మాయిని ఈవ్‌టీజింగ్ చేసిన కేసులో నిందితుడిగా వున్నాడన్నారు. అలాగే మరో నిందితుడు కిషోర్ 2022 సంవత్సరంలో నగరంలోని ఓ వైన్ షాపులో పని చేస్తూ షాపులోని మద్యంను బ్లాక్‌లో విక్రయిస్తున్నాడని కేసు నమోదు అయ్యిందన్నారు. ఈ కేసులోని నిందితులు ముగ్గురు కాలక్షేపం కోసం పార్కులకు వచ్చే ప్రేమజంటలను లక్ష్యంగా చేసుకుని వారి గోప్యతను వీడియోలు తీసి వారిని బెదిరించి వారి వద్ద వున్న నగదును దోచుకుని వారిని శారీరకంగా అనుభవించడం వీరి నేర ప్రవృత్తి అని తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద వున్న సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.



# కొడుకును రోకలిబండతో చంపేశాడు!

**విడవలూరు (నెల్లూరు), అక్టోబర్ 3 ప్రభాతవార్త:** మద్యం మత్తులో పట్టపగలే కన్న కొడుకును కన్న తండ్రి అతి దారుణంగా హత్య చేసిన సంఘటన నెల్లూరు జిల్లా విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి నిందితుడు తాండ్ర రవికుమార్ కుమారుడు ప్రేమ్ చందు(19) హత్యకు గురయ్యాడు. నిందితుడు నిత్యం మద్యం సేవించి భార్య సుప్రజతో గొడవలు పడుతూ ఉండేవాడు. వీరి మధ్యలో ప్రేమ్ చందు సర్దుబాటు చేసేవాడు ప్రేమ చందు శుక్రవారం నిద్రిస్తున్న సమయంలో తలపై తండ్రి రవికుమార్ రోకలి బండతో కొట్టడంతో అక్కడికక్కడే రక్తమడుగులో మృతి చెందాడు. బయటకు వెళ్లి వస్తున్న తల్లి ఘోరమైన ఘటనను చూసి కేకలు వేయడంతో నిందితుడు పరారయ్యాడు. స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మృతుడు తల్లి కన్నీరు మున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న రూరల్ డి.ఎస్.పి ఘట్టమనేని శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించారు. నిందితుడిని అదుపులకు తీసుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించి కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి నిప్పు

● చిత్తూరు జిల్లా దేవళంపేటలో ఘటన ● దోషులను శిక్షించాలని రోడ్డెక్కిన దళిత సంఘాలు ● సీఎం సీరియస్... విచారణకు ఆదేశం ● సంఘటనా స్థలానికెళ్ళి కలెక్టర్, ఎస్పీ విచారణ



**చిత్తూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేటలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండుగలు నిప్పు పెట్టారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన విషయం తెల్లవారుజాముకు రాష్ట్ర వ్యాప్తంగా తెలియడంతో దళిత సంఘాలు రోడ్డెక్కాయి. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని సత్వరం అరెస్టు చేయాలని డిమాండ్‌తో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించాయి. సంఘటన జరిగిన దేవళంపేటకు శుక్రవారం తెల్లవారుజాము కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుషార్ డూడిలు చేరుకుని ప్రత్యక్షంగా విచారణ చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. దేవళంపేట గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సమీపంలోని గుడిసెకు రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ప్రక్కనే వున్న అంబేద్కర్ విగ్రహానికి నిప్పు అంటుకుంది. ఈ ఘటనలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం కింది భాగం ఎక్కువగా కాలిపోయింది. ఈ విషయం విస్తృతంగా ప్రచారం కావడంతో దేవళంపేటకు అత్యధిక సంఖ్యలో దళిత సంఘాలు చేరుకుని ఆందోళన చేపట్టారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దోషులను పట్టుకుని సత్వరం శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు సంఘటనా స్థలం చేరుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని గుర్తించి అరెస్టు చేయాలని పోలీసులను కోరారు. మరోవైపు మాజీ మంత్రి నారాయణస్వామి సంఘటనా స్థలం చేరుకుని దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన విషయంపై పంచాయతీ కార్యదర్శి రఘు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### సీఎం ఆరా... విచారణకు ఆదేశం

విజయవాడ, అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి: చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి మంటలు అంటుకున్న ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీసారు. ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశిస్తూ, నేతల విగ్రహాలకు అవమానం జరిగేలా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు.

### కఠిన చర్యలు తప్పవు

రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్ అంబేద్కర్‌కి అవమానం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హెచ్చరించారు. అంబేద్కర్ విగ్రహానికి మంటలు అంటుకున్న ఘటనను మంత్రి స్వామి తీవ్రంగా ఖండించారు. ఘటన జరగడం దురదృష్టకరం, జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఇప్పటికే సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. దోషులు ఎవరైనా వదిలే ప్రసక్తే లేదు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కి అవమానం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు అని మంత్రి పేర్కొన్నారు.


**అంబేద్కర్ విగ్రహానికి నిప్పు**

# జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు

**వెంకటగిరి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో అక్టోబర్ 2న గుర్తు తెలియని వ్యక్తులు డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటనపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై తక్షణమే విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ ఎస్సీ కమిషన్ ఫిర్యాదు చేసారు. ఇది కేవలం విగ్రహ ధ్వంసం మాత్రమే కాదు, దళితుల గౌరవం, ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కులపై నేరుగా దాడి అని ఎంపీ ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామస్తులు తమ సొంత కృషితో, ఆర్థిక సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారని, దానిని ధ్వంసం చేయడం దళిత సమాజానికి తీవ్ర ఆవేదన కలిగించిందని అన్నారు. ఈ ఘటనకు ముందే కొంతమంది రాజకీయ నాయకులు విగ్రహ స్థలంపై అభ్యంతరాలు వ్యక్తం చేసి, తొలగించాలని హెచ్చరించారని ఆయన ప్రస్తావించారు. ఇలాంటి సంఘటనలు ఆంధ్రప్రదేశ్‌లో పదేపదే చోటు చేసుకోవడం ఆందోళనకరమని, డా. అంబేద్కర్ విగ్రహాలపై దాడులు అణగారిన వర్గాల్లో నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని ఎంపీ గురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనపై ఎస్సీ కమిషన్ సుమోటోగా తీసుకుని, పక్షపాతం లేకుండా సమగ్ర విచారణ జరిపి, నిందితులను శిక్షించడమే కాకుండా ధ్వంసమైన విగ్రహాన్ని తిరిగి నిర్మించాలని ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన దళితుల గౌరవాన్ని అవమానపరచడమే కాక ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని లేఖలో స్పష్టం చేశారు.

# భారత్‌పై ఒత్తిడితెస్తే అమెరికాకే నష్టం

## వాణిజ్యసదస్సులో పుతిన్ హెచ్చరిక



**మాస్కో, అక్టోబరు 3:** రష్యాతో ఇంధన వాణిజ్యం తగ్గించుకోవాలంటూ భారత్‌పై అమెరికా తెస్తున్న ఒత్తిడిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భారత్ ఎన్నటికీ బయటి శక్తుల ఒత్తిళ్లకు తలొగ్గదని, అలాంటి అవమానాన్ని ఎప్పటికీ సహించదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో అమెరికా వెనక్కి తగ్గకపోతే ఆ దేశ ఆర్థిక వ్యవస్థకే భారీ నష్టం తప్పదని గట్టిగా హెచ్చరించారు. రష్యాలోని సోచి నగరంలో జరిగిన వాల్దాయ్ అంతర్జాతీయ చర్చా వేదికలో పుతిన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి భారత్ సహా 140 దేశాల నుంచి భద్రతా, భౌగోళిక రాజకీయ నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ భారత్‌తో మాకు ఎలాంటి సమస్యలు లేవు, ఎటువంటి ఉద్రిక్తతలు తలెత్తలేదు. ప్రధాని నరేంద్ర మోదీ నా స్నేహితుడు. ఆయన నాయకత్వంలో భారత్ ఎవరి ఒత్తిళ్లకూ లొంగదు. అమెరికా మాట విని రష్యా నుంచి ఇంధనం కొనడం ఆపేస్తే భారత్ దాదాపు 9 నుంచి 10 బిలియన్ డాలర్ల వరకు నష్టపోవాల్సి వస్తుందని వివరించారు. అమెరికా చర్యలు ఆ దేశానికే నష్టం కలిగిస్తాయని పుతిన్ హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగిపోతాయని అన్నారు. ఇది అమెరికా ఫెడరల్ రిజర్వ్‌పై ఒత్తిడి పెంచి, వడ్డీ రేట్లను అధికంగా ఉంచేలా చేస్తుందని, తద్వారా అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగిస్తుందని విశ్లేషించారు. భారత్ భారీగా ముడి చమురును దిగుమతి చేసుకోవడం వల్ల ఏర్పడిన వాణిజ్య అసమతుల్యతను సరిచేసేందుకు చర్యలు తీసుకుంటామని పుతిన్ హామీ ఇచ్చారు. భారత్ నుంచి వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలను అధికంగా కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. డిసెంబర్ నెలలో జరగనున్న తన భారత పర్యటన కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పుతిన్ పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ నీతిని పుతిన్ ఎండగట్టారు. అణు విద్యుత్ కోసం అమెరికాకు పెద్ద మొత్తంలో ఇంధనం అవసరం. వారికి యురేనియం సరఫరా చేస్తున్న దేశాల్లో రష్యా రెండో స్థానంలో ఉంది. ఓ వైపు మా నుంచి యురేనియం కొనుగోలు చేస్తూ, మరోవైపు ఇంధన వాణిజ్యం విషయంలో భారత్‌పై ఒత్తిడి తేవడం అమెరికా ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన విమర్శించారు.



గాంధీజయంతి సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో మహాత్మునిసమాధివద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము



మాజీప్రధానిలాల్‌బహదూర్‌శాస్త్రి జయంతిసందర్భంగా ఢిల్లీలోనివిజయ్‌ఘాట్‌వద్ద నివాళులర్పిస్తు ప్రధాని మోడీ

# సర్‌క్రీక్ వైపు కన్నెత్తితే ఖబడ్దార్!

## పాక్‌ను హెచ్చరించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

### కరాచీ దద్దరిల్లుతుందని వార్నింగ్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** పాకిస్తాన్ సర్ క్రీక్ వద్ద దుస్సాహసాలకు పాల్పడితే కరాచీ ప్రాంతం దద్దరిల్లుతుందని దసరా నాడు రాజ్‌నాథ్‌సింగ్ హెచ్చరించడం సంచలనం సృష్టించింది. రక్షణ మంత్రి వద్ద ఏ సమాచారం లేకుండా అలా మాట్లాడరన్నది సుస్పష్టం. గత చరిత్రను పరిశీలిస్తే పాక్ ఇక్కడ దుస్సాహసాలకు పాల్పడిన చరిత్ర ఉంది. ఇదొక్కటే కాదు గుజరాత్‌లోని జునాగఢ్‌పై కూడా పాక్ కన్నేసింది. పాకిస్తాన్‌కు 1965 నాటికి అమెరికా కూటమి సెంటో ఆశీస్సులతో అత్యాధునిక ఎఫ్ - 86 ఎఫ్ సేబర్ జెట్లు, ఎం47, ఎం48 పట్టొన్ ట్యాంకులు సహా పలు ఆయుధాలను సమకూర్చుకొంది. మరోవైపు భారత్ తీవ్రమైన కరవు, 1962లో చైనాతో యుద్ధంలో ఎదురుదెబ్బలతో ఇబ్బంది పడుతోంది. దీంతో తన అత్యాధునిక ఆయుధాలు వాడి భారత్ భూభాగాలను ఆక్రమించాలనే దుర్బుద్ధి పుట్టింది. తొలుత భారత్ శక్తిని అంచనా వేయడానికి ఓ పరీక్షలాగా 1965 ఏప్రిల్‌లో ఆపరేషన్ డిజర్ట్ హాక్ పేరిట రాణ్ ఆఫ్ కచ్‌లోకి పాక్ దళాలు దూసుకొచ్చాయి. భారత్ సైన్యం భీకరంగా ఎదురు దాడి చేసింది. చివరికి యుకే మధ్యవర్తిత్వంతో యథాతథస్థితిని నెలకొల్పారు. ఆ తర్వాత కొన్ని నెలలకే ఆపరేషన్ జిబ్రాల్టర్ పేరిట కశ్మీర్‌ను ఆక్రమించుకొనేందుకు దాడి చేసి ఘోరంగా పరాజయం పాలైంది. కానీ ఈ యుద్ధంలో రాణ్ ఆఫ్ కచ్ వద్ద గుజరాత్ ముఖ్య మంత్రి బల్వంత్‌రాయ్ మెహతా ప్రయాణిస్తున్న బీచ్‌క్రాఫ్ట్ విమానాన్ని పాక్ జెట్‌లు కూల్చేశాయి. సర్‌క్రీక్‌పై పాకిస్తాన్ ఎప్పటి నుంచో కన్నేసింది. ఆ దేశ నౌకాదళానికి చెందిన బ్రెగ్వేట్ అట్లాంటిక్ విమానం 1999లో సరిహద్దులు దాటి సర్‌క్రీక్‌పై ప్రయాణించింది. నాడు భారత్‌కు చెందిన మిగ్ - 21 జెట్ దానిని కూల్చేసింది. ఈ ఘటనలో 16 మంది పాక్ నేవీ అధికారులు మరణించారు. కార్గిల్ ముగిసిన కొన్ని నెలల్లోనే ఈ ఘటన చోటు చేసుకోవడం ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఆ తర్వాత పాక్ మెరైన్ యూనిట్లను ఇక్కడికి తరలించింది. అదే ఏడాది భారత మిగ్‌పై ఓ క్షిపణిని ప్రయోగించింది. కానీ నాడు మన జెట్ దానిని సురక్షితంగా తప్పించుకొంది. 2020లో గుజరాత్‌లోని జునాగఢ్ కూడా తమదే అంటూ పాక్ కొత్త వాదనను తెర పైకి తెచ్చింది. దీనికి అనుకూలంగా నాటి ఇమ్రాన్ సర్కార్ తమ దేశ మ్యాప్‌లో ఆ ప్రాంతాన్ని చూపించడం మొదలుపెట్టింది. స్వాతంత్ర్యం లభించిన కొత్తల్లో జునాగఢ్ సంస్థానాన్ని తమలో విలీనం చేసుకోవాలని పాక్ తీవ్రంగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. 2019 నుంచి పాక్ సర్‌క్రీక్ వద్ద భారీగా సైనిక మోహరింపులు చేపడు తోందని వీటిల్లో ఇన్‌ఫ్రాంటీ, యాంఫిబియస్ బెటాలియన్లు, నిఘా కోసం కోస్టల్ డిఫెన్స్ బోట్లు, ఎయిర్ డిఫెన్స్ యూనిట్లు వంటి వాటిని ఇక్కడికి తరలించింది. గుజరాత్ రాష్ట్రంలో సర్‌క్రీక్ రేఖ 96 కి.మీ. పొడవు, 1 - 3 కిలోమీటర్ల వెడల్పుతో వివాదాస్పద సరిహద్దు రేఖగా ఉంది.

# టొమాటో వైరస్

## మధ్యప్రదేశ్‌లో వెలుగులోకి

### 200పైగా కేసులు నమోదు - బాధితుల్లో చిన్నారులే అధికం



**భోపాల్, అక్టోబర్ 3:** మధ్యప్రదేశ్‌లో టొమాటో వైరస్ అనే కొత్త వ్యాధి వెలుగుచూసింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 200కు పైగా కేసులు నమోదయ్యాయి. వైరస్ బాధితుల్లో అత్యధికులు చిన్నారులే కావడంలో ఆందోళనకు గురిచేస్తోంది. తొలుత ఆగస్టులో భోపాల్, ఇండోర్, జబల్‌పూర్‌లో వైరస్ వెలుగుచూడగా, తాజాగా రెండు నెలల్లోనే వందల మందికి వైరస్ సోకినట్లు వైద్యాధికారులు తెలిపారు. వైరస్ సోకిన వారి చేతులు, పాదాలు, అరికాళ్లు, మెడ కింద, నోటిలో ఎర్రటి దద్దుర్లు కనిపిస్తాయి. తర్వాత అవి బొబ్బలుగా మారుతున్నాయి. చిన్నారుల్లో దురద, మంట, నొప్పిగా అనిపించడంతోపాటు జ్వరం, గొంతునొప్పి లక్షణాలు కనిపిస్తాయి. ఈ వైరస్‌ను 'హ్యాండ్ ఫుట్‌మోత్ డిసీజ్' (హెచ్‌ఎఫ్‌ఎండీ) రకంగా గుర్తించారు. ముఖ్యంగా 6 నుంచి 13 సంవత్సరాల వయసున్న పిల్లలలో ఈ వ్యాధి ప్రభావం అధికంగా కనిపిస్తుండగా, రాష్ట్రవ్యాప్తంగా 50కి పైగా పాఠశాలల్లో క్లస్టర్ కేసులుగా ఇది బయటపడింది. హెచ్‌ఎఫ్‌ఎండీ మామూలు సమస్యేనని, పెద్దగా ఆందోళన పడాల్సిన పనిలేదని వైద్యులు చెబుతున్నారు. వారం, పది రోజుల్లో దానంతటదే తగ్గిపోతుంది. దీనికి కారణమయ్యే వైరస్ చాలా వరకు మల విసర్జన తర్వాత చేతులు సరిగా కడుక్కోకపోవడం, పరిశుభ్రత పాటించకపోవడం వల్ల వ్యాపిస్తుంది. ఇది సోకినవారు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వెలువడే తుంపర్లతోనూ ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. లాలాజలం వంటి శరీర స్రావాలతోనూ సంక్రమిస్తుంది. వైరస్ సోకిన 3-6 రోజుల్లో లక్షణాలు బయటపడతాయి.

# ఆ కత్తిపై ట్రంప్ కన్ను.. కాదన్నందుకు ఉద్యోగిపై వేటు!

**వాషింగ్టన్, అక్టోబరు 3:** అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి పదవిలోకి వచ్చాక.. తాను అనుకొన్నది జరగకపోతే అస్సలు ఊరుకోవడం లేదు. దీనికి సంబంధించి తాజాగా మరో ఉదాహరణ వెలుగులోకి వచ్చింది. ఆయన కన్ను ఓ మ్యూజియంలోని పురాతన కత్తిపై పడింది. దానిని ఐరోపాలోని ఓ రాజుకు బహూకరించాలనుకొని.. కత్తి పంపించమని ఆ మ్యూజియంకు కబురుపెట్టారు. ఆ మ్యూజియం నిర్వాహకుడు అది అమెరికా చారిత్రక సంపద అని, తాను ఇవ్వనని తేల్చిచెప్పాడు. అంతే.. ఉద్యోగంలో ఉంటావా.. పీకిపారేయాలా అని ట్రంప్ కార్యవర్గం నుంచి ఫోనొచ్చింది. అయినా సరే నిర్వాహకుడు ఆ కత్తి కోసం తన ఉద్యోగాన్నే వదులుకొన్నాడు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెల బ్రిటన్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి రాజు చార్లెస్‌కు బహూకరించేందుకు ప్రెసిడెంట్ డ్వైట్ డి ఐసన్‌హోవర్ లైబ్రరీ అండ్ మ్యూజియంలో పురాతన ఖడ్గాల కలెక్షన్ నుంచి ఒక దానిని రాజుకు ఇవ్వాలని భావించారు. దీంతో విదేశాంగ శాఖ రంగంలోకి దిగి ఆ కత్తిని అప్పగించాలని కోరింది. వాస్తవానికి ఆయన కోరిన ఖడ్గం ఐసన్‌హోవర్‌కు 1947లో బహుమతిగా లభించింది. అప్పట్లో ఆయన అమెరికాకు చీఫ్ ఆఫ్ ది ఆర్మీగా పనిచేసేవారు. అప్పటి హాలెండ్ రాణి విల్‌హెల్మిన దానిని బహూకరించారు. దీంతో ఆ ఖడ్గాన్ని ట్రంప్‌నకు అప్పగించేందుకు లైబ్రరీ నిరాకరించింది. అది అమెరికా ప్రజల ఆస్తి అని తేల్చిచెప్పింది. దీంతో చేసేది లేక.. ట్రంప్ అలాంటి ఖడ్గం నమూనాను బ్రిటన్ రాజు చార్లెస్‌కు బహూకరించారు. ఆ పర్యటనను ముగించి తిరిగివచ్చాక సదరు లైబ్రరీ డైరెక్టర్ టోడ్ ఆరింగ్టన్‌కు వేధింపులు మొదలయ్యాయి. ట్రంప్ కార్యవర్గానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసినట్లు ఆయనపై ఆరోపణలు చెలరేగాయి. దీనిని ఆరింగ్టన్ ఖండించారు.

# శబ్దంకంటే ఐదురెట్లు వేగంతో 'ధ్వని' హైపర్‌సోనిక్ క్షిపణి

## డిఆర్‌డిఒ పరీక్షలు విజయవంతం

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** భారత రక్షణ రంగంలో మరో సంచలనం రాబోతోంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన బ్రహ్మోస్ క్షిపణిని మించిపోయే అత్యంత శక్తిమంతమైన ఆయుధాన్ని భారత్ సిద్ధం చేస్తోంది. 'ధ్వని' అనే పేరుతో దేశీయంగా అభివృద్ధి చేస్తున్న ఈ హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్ పరీక్షలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేసేందుకు రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) వేగంగా అడుగులు వేస్తోంది. 'ధ్వని' క్షిపణి ధ్వని వేగం కన్నా ఐదారు రెట్లు అధిక వేగంతో ప్రయాణిస్తుంది. దీని వేగం గంటకు సుమారు 7 వేల కిలోమీటర్లకు పైగా ఉంటుందని అంచనా. ఈ అసాధారణ వేగం 1500 నుంచి 2000 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను కూడా ఇది అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదు. నిమిషాల వ్యవధిలోనే శత్రు స్థావరాలను ధ్వంసం చేసే సత్తా ఈ కొత్త అస్త్రానికి ఉంది. ఈ క్షిపణి ప్రత్యేకత కేవలం దాని వేగమే కాదు, ప్రయాణ మార్గంలో దిశను మార్చుకోగల సామర్థ్యం కూడా వుంది. ఈ కారణంగా శత్రు దేశాల గగనతల రక్షణ వ్యవస్థలు దీనిని గుర్తించి, అడ్డుకోవడం దాదాపు అసాధ్యమని నిపుణులు చెబుతున్నారు. సాధారణ క్రూయిజ్ క్షిపణుల్లా కాకుండా, దీనిని ముందుగా ఒక రాకెట్ బూస్టర్ సాయంతో అత్యంత ఎత్తుకు పంపిస్తారు. అక్కడ బూస్టర్ నుంచి విడిపోయిన ధ్వని గ్లైడ్ వెహికల్, సెమీబాలిస్టిక్ మార్గంలో హైపర్‌సోనిక్ వేగంతో లక్ష్యం వైపు దూసుకెళ్తుంది. ఇది రాడార్ల కంట పడకుండా ఉండేందుకు దోహదపడుతుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎయిర్‌ఫ్రేమ్ ఏరోడైనమిక్స్, అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునే థర్మల్ మేనేజ్‌మెంట్, స్క్రామ్‌జెట్ ఇంజిన్ పనితీరు వంటి కీలకమైన ప్రాథమిక పరీక్షలను డీఆర్‌డీఓ ఇప్పటికే విజయవంతంగా పూర్తి చేసింది. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయి పరీక్షలకు సన్నద్ధమవుతోంది. ఈ ప్రయోగం విజయవంతమైతే, హైపర్‌సోనిక్ టెక్నాలజీ కలిగిన అమెరికా, రష్యా, చైనా వంటి అగ్రరాజ్యాల సరసన భారత్ కూడా సగర్వంగా నిలుస్తుంది.

# డ్రగ్‌స్మగ్లర్లను ఉగ్రవాదులుగానే పరిగణిస్తామన్న యుఎస్

**న్యూయార్క్, అక్టోబరు 3:** మాదకద్రవ్యాల ముఠాలతో (డ్రగ్స్ కార్టెల్స్) తాము ఒక అంతర్జాతీయేతర సాయుధ సంఘర్షణలో ఉన్నామని అమెరికా ప్రకటించింది. ఈ మేరకు ట్రంప్ ప్రభుత్వం తమ దేశ కాంగ్రెస్‌కు అధికారికంగా తెలియజేసింది. డ్రగ్స్ ముఠాలను ఉగ్రవాద సంస్థలుగా పరిగణిస్తున్నామని, వాటిపై సైనిక చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం అమెరికాలోనూ, అంతర్జాతీయంగానూ తీవ్ర చర్చకు దారితీసింది. గత నెల కరీబియన్ సమీపంలోని అంతర్జాతీయ జలాల్లో అమెరికా సైనిక దళాలు మూడు పడవలను ముంచివేశాయి. వెనిజులా నుంచి వస్తున్నట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ పడవలపై జరిపిన దాడిలో 17 మంది మరణించారు. మరణించిన వారిని చట్టవిరుద్ధ పోరాట యోధులుగా అభివర్ణించిన అమెరికా, తమ చర్యలను ఆత్మరక్షణగా సమర్థించుకుంది. వైట్ హౌస్ విడుదల చేసిన ఒక మెమో ప్రకారం, ఈ డ్రగ్స్ ముఠాలు దేశ సరిహద్దులు దాటి పశ్చిమార్ధ గోళం అంతటా అమెరికాపై నిరంతర దాడులకు పాల్పడుతున్నాయని, అందుకే వీటిని ఉగ్రవాద సంస్థలుగా గుర్తించామని పేర్కొంది.

# సంక్షిప్తంగా..

## ఇటలీలో రోడ్డుప్రమాదం, ఇద్దరు భారతీయులు మృతి



**రోమ్, అక్టోబరు 3:** ఇటలీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. గ్రోసెటో పట్టణ సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారని, వారిలో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారని అధికారులు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సాను భూతిని తెలియజేస్తూ, అవసరమైన సహాయం అందిస్తున్నామని ఇటలీలోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. గురువారం ఆసియా పర్యాటకులతో వెళుతున్న తొమ్మిది సీట్ల మినీబస్సు, ఎదురుగా వస్తున్న ఒక వ్యాన్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, వారిలో ఇద్దరు భారతీయులు ఉన్నట్లు తెలిపారు.

**నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీ**
(భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ (శిక్షా మంత్రాలయ)
అధీనం క్రింద స్వతంత్ర సంస్థ)
ప్లాట్ నం.FA7, జోన్ P1, GT కర్నాల్ రోడ్, ఢిల్లీ-110036, ఇండియా
టెలి: +9111-33861000, 1001, 1005, / వెబ్‌సైట్: www.nitdelhi.ac.in

F.No: NITD/01/Admn/606/2025-26 తేది: 30.09.2025

ప్రకటన నం.: 08 / 2025

నాన్-టీచింగ్ స్థానాల యొక్క నియామకం

వివిధ నాన్-టీచింగ్ స్థానాలకు నియామకానికి అర్హులైన భారతీయ జాతీయుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి. విద్యార్హతలు, అనుభవం, అప్పర్ వయో పరిమితి, రిజర్వేషన్ నిబంధనలు, నియామకం యొక్క విధానం (ప్రత్యక్ష) మరియు భర్తీ చేయవలసిన ఖాళీల సంఖ్య వంటి ఉద్యోగాలను గురించిన సవివర సమాచారం ఇనిస్టిట్యూట్ వెబ్‌సైట్: **www.nitdelhi.ac.in** పై అందుబాటులో ఉంది.

ఆన్‌లైన్ దరఖాస్తు పోర్టల్ 01.10.2025 నుండి 22.10.2025 (23:55 గం॥) వరకు తెరిచి ఉంటుంది. ఈ డెడ్ లైన్ తర్వాత, దాఖలు చేసే లింక్ పని చేయదు.

సం/-
CBC 21275/12/0004/2526 (రిజిస్ట్రార్, NIT ఢిల్లీ)

# దుర్గామాత విగ్రహ నిమజ్జనంలో అపశ్రుతి

## ప్రమాదంలో 11 మంది దుర్మరణం

**భోపాల్; అక్టోబరు 3:** మధ్యప్రదేశ్‌లో దుర్గామాత విగ్రహ నిమజ్జన వేడుకల సందర్భంగా జరిగిన ఘోర ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో 8 మంది చిన్నారులతో సహా మొత్తం 11 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గల్లంతయ్యారు. పండుగ పూట జరిగిన ఈ దుర్ఘటనతో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఖండ్వా జిల్లాలోని పంధానా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జమ్లి గ్రామంలో అత్యంత దారుణమైన ప్రమాదం చోటుచేసుకుంది. అర్దా, జమ్లి గ్రామాలకు చెందిన సుమారు 25 మంది భక్తులు దుర్గా మాత విగ్రహంతో ట్రాక్టర్‌ట్రాలీలో నిమజ్జనం కోసం బయలుదేరారు. మార్గ మధ్యంలో ఓ ఇరుకైన కల్వర్టును దాటు తుండగా, అధిక బరువు కారణంగా ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనే ఉన్న చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 11 మృతదేహాలను వెలికితీయగా, వారిలో 8 మంది చిన్నారులే ఉండటం అందరినీ కలచివేసింది. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. చెరువులో మునిగిపోయిన ట్రాలీని బయటకు తీసేందుకు పొక్లెయిన్‌ను ఉపయోగించారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# రాహుల్ వ్యాఖ్యలు భారత్ ప్రజాస్వామ్యంపై దాడి వంటివే!

## తీవ్రస్థాయిలో విరుచుకుపడిన బిజెపి



**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విదేశీ పర్యటన మరోసారి రాజకీయ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. కొలంబియాలో ఆయన చేసిన వ్యాఖ్యలు భారత ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని, దేశ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నమని బిజెపి తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. అధికారం చేజిక్కించుకోలేకపోతున్నామన్న నైరాశ్యంతోనే రాహుల్ దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తింది. కొలంబియా పర్యటనలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ బ్రిటిషర్లు దేశభక్తుల ప్రాణాలు తీసినా, భారత స్వాతంత్ర్య సమరయోధులు హింసాత్మకంగా స్పందించలేదు అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యను బిజెపి తీవ్రంగా తప్పుపట్టింది. ఇలాంటి మాటలతో మంగళ్‌పాండే, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి విప్లవ వీరుల త్యాగాలను రాహుల్ అవమానించారని కమలం నేతలు మండిపడ్డారు. దేశం కోసం ప్రాణాలర్పించిన యోధులను కించపరచడం సరికాదని హితవు పలికారు. బిజెపి సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ఈ విషయంపై ఘాటుగా స్పందించారు. 'భారత్‌లో సంపూర్ణ ప్రజాస్వామ్యం ఉంది. అందుకే మీరు దేశమంతా తిరుగుతూ ప్రధాని మోడీపై తప్పుడు ఆరోపణలు చేయగలుగుతున్నారు. కానీ విదేశాలకు వెళ్లి ప్రజాస్వామ్యం లేదనడం సిగ్గుచేటు. దేశాన్ని అవమానిస్తే, ఇప్పుడున్న సీట్లు కూడా ప్రజలు గెలిపించరనే విషయాన్ని రాహుల్ గుర్తుంచుకోవాలి అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీకి అధికారం కావాలని, ఓట్లు రావడం లేదనే అక్కసుతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ బిజెపి శాఖ కూడా రాహుల్ వ్యాఖ్యలను ఖండించింది.

# యూట్యూబర్ ముసుగులో పాక్‌కు రహస్యాలు చేరవేత

## అదుపులోకి తీసుకున్న హర్యానా పోలీసులు



**చండీగఢ్, అక్టోబరు 3:** యూట్యూబర్ ముసుగులో దేశ రహస్యాలను శత్రుదేశానికి చేరవేస్తున్నాడనే సంచలన ఆరోపణలతో ఒక వ్యక్తిని హర్యానా పోలీసులు అరెస్ట్ చేశారు. పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐకి కీలక సమాచారం అందిస్తున్నాడనే పక్కా ఆధారాలతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. కొన్ని రోజుల క్రితం ఇదే తరహా ఆరోపణలతో మరో వ్యక్తిని అరెస్ట్ చేయగా, విచారణలో ఈ యూట్యూబర్ పేరు బయటకు రావడం కలకలం రేపుతోంది. హర్యానాలోని పల్వల్ జిల్లా, హథిన్ ప్రాంతంలోని కోట్ గ్రామానికి చెందిన వసీం అక్రమ్ అనే వ్యక్తి ఈ గూఢచర్యానికి పాల్పడ్డాడు. స్థానికంగా తన తండ్రికి ఆసుపత్రి నిర్వహణలో సాయం చేస్తూ, మేవాత్ ప్రాంత చరిత్ర, సంస్కృతిపై ఒక యూట్యూబ్ ఛానల్ నడుపుతున్నాడు. ఇదే కేసులో సెప్టెంబర్ 26న అరెస్టయిన తౌఫీక్ అనే మరో నిందితుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా సీఐఏ పోలీసులు వసీంను అరెస్ట్ చేశారు. 2021లో పాకిస్థాన్ వీసా కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు ఢిల్లీలోని పాక్ హై కమిషన్ సిబ్బందితో వసీంకు పరిచయం ఏర్పడినట్లు దర్యాప్తులో తేలింది. అప్పటి నుంచి డానిష్ అనే పాక్ అధికారితో వాట్సాప్, ఇతర ఇంటర్నెట్ కాలింగ్ యాప్‌ల ద్వారా నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. దాదాపు నాలుగేళ్లుగా ఐఎస్ఐ ఏజెంట్లతో టచ్‌లో ఉంటూ సున్నితమైన సమాచారాన్ని చేరవేసినట్లు పోలీసులు ఆరోపిస్తున్నారు. ఒక పర్యటనలో వారికి సిమ్ కార్డును కూడా అందించినట్లు తేలింది. వసీం ఫోన్‌ను తనిఖీ చేయగా, పాక్ అధికారులతో జరిపిన వాట్సాప్ చాటింగులు లభించాయి. డిలీట్ చేసిన కొన్ని మెసేజ్‌లను తిరిగి పొందేందుకు సైబర్ నిపుణులు ప్రయత్నిస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలను వసీం కుటుంబ సభ్యులు ఖండిస్తున్నారు. తమ కుమారుడు ఎప్పుడూ పాకిస్థాన్‌కు వెళ్లలేదని, కేవలం యూట్యూబ్ ఛానల్, ఆసుపత్రి పనులు మాత్రమే చూసుకుంటాడన్నారు.

**No. 15-02/2025-Restg.**
భారత ప్రభుత్వం
కమ్యూనికేషన్స్ యొక్క మంత్రిత్వ శాఖ
టెలికమ్యూనికేషన్ విభాగం
న్యూఢిల్లీ
తేది: 22.09.2025
ఉద్యోగ ఖాళీ సర్క్యులర్

టెలికాం వివాదాల పరిష్కారం మరియు అప్పెల్లేట్ ట్రిబ్యునల్ (TDSAT) లో ఛైర్‌పర్సన్ యొక్క ఉద్యోగానికి అర్హులు మరియు ఆసక్తి గల భారతీయ జాతీయుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

TDSAT, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా చట్టం 1997 క్రింద అప్పెల్లేట్ ట్రిబ్యునల్‌గా సదరు చట్టం క్రింద వివిధ అప్పీళ్లు, హియరింగ్ నిమిత్తం స్థాపించబడింది. టెలికాం సంబంధిత విషయాలకు ట్రిబ్యునల్ అదనంగా ప్రసారాలు, ఐటీ, విమానాశ్రయాల టారిఫ్, ఆధార్ విషయం వాటి సంబంధిత చట్టాల క్రింద కూడా ట్రిబ్యునల్ తన పరిధి వినియోగిస్తుంది. TDSAT హెడ్ క్వార్టర్ న్యూఢిల్లీలో ఉన్నది.

TDSAT కు, 14వ మార్చి 2026న ఛైర్‌ఫర్సన్ ఉద్యోగ ఖాళీ వస్తుంది. ఆ ఉద్యోగానికి విద్యార్హత మరియు ఇతర అర్హతా నిబంధనలు మరియు దరఖాస్తు ప్రో-ఫార్మా వివరాలు టెలికమ్యూనికేషన్స్ యొక్క విభాగం, పర్సనల్ & ట్రైనింగ్ యొక్క విభాగం మరియు TDSAT అనగా **https://dot.gov.in, https://dopt.gov.in/** మరియు **https://tdsat.gov.in** వెబ్‌సైట్‌పై అందుబాటులో ఉన్నాయి. నిర్దేశిత ప్రో-ఫార్మాలో, దరఖాస్తు **17వ నవంబర్, 2025 సా.05.30 గం.** వరకు చివరి తేదీగా పంపవచ్చును.

CBC 06201/11/0004/2526 సం/- అండర్ సెక్రటరీ భారత ప్రభుత్వం

04-10P10.qxd:04-10P10.qxd 1/1/02 6:11 AM Page 1



# వెస్టిండీస్ టెస్ట్‌లో.. భారత్ 286 రన్స్ ఆధిక్యం






## బౌలర్లపై విరుచుకుపడిన జురెల్, జడేజా

## ముగిసిన రెండో రోజు ఆట

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో భారత్ పట్టుబిగించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో రెండో రోజు శుక్రవారం ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో ఐదువికెట్ల నష్టానికి భారీగా 448 పరుగులు చేసింది. క్రీజులో రవీంద్రజడేజా (104), వాషింగ్టన్ సుందర్ (9)లు ఉన్నారు. భారత్ ప్రస్తుతం 286 పరుగుల ఆధిక్యంలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 162 పరుగులకే ఆలౌటైంది. ఓవర్ నైట్ స్కోరు 121/2తో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్, మరో 327 పరుగులు జోడించి 3 వికెట్లు మాత్రమే కోల్పోయింది. ఓవర్ నైట్ బ్యాటర్లు గిల్ (18), కేఎల్ రాహుల్ (53) లు రెండో రోజు విండీస్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. హాఫ్ సెంచరీ సాధించిన తరువాత గిల్ (50) రోస్టన్ ఛేజ్ బౌలింగ్‌లో జస్టిన్ గ్రేవ్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరుకున్నాడు. గిల్, రాహుల్ జోడీ 3వ వికెట్‌కు 98 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది.

తొలి రోజు హాఫ్ సెంచరీ చేసిన రాహుల్ రెండో రోజూ పరుగులు రాబట్టి శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అయితే లంచ్ తర్వాత తొలి ఓవర్‌లో ఔట్ అయ్యాడు. స్వల్ప వ్యవధిలో గిల్, రాహుల్ ఔటనప్పటికి వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా విండీస్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఇద్దరూ పోటాపోటీగా పరుగులు సాధించారు. ధ్రువ్ జురెల్ (125) సెంచరీ సాధించిన అనంతరం ఖరీ పియర్ బౌలింగ్‌లో షై హోప్ క్యాచ్ అందుకోవడంతో పెవిలియన్‌కు చేరుకున్నాడు. జడేజా, ధ్రువ్ జురెల్ జోడి 5వ వికెట్‌కు 206 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. జురెల్ ఔటైన కాసేపటికే జడేజా కూడా టెస్టుల్లో తన ఆరో సెంచరీని నమోదు చేశాడు. వాషింగ్టన్ సుందర్‌తో కలిసి మరో వికెట్ పడకుండా రెండో రోజును ముగించారు.



# వరల్డ్ వెయిట్ లిఫ్టింగ్‌లో మీరాబాయికి రజతం


**న్యూఢిల్లీ:** ప్రపంచ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఒలింపిక్ పతక విజేత, భారత వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను రజత పతకాన్ని సాధించింది. నార్వేలోని ఫోర్డ్‌లో శుక్రవారం జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా 48 కిలోల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ఈ రజతాన్ని గెలుచుకుంది. ఇది మార్క్యూ ఈవెంట్‌లో మూడవ పతకం. 2024 పారిస్ తర్వాత ఈ ఏడాది ఆగస్టులో జరిగిన కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 48 కిలోల స్వర్ణం గెలుచుకోవడం ద్వారా తిరిగి పోటీలోకి దిగిన మీరా మొత్తం 199 కిలోలు (84 కిలోల స్నాచ్ + 115 కిలోలు క్లీన్ అండ్ జెర్క్) ఎత్తింది. ఇక ఉత్తర కొరియాకు చెందిన రి సాంగ్ గమ్ మొత్తం 213 కిలోల (91 కిలోలు + 122 కిలోలు) ఎత్తి స్వర్ణం గెలుచుకుంది. క్లీన్ అండ్ జెర్క్‌తో పాటు మొత్తం మీద కొత్త ప్రపంచ రికార్డులను సృష్టించింది. థాయిలాండ్‌కు చెందిన థాన్యాథోన్ సుక్చారోయెన్ మొత్తం 198 కిలోల (88 కిలోల స్నాచ్ + 110 కిలోలు క్లీన్ జెర్క్) ఎత్తి కాంస్యం గెలుచుకుంది.

# మహిళల వన్డేలో.. చిత్తుగా ఓడిన పాకిస్థాన్

## 7 వికెట్లు తేడాతో బంగ్లా సూపర్ విక్టరీ



**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్ 2025లో పాకిస్తాన్ తమ తొలి మ్యాచ్‌లోనే ఘోర పరాజయాన్ని చవిచూసింది. బంగ్లా దేశ్ మహిళల జట్టు 7 వికెట్ల తేడాతో పాకి స్తాన్‌ను ఓడించి అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. బంగ్లా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పాక్‌ను 38.3 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌట్ చేశారు. బంగ్లాదేశ్ తరఫున 20 ఏళ్ల యువ పేసర్ మారుఫా అక్తర్ అద్భుతంగా రాణించింది. ఆమె తొలి ఓవర్లోనే ఓపెనర్ ఓమైమా సోహైల్, సిద్రా అమీన్‌ను డకౌట్ చేసి పాకిస్తాన్ పతనాన్ని ప్రారంభించింది. ఆ ఓవర్ ముగిసేసరికి పాకిస్తాన్ స్కోరు 2 పరుగులకే 2 వికెట్లుగా ఉంది. ఎడమచేతి స్పిన్నర్ నాహిదా అక్తర్ కూడా 19పరుగులిచ్చి రెండు వికెట్లు పడగొట్టి పాక్‌ను మరింత కష్టాల్లోకి నెట్టింది. బ్యాటింగ్‌లో ఎవరూ పెద్దగా రాణించకపోవడంతో రాణించకపోవడంతో పాకిస్తాన్ తక్కువ స్కోరుకే పరిమితమైంది. రమీన్ షమీమ్ (23) టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఇక 130 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని బంగ్లాదేశ్ కేవలం 31.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. రూబియా హేదర్ 77 బంతుల్లో 8 ఫోర్లతో నాటౌట్ 54 పరుగుల కీలక ఇన్నింగ్స్‌తో విజయంలో కీలకపాత్ర పోషించింది. ఆమె కెప్టెన్ నిగర్ సుల్తానా (23) తో కలిసి మూడో వికెట్‌కు 62 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి బంగ్లాను సునాయాసంగా గెలుపు తీరాలకు చేర్చింది. గత 2022 ప్రపంచ కప్‌లో కూడా పాకిస్థాన్, బంగ్లాదేశ్ చేతిలో ఓడిపోవడం గమనార్హం.




# ఐసిసిర్యాంకింగ్స్‌లో.. అభిషేక్ వరల్డ్ రికార్డు

## బ్యాటర్ల ర్యాంకింగ్‌లో అగ్రస్థానం

## టాప్ బౌలర్‌గా వరుణ్ చక్రవర్తి

**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌తో 7 మ్యాచ్‌లలో 314 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గెలుచుకున్న యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. తాజా ఐసీసీ పురుషుల టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్న అభిషేక్ ఏకంగా 931 రేటింగ్ పాయింట్లు సాధించాడు. ఇది టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యధిక రేటింగ్ పాయింట్లు. అభిషేక్ 2024లో టీ20 క్రికెట్‌లోకి అడుగుపెట్టినప్పటి నుండి కేవలం 15 నెలల్లోనే 849 పరుగులు చేసి సంచలనం కలిగించాడు. అతని స్ట్రైక్ రేట్ దాదాపు 200గా ఉంది. ఈ స్వల్ప కాలంలోనే అభిషేక్ రెండు సెంచరీలు కూడా నమోదు చేసుకున్నాడు. అభిషేక్ సాధించిన 931 పాయింట్లు, టీ20 క్రికెట్‌లో గతంలో ఇంగ్లండ్ బ్యాటర్ డేవిడ్ మలన్ 2020లో నెలకొల్పిన 919 పాయింట్ల రికార్డును బద్దలు కొట్టాయి. అంతేకాకుండా, గతంలో భారత నంబర్ వన్ బ్యాటర్లుగా ఉన్న సూర్యకుమార్ యాదవ్ (912 పాయింట్లు), విరాట్ కోహ్లీ (909 పాయింట్లు) రికార్డులను కూడా అభిషేక్ అధిగమించాడు. ప్రస్తుత ర్యాంకింగ్స్‌లో అభిషేక్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఫిల్ సాల్ట్ రెండో స్థానంలో ఉన్నాడు. ఆసియా కప్ ఫైనల్‌లో అద్భుతంగా రాణించిన తిలక్ వర్మ మూడో స్థానంలో నిలిచాడు. టోర్నమెంట్‌లో భారత్‌పై అద్భుతమైన సెంచరీ సాధించిన పథుమ్ నిస్సంక ఐదో స్థానానికి ఎగబాకాడు. ఇక టీ20 క్రికెట్‌లో వరుణ్ చక్రవర్తి టాప్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. అలాగే ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అనూహ్య మార్పు చోటు చేసుకుంది. ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్న హార్దిక్ పాండ్యా తన స్థానాన్ని కోల్పోయాడు. పాకిస్తాన్ ఆటగాడు సైమ్ అయూబ్ హార్దిక్ పాండ్యాను అధిగమించి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ టోర్నమెంట్‌లో సైమ్ అయూబ్ బౌలింగ్‌లో మంచి ప్రదర్శన కనబర్చినప్పటికీ, బ్యాటింగ్‌లో మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. ఏడు ఇన్నింగ్స్‌లలో నాలుగుసార్లు డకౌట్ అయి, కేవలం 37 పరుగులు మాత్రమే చేశాడు.








# వరల్డ్ పారా అథ్లెటిక్స్‌లో.. ధరమ్‌బీర్ రజతం, కౌశిక్ కాంస్యం

**న్యూఢిల్లీ:** ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ తన ఖాతాలో మరో రెండు పతకాలను జోడించింది. ధరంబీర్ నైన్, అతుల్ కౌశిక్ రజతం, కాంస్య పతకాలను దక్కించుకున్నారు. పారిస్ పారాలింపిక్స్ స్వర్ణ పతక విజేత ధరంబీర్ పురుషుల ఎఫ్51 క్లబ్ త్రోలో తృటిలో స్వర్ణ పతకాన్ని కోల్పోయి రజతం గెలుచుకున్నాడు. 36 ఏళ్ల అతను తన చివరి ప్రయత్నంలో 29.71 మీటర్లు నమోదు చేశాడు. సెర్బియాకు చెందిన అలెగ్జాండర్ రాడిసిక్ 30.36 మీటర్లతో అగ్రస్థానంలో నిలిచాడు. అలాగే పారాలింపిక్ పతక విజేత అయిన మరో భారతీయుడు ప్రణవ్ సూర్మా 28.19 మీటర్లు ఎగిరి ఐదవ స్థానంలో నిలిచాడు. పురుషుల డిస్కస్ త్రో ఎఫ్57లో, అతుల్ కౌశిక్ 45.61 మీటర్ల ప్రయత్నంతో కాంస్యం సాధించాడు. దానితో, యోగేష్ కథునియా తర్వాత ఈ విభాగంలో ప్రపంచ పతకం గెలుచుకున్న రెండవ భారతీయుడిగా నిలిచాడు. లిబియాకు చెందిన మహమూద్ రజాబ్ 46.73 మీటర్లతో గెలుచుకోగా, క్యూబాకు చెందిన గిల్లెర్మో వరోనా గొంజాలెజ్ 46.21 మీటర్లతో రెండవ స్థానంలో నిలిచాడు. మిగతా చోట్ల, భారత్ పతకాలను తృటిలో కోల్పోయింది. పురుషుల 400 మీటర్ల టీ47 ఫైనల్‌లో దిలీప్ గవిట్ సగం వరకు ఆధిక్యంలో నిలిచి, చివరి దశలో నాల్గవ స్థానానికి పడిపోయాడు. పురుషుల డిస్కస్ ఎఫ్37లో 19 ఏళ్ల హానీ తన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ల అరంగేట్రంలో 51.22 మీటర్లతో పోడియం వెలుపల నాల్గవ స్థానంలో నిలిచాడు.




# ఇకపై అదేరోజు బ్యాంకుల్లో చెక్కుల క్లియరెన్సులు

**ముంబయి,అక్టోబరు 3:** బ్యాంకు కస్టమర్లకు ఇది శుభవార్త. చెక్కుల క్లియరెన్స్ కోసం ఇకపై రోజుల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేదు. రిజర్వ్ బ్యాంకు తీసుకొచ్చిన కొత్త నిబంధనల ప్రకారం, ఈనెల 4 నుంచి 'అదే రోజు చెక్ క్లియరెన్స్' విధానం అమల్లోకి రానుంది. దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకులైన హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ సహా పలు బ్యాంకులు ఈ కొత్త విధానాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించాయి. ఈ నూతన విధానం వల్ల, కస్టమర్లు తమ ఖాతాలో జమ చేసిన చెక్కులు కేవలం కొన్ని గంటల్లోనే క్లియర్ అవుతాయి. చెల్లింపుల ప్రక్రియను మరింత వేగంగా, సురక్షితంగా మార్చేందుకు ఆర్‌బీఐ ఈ మార్పులు తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో, చెక్కులు బౌన్స్ కాకుండా ఉండేందుకు ఖాతాదారులు తమ అకౌంట్లలో సరిపడా నగదు నిల్వలు ఉంచుకోవాలని బ్యాంకులు సూచిస్తున్నాయి. అలాగే చెక్కులపై వివరాలను తప్పులు లేకుండా స్పష్టంగా నింపాలని కోరుతున్నాయి. చెక్కుల భద్రతను పెంచేందుకు 'పాజిటివ్ పే సిస్టమ్'ను తప్పనిసరిగా ఉపయోగించాలని బ్యాంకులు స్పష్టం చేశాయి. దీని ప్రకారం, రూ.50,000 కంటే ఎక్కువ విలువైన చెక్కులను బ్యాంకులో జమ చేయడానికి కనీసం 24 గంటల ముందు ఖాతాదారులు కొన్ని కీలక వివరాలను బ్యాంకుకు అందించాలి. అకౌంట్ నంబర్, చెక్ నంబర్, తేదీ, చెక్ మొత్తం, లబ్ధిదారుడి పేరు వంటి వివరాలను బ్యాంకుకు తెలియజేయాలి. ఈ వివరాలను రీజనల్ ఆఫీసులకు కేటాయించిన ఈమెయిల్ ఐడీలకు పంపించాల్సి ఉంటుంది. బ్యాంకులో చెక్కును సమర్పించినప్పుడు, ముందుగా అందించిన వివరాలతో సరిపోల్చి చూస్తారు. అన్నీ సక్రమంగా ఉంటేనే చెక్కును క్లియర్ చేస్తారు. వివరాలు సరిపోలకపోతే ఆ చెక్కును తిరస్కరిస్తారు. రూ.5 లక్షలు దాటిన చెక్కులకు పాజిటివ్ పే విధానం తప్పనిసరి అని ఆర్‌బీఐ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం చెక్కుల క్లియరెన్స్ కోసం బ్యాంకులు చెక్ ట్రంకేషన్ సిస్టమ్ (సీటీఎస్)ను వాడుతున్నాయి. దీనివల్ల ఏటీఎం లేదా డ్రాప్ బాక్సుల్లో వేసిన చెక్కులు క్లియర్ కావడానికి కనీసం రెండు రోజులు పడుతోంది. కొత్త విధానంతో ఈ జాప్యం పూర్తిగా తొలగిపోనుంది.

# ఆవిష్కరణల రంగంలో గ్లోబల్ లీడర్ 'భారత్'

## మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్

**సియాటెల్, అక్టోబరు 3:** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, బిలియనీర్లలో ఒకరైన బిల్ గేట్స్ భారత్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ఆవిష్కరణల రంగంలో భారత్ ఒక ప్రపంచ స్థాయి నాయకుడిగా నిలుస్తోందని, అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలకు మార్గదర్శకంగా ఉందని ఆయన కొనియాడారు. భారత పరిష్కారాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను మెరుగుపరిచే శక్తిని కలిగి ఉన్నాయన్నారు. అమెరికాలోని సియాటిల్‌లో భారత కాన్సులేట్ జనరల్, బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ సంయుక్తంగా మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బిల్ గేట్స్ మాట్లాడుతూ. 'ఈ రోజు భారత్ ఆవిష్కరణల్లో గ్లోబల్ లీడర్‌గా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను కాపాడి, మెరుగుపరిచే పరిష్కారాలను అందిస్తోంది. వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో భారత్‌తో మా భాగస్వామ్యం కొనసాగుతుందని ఆశిస్తు న్నాం" అని తెలిపారు. గాంధీజీ ఆశ యాలైన సమా నత్వం, గౌరవం తమ ఫౌండేషన్ పనికి పునాది వంటివని గేట్స్ ... న్నారు. ఈ వేడుకల్లో భారతీయ సంస్కృతి, కళలు, సంప్రదాయ వంట కాలను ప్రదర్శిం చా రు. వాషిం గ్టన్, సియా టిల్ నగర ప్రభు త్వాల నుంచి సీనియర్ నాయకులు కూడా ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో ప్రస్తుత ప్రపంచంలో గాంధీ విలువల ప్రాముఖ్యత అనే అంశంపై యూఎస్ గ్లోబల్ సెక్యూరిటీ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు జొనాథన్ గ్రానోఫ్ ప్రసంగం చేశారు. బెల్వ్యూ పబ్లిక్ లైబ్రరీ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి, సియాటిల్ సెంటర్‌లోని



గాంధీ విగ్రహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. వాషింగ్టన్ స్టేట్ సెనేటర్ వందనా స్లాటర్ పుష్పాంజలి ఘటించారు. సియాటిల్, బెల్వ్యూ నగరాల్లో జరిగిన కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భారతఅమెరికన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు గాంధీజీకి ఇష్టమైన భజన గీతాలను ఆలపించినట్లు భారత కాన్సులేట్ కార్యాలయం వెల్లడించింది.

# బయటి సవాళ్లు తట్టుకునే సత్తా భారత్‌కే ఉంది..

## ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** ప్రపంచ ఆర్థికవ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇలాంటి తరుణంలో బయటి నుంచి ఆకస్మికంగా తగిలే షాక్‌లను తట్టుకోవడంతో భారత్ సామర్థ్యం బలంగా ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన కౌటిల్య ఎకనామిక్ కాన్క్లేవ్2025లో ఆమె పాల్గొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ సంఘర్షణలు




తీవ్రమవుతున్నాయని, ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తంచేశారు. ఇవి భారత్‌కు కూడా దెబ్బేనని, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం భారత్‌కు ఉందని అన్నారు. దేశ ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోందని నిర్మలాసీతారామన్ చెప్పారు. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరగ రాస్తున్నాయని అన్నారు. గతంలో బలంగా ఉన్న సంబంధాలు ఇప్పుడు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయని చెప్పారు. అయితే భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందని చెప్పారు.

# మ్యూచువల్‌ఫండ్స్‌లో కొత్తగా 12 ఫండ్స్..

**ముంబయి, అక్టోబరు 3:** ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో మరో 12 కొత్త ఫండ్స్ అందుబాటులోకి వస్తున్నాయి. వాటితో పాటుగా 3 స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (ఎస్ఎఫ్ఐ)లు సైతం ఉన్నాయి. ఇప్పటికే కొన్ని ఫండ్స్ కొనుగోళ్లు మొదలయ్యాయి. తమ కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ఉన్న గ్యాప్స్ పూరించేందుకు కొత్త స్కీమ్స్ లాంచ్ చేస్తున్నట్లు మ్యూచువల్ ఫండ్ కంపెనీలు ప్రకటించాయి. న్యూ ఫండ్ ఆఫర్ ద్వారా మార్కెట్లకు కొత్త తరం ఫండ్స్ తీసుకొస్తున్నట్లు పేర్కొన్నాయి. ఎస్ఎఫ్ఐ స్కీమ్స్ క్యాసిఫ్ హైబ్రిడ్ లాంగ్ షార్ట్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఇప్పటికే మొదలైంది. ఈనెల 9వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఇక అల్టివా హైబ్రిడ్ లాంగ్ షార్ట్ ఫండ్, మ్యాగ్నమ్ హైబ్రిడ్ లాంగ్ షార్ట్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల15వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఈటీఎఫ్ స్కీమ్స్ కోటక్ నిఫ్టీ 200 మూమెంటమ్ 30 ఈటీఎఫ్, డీఎస్‌పీ నిఫ్టీ 500 ఫ్లెక్సీ క్యాప్ క్వాలిటీ 30 ఈటీఎఫ్ స్కీమ్స్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 6వ తేదీతో ముగుస్తోంది. జిరోధా నిఫ్టీ 50 ఈటీఎఫ్ సబ్‌స్క్రిప్షన్ 10వ తేదీతో ముగుస్తుంది. వాటితో పాటుగా జియో బ్లాక్ రాక్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్, ద వెల్త్ కంపెనీ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్స్ వరుసగా ఈనెలలోనే 7వ తేదీ, 8వ తేదీల్లో ముగుస్తున్నాయి. సెక్టోరల్ ఫండ్ కేటగిరీలో మోతీలాల్ ఓస్వాల్ కన్సంప్షన్ ఫండ్, ఇన్వెస్కో ఇండియా కన్సంప్షన్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల15, 17వ తేదీల్లో ముగుస్తున్నాయి. ద



వెల్త్ కంపెనీ ఎథికల్ ఫండ్, ఐసీఐసీఐ ప్రూ కాంగ్లమరేట్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 9, 17 తేదీల్లో ముగుస్తున్నాయి. ద వెల్త్ కంపెనీ ఆర్బిట్రేజ్ ఫండ్, ద వెల్త్ కంపెనీ లిక్విడ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 8వ తేదీన ముగుస్తుంది. జిరోధా నిఫ్టీ 50 ఇండెక్స్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 10వ తేదీతో ముగుస్తుంది. ఈ ఫండ్ హౌస్ అందిస్తోన్న ఏకైక డైరెక్ట్ ప్లాన్ ఇదే. మ్యూచువల్ ఫండ్స్‌లోనూ హైరిస్క్ ఉంటుంది.

# వాణిజ్యం

## యూరోప్, ఆఫ్రికా దేశాలకు భారత్ చమురు ఎగుమతులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమ తులను వేగవంతం చేసింది. రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో కొరత ఏర్పడింది. ఈ కొరతను భర్తీ చేయడానికి భారత్ ఎగుమతులను ముమ్మరం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, టర్కీ, యూఏఈ, ఇంకా పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతులు చేస్తున్నాయి. రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఈ దేశాలు ఆధారపడ్డాయని చెబుతున్నారు. అయితే, చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువగా దృష్టి సారించింది. సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను రష్యా తగ్గించిందని కెప్లర్ నివేదిక వెల్లడించింది. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గణనీయంగా పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఈ సంఖ్య కేవలం 40 వేల బ్యారెళ్లుగా మాత్రమే ఉంది. టర్కీకి అంతకుముందు నెలతో పోలిస్తే 20 వేల



బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు ఎగుమతులు పెరిగాయి. గత ఏడాది మన దేశం నుంచి టర్కీకి చమురు ఎగుమతులు జరగలేదు. ప్రస్తుతం బ్రెజిల్, టర్కీ దేశాలకు రిలయన్స్ ఇండస్ట్రీస్ చమురును ఎగుమతి చేస్తోంది. యూఏఈకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్ల ఇంధనం కొనుగోలు చేసిన యూఏఈ, సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు పెంచింది. భారత్ నుండి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు సెప్టెంబర్ నెలలో 14 శాతం వృద్ధిని నమోదు చేశాయి.

# 500 బిలియన్ డాలర్లతో మస్క్ టాప్ బిలియనీర్

**న్యూయార్క్, అక్టోబరు 3:** టెస్లా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) ఎలాన్ మస్క్ చరిత్ర సృష్టించారు. ప్రపంచంలో 500 బిలియన్ డాలర్ల నికర సంపద కలిగిన మొదటి వ్యక్తిగా నిలిచారు. టెస్లా షేర్లలో పెరుగుదల, ఇతర టెక్ కంపెనీల విలువల పెరుగుతున్న వేగంగా కారణంగా ఆయన రికార్డు సాధించారు. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా ప్రకారం మస్క్ సంపద 500.1 బిలియన్లకు చేరింది. మస్క్ సంపదలో ఎక్కువ భాగం టెస్లాదే. సెప్టెంబర్ 15 నాటికి టెస్లా షేర్లలో 12.4 శాతానికి పైగా వాటా మస్క్‌కి ఉన్నది. ఈ సంవత్సరం ఇప్పటివరకు టెస్లా షేర్లు 14 శాతానికిపైగా పెరిగాయి. బుధవారం మరో 3.3 శాతం పెరగడంతో ఒకేరోజు మస్క్ సంపదకు 6 బిలియన్లకుపైగా వృద్ధి చెందింది. వాస్తవానికి ఈ ఏడాది ప్రారంభంలో టెస్లా షేర్లు దారుణంగా పడిపో యాయి. కానీ, ప్రస్తుతం పుంజుకుంటున్నాయి. మస్క్ వ్యాపారంపై మళ్లీ దృష్టి పెట్టడం ప్రారంభించడంతో పెట్టుబడిదారుల విశ్వాసం మరింత పెరిగింది. టెస్లా డైరెక్టర్ల బోర్డు చైర్మన్ రాబిన్ డెన్‌హోమ్ గత



నెలలో మస్క్ ఇప్పుడు కంపెనీ వ్యవహారాల్లో చురుగ్గా ఉన్నట్లు తెలిపారు. కొన్ని నెలలు వైట్ హౌస్ సంబంధిత పనుల్లో బిజీగా గడిపిన విషయం తెలిసిందే. మస్క్ దాదాపు బిలియన్ డాలర్ల విలువైన టెస్లా షేర్లను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించాడు. ఇది టెస్లా భవిష్యత్తుపై బలమైన విశ్వాసాన్ని చూపించింది. కంపెనీ సాంప్రదాయ కార్ల తయారీదారుని దాటి ముందుకు సాగడానికి ఏఐ, రోబోటిక్స్ ప్రపంచంలో ప్రధాన శక్తిగా మారడానికి కృషి చేస్తోంది. ఫోర్బ్స్ లెక్కల ప్రకారం రెండో బిలియనీర్‌గా ఒరాకిల్ కోఫౌండర్ లార్రీ ఎలిసన్ నిలిచారు. ఆయన నికర విలువ 351.5 బిలియన్ డాలర్లు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



# డా.ఎంవివిఎస్ మూర్తికి ఎంపి శ్రీభరత్ నివాళి



విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (గీతం విద్యాలయాన్ని స్థాపించడానికి స్వర్గీయ ఎంవివిఎస్ మూర్తికి మహాత్మాగాంధీ స్ఫూర్తి అని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి వర్ధంతి కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎమ్ శ్రీభరత్ పాల్గొని ఘన నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 10వ పేజీలో

# వర్షం.. గాలి..



విరిగిన చెట్లు..
ఒరిగిన స్తంభాలు! ఈదురుగాలులు, భారీ వానతో భారీ నష్టం -'హుద్ హుద్' లా విరుచుకుపడిన వర్షం, గాలి -అత్యవసర సేవలు చేపట్టిన జీవీఎంసీ, ఈపీడీసీఎల్







10లో

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

## అనకాపల్లి జిల్లా, చోడవరంలో పీఏసీఎస్ అధ్యక్షులకు ఒక్కరోజు శిక్షణ శిబిరం





10లో

# ఫుల్‌గా తాగేశారు..తినేశారు..!





**మద్యం, మాంసం అమ్మకాల్లో దసరా మార్క్ -విశాఖలో ఒక్క రోజే రూ.15 కోట్ల మద్యం అమ్మకాలు -దసరా రోజే గాంధీ జయంతితో మద్యం, మాంసం దుకాణాల బంద్ -ముందు రోజు వైన్‌షాపుల వద్దపోటెత్తిన మద్యం ప్రియులు - కిక్కిరిసిపోయిన మాంసం షాపులు**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పండుగ ఏదైనా.. మద్యం, ముక్క ఉంటే ఆ కిక్కే వేరు.. అది లేకుంటే మందుబాబులకు నిస్తేజమే. ఈసారి విజయదశమి, గాంధీ జయంతి ఒకేరోజు అనగా గురువారం వచ్చింది.. దీంతో ప్రభుత్వం గురువారం రాష్ట్రంలో జంతు బలులు, మద్యం విక్రయాలపై నిషేధం విధించింది. ఈ ఉత్వర్వు మందు బాబులకు షాకిచ్చింది. దీంతో వారు ముందు జాగ్రత్త పడ్డారు.ముందు రోజే వారంతా మద్యం షాపులకు క్యూ కట్టారు. విచ్చలవిడిగా కావాల్సినంత మద్యాన్ని కొనుగోలు చేసుకుని నిల్వ పెట్టుకున్నారు. విశాఖ జిల్లాలో సాధారణ రోజుల్లో ఎక్సైజ్ శాఖకు రోజుకు సగటున రూ.10 కోట్ల ఆదాయం వస్తుండగా.. విజయ దశమి కంటే ముందు రోజు మద్యం విక్ర యాలు భారీగా పెరిగాయి. సుమారుగా ఒక్కరోజు లో రూ.15 కోట్ల విక్రయాలు జరిగినట్లు ఆబ్కారీ శాఖ సూపరింటెండెంట్ ప్రభాతవార్తకు తెలిపారు.. ఇకపోతే దసరా తర్వాత అనగా

## వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో...

# నివాస స్థలాలు విక్రయ ప్రక్రియ ప్రారంభం

**కాపులుప్పాడలో అన్ని సదుపాయలతో లే అవుట్లు అభివృద్ధి చేసినట్లు మెట్రోపాలిటన్ కమిషనర్ కే.ఎస్.విశ్వనాథన్ వెల్లడి**

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

నగరంలోని కాపులుప్పాడ సమీపంలో అన్ని మౌలిక వసతులు, సదుపాయాలతో నూతనంగా అభివృద్ధి చేసిన లేఅవుట్‌లో నివాస స్థలాలు విక్రయ ప్రక్రియ ప్రారంభమైనదని వీ ఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కే ఎస్ విశ్వనాథన్ తెలిపారు. ఈ లేఅవుట్ ఐటీ హిల్స్‌కు దగ్గరగా ఉండడం అదేవిధంగా ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డేటా సెంటర్లకు సమీపాన ఉండడం అదనపు ఆకర్షణగా నిలుస్తుందన్నారు. ఈ లేఅవుట్ లోని స్థలాల విక్రయం, కేటాయింపు కేవలం ఆక్షన్ ప్రక్రియ ద్వారా మాత్రమే జరుగుతుందని వివరించారు. ప్రకటించిన అప్సెట్ ధర నుంచి ఆక్షన్ ప్రారంభమగునని, ఆక్షన్ లేకుండా స్థలాల కేటాయింపు ఉండదని, దీనిని కొనుగోలుదారులు గమనించవలసిందిగా అయన కోరారు.

# ప్రతిష్టాకరమైన ప్రాజెక్టులను అడ్డుకునేందుకు వైఎస్సార్సీపీ కుట్ర!



**వైఎస్సార్సీపీ హయాంలో జాడ లేని అభివృద్ధి -15 నెలల్లో రూ. 12 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిన కూటమి : భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

అధికారంలో ఉన్న ఐదేళ్లు అభివృద్ధి జాడ లేకుండా ఆంధ్రప్రదేశ్ ను అధమ స్థానానికి దిగజార్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. అధికారం కోల్పోయిన తర్వాత కూడా రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతూ సైకో యిజాన్ని ప్రదర్శిస్తోందని భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 15 నెలల్లో రూ.12 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిపరంగా అగ్రస్థానంలో నిలపడాన్ని జీర్ణించుకోలేక ప్రతిష్టాకరమైన ప్రాజెక్టుల ను అడ్డుకునే కుట్రలు చేస్తోందన్నారు. పెట్టుబడుల ఆకర్షణలో భాగం గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సింగపూర్ పర్యటనకు వెళ్లినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టు బడులు పెట్టవద్దంటూ మురళీకృష్ణ అనే వ్యక్తి ద్వారా సింగపూర్ ప్రభుత్వానికి ఈ మెయిల్స్ పంపారన్నారు. విశాఖలో టీసీఎస్ సంస్థ కు ఎకరా 99 పైసలకే ఇచ్చారని వైసీపీ బినామీలతో హై కోర్టులో కేసు వేయించి.. న్యాయమూర్తితో మొట్టికాయలు తిన్నారన్నారు. టీసీఎస్ భవనాలు పూర్తయ్యాయని. త్వరలోనే ప్రారంభం కానున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి వల్ల విశాఖకు వచ్చిన ఆసియాలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ కు ఇప్పుడు మోకాళ్లు అడ్డుపెట్టే ప్రయత్నాలు మొదలుపెట్టారన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా కీలక పదవిలో ఉన్న ఐ.ఎ.ఎస్. ఒకరు ఆనందపురం, భీమిలి, పద్మనాభం, పెందుర్తి పరిసర ప్రాంతాల్లో 300 ఎకరాలకు పైగా డి.పట్టా భూములకు అడ్వాన్సులు ఇచ్చి భారీ కుంభకోణానికి తెర తీశారని వివరించారు. రైతుల నుంచి 200 ఎకరాల భూసేకరణ పూర్తి కావచ్చిన సమయంలో సదరు ఐ.ఎ.ఎస్. కు బినామీగా ఉన్న వ్యక్తి రైతులకు తెలీకుండా

# అమ్మవారిని దర్శించుకున్న మూడు జిల్లాల కలెక్టర్లు



## ప్రత్యేక పూజలు జరిపిన విశాఖ, అల్లూరి, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు

అనకాపల్లి, అక్టోబర్ 3, ప్రభాత వార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలసిన శ్రీ నూకాం బిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహో త్సవాలు విజయదశమి సందర్భంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ ఆలయాన్ని దర్శించారు. ఆలయ సహాయ కమిషనర్ కేఎల్. సుధారాణి, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగ శ్రీను కలెక్టర్లకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అధికారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శమీ వృక్ష పూజలో పాల్గొన్నారు. అమ్మవారిని ఒకేసారి ముగ్గురు కలెక్టర్లు దర్శించుకోవడం ఇదే ప్రథమం. శుక్రవారం ఆలయ మండపంలో పూర్ణాహుతి, అవబృథస్నానంతో నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిశాయి.

# వీఎంఆర్డీఏలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఘన నివాళి



విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జన్మదినం సందర్భంగా వారి చిత్రపటాలకు వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ పుష్ప మాలాకృతం చేసి నివాళులర్పించారు. మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ మాట్లాడుతూ, అహింసా మార్గంలో భారతావనికి స్వాతంత్ర సిద్ధించేలా చేసిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కొని యాడారు. పొట్టివాడినైనా తాను చాలా గట్టివాడిన ని పాకిస్తాన్‌పై యుద్ధ విజయం తరువాత ప్రపం చానికి చాటి చెప్పిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, పాకిస్తాన్‌తో యుద్ధం వస్తే విజయవంతంగా ఎదుర్కొని శత్రుమూకలని లాహోర్ దాకా తరిమి కొట్టారని తద్వారా ఈ రెంటివల్ల దేశానికి జై జవాన్, జై కిసాన్ అన్నది శాశ్వత నినాదంగా బహుళ ప్రాచుర్యం పొందిందన్నారు. జాయింట్ కమిషనర్ రమేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రింగ్ రోడ్డు భూదాతలకు పట్టాలు అందజేత

## ప్రజా ప్రయోజనాల కోసం త్యాగం అభినందనీయం: స్పీకర్ అయ్యన్నపాత్రుడు



(ప్రభాతవార్త-నర్సీపట్నం)

పట్టణ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం స్వచ్ఛందంగా తమ భూములను అందించిన జోగునాథునిపాలెం గ్రామానికి చెందిన 25 మందికి రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యామ్నాయ భూమి పట్టాలను పంపిణీ చేశారు. శుక్రవారం నర్సీపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ప్రజా ప్రయోజనాల కోసం, ప్రాంత అభివృద్ధిని కాంక్షించి స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన గ్రామస్థుల త్యాగం ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. వారి సహకారం వల్ల నర్సీపట్నం రింగ్ రోడ్డు ప్రాజెక్టు పనులు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఈ 10వ పేజీలో

# మెగా డీఎస్సీ-25 కోసం మంత్రి లోకేష్ ఎంతో కష్టపడ్డారు : హోం మంత్రి అనిత

## ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించిన హోంమంత్రి





(నక్కపల్లి, ప్రభాతవార్త)

మెగా డీఎస్సీ-25 రావడానికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కష్టపడ్డారని ఈరోజు వేలాదిమంది కష్ట పడిన డీఎస్సీ ఎంపిక కాబడిన కుటుంబాల్లో ఆనందం చూస్తున్నామం టే దానికి మంత్రి లోకేష్ చేసిన కృషి చేశారని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నా రు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన 147 మంది ఉపాధ్యాయులకు గాను మండలంలోని వేంపాడు టోల్ ప్లాజా సమీపంలోని భారతి కన్వెన్షన్ హాల్‌లో గురువారం హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఎవరు ఊహించని విధంగా వారిని ఘనంగా సత్కరించారు. ముందుగా భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసికార్యక్రమాన్ని మంత్రి అనిత ప్రారంభించారు. పాయకరావుపేట నియోజకవర్గం స్థాయిలో ఎంపికైన ఉపాధ్యాయులకు నూతన వస్త్రాలు, 10వ పేజీలో

# కరుడుకట్టిన అంతర్రాష్ట్ర బవేరియా గ్యాంగ్ సభ్యుడు అరెస్టు

### 9 స్నాచింగ్ కేసులు, రెండు బైకు దొంగతనాలు ఛేదించిన విశాఖ సిటీ పోలీసులు - మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన క్రైమ్ డిసిపి లతా మాధురి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలోని పలు ప్రాంతాల్లో వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడిన కరుడుగట్టిన అంతర్రాష్ట్ర బవేరియా గ్యాంగ్ ముఠా సభ్యుడిని విశాఖ క్రైమ్ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేసి అతని ద్వారా 9 స్నాచింగ్ కేసులు, రెండు బైకు దొంగతనాల కేసులను ఛేదించారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం సిటీ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ డీసీపీ లతా మాధురి వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ధర్మేంద్ర కుమార్ (34) అలియాస్ కుమార్ పై దేశవ్యాప్తంగా 24 కేసులు జమ్మూ కాశ్మీర్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఒడిశా తదితర ప్రాంతాల్లో ఉన్నాయి. ధర్మేంద్ర కుమార్ తన గ్యాంగ్ లోని సూరజ్, కపిల్, హజారే సింగ్ తో కలిసి విశాఖ నగరానికి చేరుకున్నాడు. ఇందులో భాగంగా గత నెల 17న చోరీ చేసిన రెండు బైకులతో నగరంలో వరుస చైన్ స్నాచింగ్ లకు పాల్పడ్డారు. అనంతరం బైకులను వదిలేసి దువ్వాడ రైల్వే స్టేషన్ లో ఢిల్లీ రైలు ఎక్కి వెళ్ళిపోయారు. దీంతో వెస్ట్ ఇన్స్పెక్టర్ మీసాల చంద్ర మౌళి, కంచరపాలెం సబ్ ఇన్స్పెక్టర్ షైక్ అబ్దుల్ మారూఫ్ ప్రత్యేక బృందంగా ఏర్పడి ట్రాప్ వేసి ప్రధాన నిందితుడు ధర్మేంద్రతో ఫోన్‌లో స్నేహం చేసినట్టుగా నటించి అతనిని విశాఖకు రప్పించి అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. ఇతను నుండి రూ.70 వేలు నగదు, బైకు క్రైమ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన సీఐ చంద్రమౌళి, ఎస్సై మారుఫ్, క్రైమ్ సిబ్బందిని ఈ సందర్భంగా డిసిపి అభినందించారు. మిగతా గ్యాంగ్ సబ్యుల సమాచారం సేకరించి పట్టుకుంటామని డీసీపీ లతా మాధురి తెలిపారు. ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, సీఐ చంద్రబాబు, ఎస్ఐ మారుఫ్, క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజలకు పోలీసుల సూచనలు

మీరు విలువైన ఆభరణాలు విలువైన వస్తువులు మహిళలు మెడలో ధరించుకొని వేలుచున్నప్పుడు చున్నీ కానీ సారి పళ్ళు గాని ఆ వస్తువులు కనిపించకుండా కప్పుకుని భద్రంగా వెళ్లవలెను. పరిచయం లేని వ్యక్తులు అనుమానస్పద వ్యక్తులు పోలీసులను అని చెప్పి నమ్మించే వ్యక్తులు, ఎవరైనా వస్తువులు తీసి భద్రపరిచి ఇస్తామని చెప్పినట్లయితే అటువంటివారిని నమ్మరాదు. పరిచయం లేని వ్యక్తులను ఇంట్లోకి రానివ్వరాదు, ఎవరైనా బంగారం మెరుగు పెడతాము డెలివరీ బాయ్స్ గాని, ప్యాకేజ్ బాయ్స్ కానీ వచ్చినట్లయితే వారి ఐడెంటిటీ చూసి వారిని బయటనే ఉంచవలెను, వారిని లోనికి రానివ్వరాదు. మీ యొక్క వస్తువులు భద్రపరచుకోవడం మీ యొక్క వస్తువులను బద్రపర్చుకోవడం ముక్యంగా మీ యొక్క కర్తవ్యం, దానిని ముందుగా బద్రపర్చుకోవాలని పొలిసు వారి విజ్ఞప్తి. లేనిచొ ఇలాంటి రాత్రి పూట దొంగతనాలు జరిగే అవకాశం వుంటుంది. ఎవరైనా ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నా, లేదా ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించినా, వెంటనే పోలీసుల సమాచార కేంద్రం 112 కి కాల్ చేయండి. మీరు కాల్ చేసిన వెంటనే, మా పోలీస్ సిబ్బంది తక్షణమే మీ వద్దకు చేరుకుని, మీను ప్రమాదం నుంచి రక్షించే అవకాశం ఉంటుంది. విశాఖపట్నంలోని ప్రతి పౌరుడు ఈ సేవను తప్పక వినియోగించుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## జుత్తాడలో జిల్లా మలేరియా అధికారి ఆకస్మిక తనిఖీ

చోడవరం, అక్టోబర్ 3, ప్రభాతవార్త



జిల్లాలో జరుగుతున్న ఎడిస్ లార్వా సర్వే నిర్వహణ తీరు గురించి శుక్రవారం చోడవరం మండలం జుత్తాడ గ్రామంలో జిల్లా మలేరియా అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు గురించి, దోమల నివారణకు మరింత జాగ్రత్తగా పని చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో పర్యటించి సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలతో సమావేశం అయ్యి వారికి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులు గురించి అవి ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంఒ దొరగారితో పాటు ఏఎంఒ సత్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి ఎస్వి రమణ, ఎంపీహెచ్ఈఓ రవి కుమార్, హెచ్ఈ సింహాచలం, త్రిమూర్తులు హెల్త్ అసిస్టెంట్ నాని, ఏఎన్ఎమ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో వైభంగా ముగిసిన దుర్గానవరాత్రులు

పద్మనాభం,అక్టోబరు 3,ప్రభాతవార్త



మండలంలో గెద్దపేట గ్రామంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో దుర్గానవ రాత్రుల వేడుకలు గురువారంతో వైభవంగా ముగిసాయి. విజయదశమి సందర్భంగా గ్రామంలో మహిళలు కలశాలతో వర్షం సైతం భక్తి శ్రద్ధలతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే మద్దిగ్రామంలో ఉన్న సాగరదుర్గ ఆలయంలో కూడా నవరాత్రుల వేడుకలు ఘనంగా ముగిసాయి. ఆలయ ధర్మకర్త బుగత సత్యనారాయణ ఆధ్వర్యంలో పదిరోజుల పాటు అమ్మవారికి విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. అలాగే మద్దిగ్రామం, పద్మనాభం గ్రామాలలో దుర్గాదేవి అనుపోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

## పంచాయితీలలో గ్రామ సభలు నిర్వాహణ

పద్మనాభం, అక్టోబర్ 3, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు మండలంలో పలు గ్రామాలలో శుక్రవారం సర్పంచ్‌లు, కార్యదర్శులు గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాలలో గ్రామాభివృద్ధికి పలు తీర్మానాలు చేశారు. మద్దిగ్రామంలో శ్మశాన వాటికకి ప్రహరీ, దహన షెడ్లు, బైపాస్ రోడ్డు నుండి శ్మశాన వాటికకి సి.సి రోడ్డు, మద్దిజంక్షను నుండి సి.సి రోడ్డుకు రక్షణగోడ, తదితర అభివృద్ధి పనులకి తీర్మానం చేసినట్లు సర్పంచ్ బుగత సన్యాసమ్మ చెప్పారు.

## పార్టనర్ షిప్ సమ్మిట్‌కు త్వరితగతిన సుందరీకరణ పనులు

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త



పార్టనర్ షిప్ సమ్మిట్‌కు విశాఖ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు సంబంధిత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శుక్రవారం ఆయన ప్రధాన ఇంజనీర్ పివివి సత్య నారాయణ రాజు, ఇతర జీవీఎంసీ అధికారులతో కలిసి ఆర్కే బీచ్, పార్క్ హోటల్, సిరిపురం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో ముందుగా కమిషనర్ ఆర్కే బీచ్ ప్రాంతంలో డ్రోన్ కెమెరా ద్వారా పలు ప్రాంతాలను పరిశీలించి ప్రధాన ఇంజనీర్‌కు పలు అభివృద్ధి పనులపై సూచనలు చేశారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌కు దేశ విదేశాల నుండి విశాఖకు అధిక సంఖ్యలో అతిథులు రానున్నందున విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చి దిద్దాలన్నారు. నగరంలో అవసరమైన చోట, అలాగే ముఖ్యంగా బీచ్ రోడ్లో ఫుట్ పాత్ కర్బ్ వాల్స్ మరమ్మతులు, పెయింటింగులు, రోడ్ల మార్జిన్ వైట్ మార్క్ పెయింటింగ్స్, స్ట్రీట్ ఫర్నిచర్, ఫుట్‌పాత్ టైల్స్ మరమ్మతులు, ఎలక్ట్రికల్ పోల్స్ పెయింటింగ్, సమీపంలో ఉన్న టాయిలెట్లు మరమ్మతులు, పెయింటింగులు, రోడ్ల మరమ్మతులు, బస్‌స్టాప్‌లను అందంగా తీర్చిదిద్దడం, సెంటర్ మీడియన్ల అభివృద్ధి, గ్రిల్స్ పెయింటింగ్, అందమైన మొక్కలు ఏర్పాటు, విద్యుత్ అలంకరణ, వీధిలైట్లు మరమ్మతులు, అవసరమగు సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసే చర్యలు చేపట్టాలని ప్రధాన ఇంజనీర్‌కు కమిషనర్ ఆదేశించారు. అలాగే పార్టనర్ షిప్ సమ్మిట్ పూర్తయ్యే వరకు జీవీఎంసీ అధికారులు, సంబంధిత విభాగాలు సమన్వయంతో అభివృద్ధి, సుందరీకరణ పనులను పూర్తి చేయాలన్నారు. ఈ విషయమై సంబంధిత విభాగాలతో అధికారులతో, సమన్వయ సమావేశం తరచూ నిర్వహిస్తూ సంబంధిత పనులను పూర్తిచేసే చర్యలు చేపట్టాలని ప్రధాన ఇంజనీర్‌కు కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్లు కె.శివప్రసాద్ మల్లయ్య నాయుడు, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, కె.శ్రీనివాసరావు, రాయల్‌బాబు, డిడిహెచ్ ఎం.దామోదర్‌రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు గంగాధర్, నర్సింగరావు, మురళీకృష్ణ, సహాయక వైద్యాధికారులు కృష్ణంరాజు, బి.ప్రసాద్‌రావు, ఏపీ అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారి, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడిన బాలిక చికిత్స పొందుతూ మృతి

ఆరిలోవ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మైనర్ బాలిక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే బీహార్ రాష్ట్రం నుండి తన కుటుంబంతో వచ్చి ఆరిలోవలో నివాసముంటున్న మొహమ్మద్ రుక్సార్(14) అనే బాలిక ఆరు నెలలుగా ఎండి సాహెబ్ అనే యువకుడిని ప్రేమిస్తున్నట్లు ఇంట్లో తెలుగా ఈ విషయంపై తల్లితండ్రులు నిరాకరించడంతో మనస్తాపం చెందిన ఆ బాలిక ఈ నెల 28న సాయంత్రం 6 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే ఆ బాలికను చికిత్స నిమిత్తం కేజీహెచ్ తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో శాంతిభద్రతల ఎస్సై పివిబి శంకర్‌యాదవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# షిరిడి బాబా మహా సమాధిని పురస్కరించుకొని ఈస్ట్ షిరిడి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



విశాఖపట్నం, అక్టోబర్ 3 ప్రభాతవార్త

విజయదశమి షిరిడి బాబా మహా సమాధి పురస్కరించు కొని ఈస్ట్ షిరిడి సాయి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం కాకడ హారతి నిర్వహించి అనంతరం బాబా వారికి అనేక పళ్ళ రసాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అష్టోత్తర పూజ చేసి నీరాజనం మంత్ర పుష్పం జరిపిన అనంతరం బాబావారు భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం మహా అన్నదాన వితరణ కార్యక్రమం కూడా నిర్వహించారు. బాబా వారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఎక్కడ ఎవరికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు.

## మహనీయుని ఆశయ సాధనకు కృషి చేద్దాం

### జాతిపితకు ఘన నివాళి : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



గాజువాక,అక్టోబర్ 3,ప్రభాతవార్త

మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీ.వి.ఎం.సి గాజువాక జోనల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యాలయం ప్రాంగణంలోని జాతిపిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం జాతిపిత చేసిన పోరాటం మరువరాని ధని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక జోనల్ కమిషనర్ శేషాద్రి, 72వ వార్డు కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్, ఏ.ఈ.ఎన్. వెంకటేశ్వర రావు, జోనల్ కార్యాలయం సిబ్బంది తాతారావు, సూర్యారావు, కోటేశ్వర రావు, సిపిఐ నాయకులు కసి రెడ్డి సత్యనారాయణ, జి.ఆనంద్, విష్ణు మూర్తి, పిల్లా పద్మ పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన రెండు ద్విచక్ర వాహనాలు

ఆరిలోవ, అక్టోబర్ 3, ప్రభాతవార్త



ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధి పెదగదిలి కొండవాలు ప్రాంతంలో పార్కింగ్‌లో ఉన్న రెండు ద్విచక్ర వాహనాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఆరిలోవ సిఐహెచ్ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం... పెదగదిలి శివాలయం వీధిలో దసరా రోజున గురువారం వేకు జామున రెండు ద్విచక్ర వాహనాలు అగ్నికి దగ్ధమయ్యాయి. టూవీలర్ యజమానులు ఏపీ 40 ఎఫ్ డబ్ల్యూ 2593 ఓలా, ఏపీ 40 డీజే 4051 జుపిటర్ వాహనాలు రోజువారి లాగే యధావిధిగా పార్కింగ్ చేసి ఇంటికి వెళ్లారు. తెల్లవారు జామున 3 గంటల సమయంలో వారి ఇంటి వద్ద ఉన్న కుక్కలు అరుపులు విని ఫిర్యాదుదారుని తల్లి మేలుకొని చూడగా పార్కింగ్‌లో ఉన్న రెండు వాహనాలు మంటల్లో దగ్ధమవడంతో గమనించిన ఫిర్యాదుదారులు మంటలు ఆపే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. రెండు వాహనాలు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందా లేక ఇతర కారణాల వల్ల జరిగిందా అనే విషయంపై విచారణ జరుపుతున్నట్లు సిఐ తెలిపారు. టూవీలర్ యజమాని మావూరి మనీ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసును సీఐ హెచ్ మల్లేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశురాంరాజుకు ఘన సత్కారం



గాజువాక, అక్టోబర్ 3, ప్రభాతవార్త

విశాఖ బిజేపి జిల్లా అధ్యక్షులు పరశురాంరాజు జన్మదిన వేడుకలు జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. గాజువాక నియోజకవర్గం నుండి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు సాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ పరశురాం రాజు జిల్లా అధ్యక్షపదవి చేపట్టిన నాటినుండి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఇలాంటి పుట్టిన రోజు మరిన్ని జరుపుకోవాలని, వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహితను వాట్సాప్ వేదికగా వేధించిన నేరస్తుడు అరెస్టు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



వివాహిత మహిళను వాట్సాప్ వేదికగా వేధిం చిన నేరస్తుడునీ విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలోకి వెళితే నగరంనకు చెం దిన ఒక వివాహిత మహిళ గతంలో కలసి తీసు కున్న ఫోటోలను బాధితురాలు భర్తకు విట్రల్ ఫోన్ నంటర్స్‌తో వాట్సాప్ అకౌంట్స్ ద్వారా పంపించి బెదిరింపు మెసేజెస్ చేయడంతో అవి చూసి భయానికి లోనైనా బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో తెలియచేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ నేరకుబ్ పోలీసులు బాధితురాలు గతంలో పరిచయం ఉన్న వ్యక్తి తనను ఎలాగైనా వేధించాలనే ద్వేష భావంతో, తన గురించి చెడు ప్రచారం చేసే దురుద్దేశ్యంతో, బాధితురాలు భర్త నుండి దూరం చేయాలనే దురుద్దేశ్యంతో, బాధితురాలు భర్తకి న్యూడ్ ఫోటోలు పంపించింది. భీమిలికి చెందిన మోహన్ కుమార్ అనే వ్యక్తి అని సాంకేతిక సహాయంతో కనిపెట్టారు. సదరు ముదాయిని అక్టోబర్ 3న అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు.

## నేడు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం :జడ్పీ సీఈవో పి.నారాయణమూర్తి

విశాఖపట్టణం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

ఈనెల 4న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఛైర్పర్సన్ అధ్యక్షతన స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో జరగనుందని ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి పి నారాయణమూర్తి తెలిపారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సర్వసభ్య సమావేశం 4వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటల నుంచి సమావేశ మందిరం వేదికగా కొనసాగుతుందని సభ్యులు, అధికారులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు సమావేశాలకు హాజరుకావాలని ఆ ప్రకటన ద్వారా కోరారు.

## రింగ్ రోడ్డు భూదాతలకు పట్టాలు అందజేత

9వ పేజీ తరువాయి..

రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే, నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఇదే స్ఫూర్తితో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివిరమణ, ఎమ్మార్వో రామారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇటంశెట్టి సత్తిబాబు, భూములు ఇచ్చిన గ్రామస్థులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ-25 కోసం మంత్రి లోకేష్ ఎంతో కష్టపడ్డారు : హోం మంత్రి అనిత

9వ పేజీ తరువాయి..

సన్మాన పతకాలు, ప్రతి ఒక్కరికీ ఏ స్కూల్లో జాయిన్ అయితే ఆ స్కూల్లో ఈ మొక్కను నాటాలని సూచిస్తూ ఒక మొక్కను కూడా అందజేశారు. పాయకరావుపేట మండలం పి ఎల్ పురం గ్రామానికి చెందిన ధనలక్ష్మికి అపాయింట్మెంట్ ఆర్డర్‌ను మంత్రి స్వయంగా అందించారు. ఆ సమయంలో ఒక చంటి బిడ్డ చేతిలోకి తీసుకొని సంతోషం వ్యక్తం చేసి దీవించారు. మంత్రి అనిత మాట్లాడుతూ రాబోయే తరాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. మీరు అందరూ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ మెగా డీఎస్సీ ప్రక్రియలో 140 కోర్టు కేసులు ఎదురైనా, ప్రభుత్వం పట్టుదలగా ముందుకు సాగిందని చెప్పారు. మంత్రి లోకేష్ ఈ డీఎస్సీ కోసం తపస్సు చేసినట్టు, ఎంతో కష్టపడి ఈ విజయాన్ని సాధించారన్నార న్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఇప్పటి వరకు 9 డీఎస్సీలు నిర్వహించబడ్డాయని, తాను కూడా 2002లో టీచర్‌గా చేరారని తెలిపారు.మంత్రి ఉపాధ్యాయులతో మంత్రి ఏర్పాటు చేసిన ప్రేమ విందులో వారితో కలిసి భోజనం చేశారు. ఉపాధ్యాయులంతా హోం మంత్రి అనితకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఎన్నడూ లేని విధంగా మీ బిడ్డలకు ఆహ్వానించి ఘనంగా సత్కరించి ఉద్యోగాలకు స్వాగతం పలికినందుకు మీ రుణం తీర్చుకోలేము అని ఇది మా జీవితంలో మరిచిపోలేని రోజు అని మంత్రి చేతుల మీదుగా సన్మానం అందుకున్న నూతన ఉపాధ్యాయు లు సంతోషంతో అంటూ ఆమె ఆధ్వర్యంలో రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు, ఎంఈఓ లు నరేష్ ,దొర ,జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, వినోద్ రాజు, కురందాసు నూకరాజు, గింజల లక్ష్మణ రావు, చించెలపు పద్దు, అమలకంటి అబద్ధం, నల్లల వెంకటరాజు, దార్ల కృష్ణ ,గుర్రం రామకృష్ణ, కొప్పిశెట్టి బుజ్జి, అయినం పూడి అప్పలరాజు, వైబోయిన వెంకటరమణ, కందుల వెంకటేశ్వరరావు, వెలగ శ్రీనివాసరావు, గోసల శ్రీకాంత్, కిషన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవివర్మ, మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ ,జిల్లా కమిటీ సభ్యులు కోసూరి శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, శ్రీనివాసరావు, బొండు కాశీ విశ్వనాథ్ తదితరులు ఉన్నారు.

## శ్రీరామ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అన్నసమారాధన

ప్రభాతవార్త విశాఖపట్నం



శ్రీ దుర్గాదేవి శరవన్నవరాత్రులు పూజా మహోత్స వాలు దొండపర్తి గ్రామం శ్రీరామ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి విశేషంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారు ఆశీస్సులు పొందారు. అన్న సమారాధన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నగర్ పోలీస్ కమిషనర్ శంక బ్రత భగ్చి విచ్చేసి అన్న సమారాధన నిర్వహించారు. ఈ పూజ మహోత్సవాన్ని నిర్వహించిన నిర్వాహకులను పోలీస్ కమిషనర్ అభినందించారు. 27వ వార్డు కార్పొరేటర్ గోలగాని వీరా రావు, అల్లూరు సత్యనారాయణ రెడ్డి, గుండు సురేష్‌బాబు, పాలికల పెదరాజు, గంగిరెడ్ల పైడి నాయుడు, అల్లూరి నాగేందర్ రెడ్డి, పేరి శెట్టి గణేష్, దళాయి ఎర్నిబాబు, అంగటి కుమార్‌రాజా, పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభాతవార్త - చోడవరం

రైతుల సంక్షేమమే లక్ష్యంగా తమ కూటమి ప్రభు త్వం పనిచేస్తుందని, సహకార సంఘాలను బలోపేతం చేసి రైతన్నలకు అండగా నిలుస్తామని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు అన్నారు. శుక్రవారం అనకాపల్లి జిల్లా చోడవరంలో నిర్వహించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) అధ్యక్షుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ సహకార రంగం ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమవుతుందని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు, వారికి అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులు సకాలం లో అందించే బాధ్యత పీఏసీఎస్‌లపై ఉందని గుర్తుచేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వారి అభ్యున్నతే తమ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి రైతుకు చేరేలా చూడటంలో పీఏసీఎస్ అధ్యక్షులు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. చిరు వ్యాపారులకు రుణాలు ఇచ్చి వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ పర్సన్ ఇన్‌చార్జ్ కోన తాతారావు, చోడవరం స్థానిక ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు, మాజీ మంత్రి శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి పీఏసీఎస్ అధ్యక్షులు హాజరయ్యారు.

## వర్షం.. గాలి..

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

దసరా సంబరాలు మాటేమో కానీ గురువారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా కురిసిన వర్షాలకు విశాఖ జిల్లా విలవిల్లాడిపోయింది. భారీగా వీసిన ఈదురుగాలులకు ఎక్కడ పడితే అక్కడ చెట్లు కూలిపోయాయి. భారీ వృక్షాలు సైతం నేలమట్టమయ్యాయి. ప్రధాన రహదారులకు అడ్డుగా పడి పోయాయి. కాలువలు పొంగి పొర్లాయి. విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయి. విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలిగింది. కార్లు, ద్విచక్ర వాహనాలపై చెట్లు పడిపోయాయి. మద్దిల పాలెంలో రోడ్డుకు అడ్డంగా వృక్షాలు నేలకొరిగాయి. అక్కయ్యపాలెం పరిసర ప్రాంతాల్లో ఎటు చూసినా.. రోడ్ల కు అడ్డుగా వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పేలిపోయింది. తాటిచెట్లపాలెం నుంచి ఎన్ఏడి కొత్తరోడ్డు వరకు ఉన్న జాతీయ రహదారిపై కూడా అడ్డంగా చెట్లు పడిపోయాయి. ఓ పక్క హోర్డింగ్‌లు నేల మట్టమయ్యాయి. దీంతో జనం నరకం చూశారు. బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా మారి తీరందాటే సమయంలో ఏర్పడిన పరిస్థితి ఇది. ఏటా అక్టోబర్లో వచ్చే తుపాన్లకు ఇది భిన్నమని చెప్పకతప్పదు.

### మరో హుద్ హుద్‌లా...!

విశాఖ పరిధిలో మరో హుద్‌హుద్ కనిపించింది. విశాఖ నగరంలో ఈదురు గాలులు, వర్షాలకు రోడ్లపై పడిన చెట్లను మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) సిబ్బంది తొలగిస్తున్నారు. ఈదురు గాలుల ప్రభావంతో నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వృక్షాలు సహా చెట్లు నేలమట్టమయ్యాయి. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం జీవీఎంసీ, విద్యుత్, విపత్తు నిర్వహణ సిబ్బంది చెట్లను తొలగించే చర్యలు చేపట్టారు. దాదాపు 80ప్రాంతాల్లో 150చెట్లను తొలగించినట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ వెల్లడించారు. మరోవైపు కలెక్టర్ ఎంఎన్ హరీంధర ప్రసాద్ ఆదేశాలతో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టినట్టు ఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వీరాజ్ ఇమ్మడి తెలిపారు.

## డా.ఎంవివిఎస్ మూర్తికి...

9వ పేజీ తరువాయి..

సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి పారిశ్రామిక రాజకీయ విద్యారంగాలలో డాక్టర్ ఎమ్ వి వి ఎస్ మూర్తి తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. జీవితంలో విజయాలను అపజయాలను సమంగా స్వీకరించడం , అంకితభావం , కష్టపడే తత్వం డాక్టర్ ఎమ్ వి వి ఎస్ మూర్తి నుంచి నేర్చుకోవలసిన విషయాలన్నారు. ఈకార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్ గంగాధరరావు, గీతం ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు, జిమ్సర్ ప్రొ.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి గీతాంజలి, వివిధ కళాశాలల డీన్‌లు ప్రిన్సిపాల్స్ బోధన , భోదనేతర సిబ్బంది ఎమ్ వి వి ఎస్ మూర్తికి నివాళులర్పించారు.

## ప్రతిష్టాకరమైన ప్రాజెక్టులను అడ్డుకునేందుకు వైఎస్సార్సీపీ కుట్ర!

9వ పేజీ తరువాయి..

వారి పేర్లతో కోర్టులో కేసు వేశారు. ఇందులో మరణించిన రైతు పేరు కూడా చేర్చడంతో వారి కుట్ర బహిర్గతమైందన్నారు. ప్రభుత్వ మార్కెట్ రేటు ఎకరానికి రూ. 17 లక్షలు ఉన్నప్పటికీ, రైతుల అభ్యర్థన దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి ఆ ధరను రూ.20 లక్షలకు పెంచారన్నారు. ఈ మొత్తానికి రెండున్నర రెట్లు అంటే ఎకరానికి రూ. 50 లక్షలు పరిహారంగా అందిస్తాం. రైతులకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు.. ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్ లో షాపులు, ఇళ్ల నిర్మాణానికి 3 సెంట్ల స్థలాన్ని ఇవ్వడానికి కూడా ముఖ్యమంత్రి అంగీకరించారు. రూ. 55 వేల కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన గూగుల్ డేటా సెంటర్ తో విశాఖపట్నం ఐటీ ముఖచిత్రమే మారిపోతుంది. హైదరాబాద్‌లోని మాదాపూర్ లాగా తర్లువాడ పరిసరాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయి. వైసీపీ నేతలు ఎన్ని కుట్రలు చేసినా.. ఎన్ని అవాంతరాలు సృష్టించినా.. ప్రజల ఆశీర్వాదంతో గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కావడం ఖాయం. టీసీఎస్.. కాగ్నిజెంట్.. అదానీ డేటా సెంటర్.. సత్వా.. సిఫీ.. యాక్సెంచర్.. వంటి దిగ్గజ సంస్థలు ఇప్పటికే విశాఖలో కార్యకలాపాల కోసం రంగం సిద్ధం చేసుకున్నాయి. ఐటీ సంస్థలకు విశాఖ గమ్యస్థానం కాబోతోంది. పరిపాలన రాజధాని పేరుతో అయిదేళ్లు కబుర్లతో కాలక్షేపం చేసిన జగన్మోహన్ రెడ్డి రుషికొండపై ఏడాదికి రూ.7 కోట్ల ఆదాయాన్ని తెచ్చే రిసార్ట్స్ ను కూలగొట్టి.. రూ. 450 కోట్ల ప్రజా ధనంతో ప్యాలెస్ కట్టడం తప్ప విశాఖకు ఏ ప్రాజెక్టును తేలేదు. విశాఖ అభివృద్ధికి అడుగడుగునా అడ్డు తగులుతున్న జగన్మోహన్ రెడ్డికి విశాఖలో అడుగు పెట్టే అర్హత లేదు. అభివృద్ధికి చంద్రబాబు నాయుడు బ్రాండ్ అంబాసిడర్ కాగా.. అరాచకాలకు, కుట్రలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి అని మరోసారి నిరూపితమైందని గంటా వెల్లడించారు.

## ఫుల్‌గా తాగేశారు..తినేశారు..!

9వ పేజీ తరువాయి..

శుక్రవారం నుండి ఆదివారం వరకు మూడు రోజులు మద్యం విక్రయాలు జోరందుకొనే అవకాశం ఉన్నాయని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.. గాంధీ జయంతిని దృష్టిలో పెట్టుకుని మందు బాబులు విజయదశమికి ముందే భారీగా మద్యం కొనుగోలు చేసుకున్నారు.కొనుగోలు చేసిన మద్యాన్ని వివిధ ప్రాంతాల్లో నిల్వ చేసుకుని దసరా పండుగను జరుపుకున్నారు.దసరా సందర్భంగా పలు ప్రాంతాల్లో జాతరలు కూడా ఉండటంతో మద్యాన్ని ముందస్తుగానే కొనుగోలు చేసుకున్నారు. దసరాకు ఒక్క రోజు ముందు బుధవారం ఉద్యోగులకు జీతాలు కూడా పటడంతో మద్యం షాపులు, మాంసం కొట్లు వద్ద జనం కిక్కిరిసిపోయారు. అక్టోబరు 2న మాంసం దుకాణాలు మూసి ఉంటాయని ముందు రోజు అంటే బుధవారం నాడే తీసుకెళ్లాలని విక్రయదారులు షాపు ల ముందు బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో చాలా ప్రాంతాల్లో విజయ దశమి కంటే ఒక రోజు ముందే మాంసం కొనుగోలు చేసి నిల్వ చేసుకున్నారు.

## కొట్లాట కేసులో ఐదుగురికి రిమాండ్

ఆరిలోవ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో పాత కక్షలు కారణంగా ఓ వ్యక్తిపై దాడికి పాల్పడిన ఐదుగురిని ఆరిలోవ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆరిలోవ సీఐ హెచ్. మల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం ఆదర్శనగర్‌కు చెందిన దొడ్డి భాను కిరణ్‌పై సోమవారం ఐదుగురు వ్యక్తులు అయినా శ్రీను, జోసెఫ్, కనకరాజు, కిరణ్, సంపత్ పాత కక్షలు కారణంగా భాను కిరణ్‌పై దాడికి పాల్పడి బీరు బాటిల్‌తో తలపై బలంగా కొట్టడంతో ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు విచారణ చేపట్టి ఐదుగురుని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును సీఐ హెచ్ మల్లేశ్వరరావు

## వేడుకగా అఖండ భగవన్నామ సంకీర్తన



**విశాఖపట్నం అక్టోబర్ 3 ప్రభాతవార్త**

రామ్నగర్ రాఘవేంద్ర స్వామివారి మఠంలో ఐవిఎల్ శాస్త్రి సంగీత సమితి వారి ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా దసరా సంగీత మహోత్సవం పేరున 12 గంటలపాటు నిర్వహించిన అఖండ భగవన్నామ సంకీర్తన ఆధ్యాత్మిక చైతన్యాన్ని పంచింది. ఈ కార్యక్రమాన్ని సమితి చైర్మన్ ఏ వెంకట్రావు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు అనంతరం ఆయన విచ్చేసిన భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎక్కడ భగవన్నామ సంకీర్తన జరుగుతుందో అక్కడ ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు విశ్వశాంతి కలుగుతుందని అన్నారు. సమితి శిష్యులు నగరానికి చెందిన పలువురు గాయని గాయకులు పాల్గొని శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, పరమేశ్వరుడు, అమ్మవార్లకు సుబ్రహ్మణ్యుని పైన, గోవింద నామ సంకీర్తనలు సామూహికంగా గానం చేసి హనుమాన్ చాలీసాతో ముగించారు. వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, సమితి ప్రతినిధులు కే సుబ్రహ్మణ్యం, పి జగన్మోహనరావు, జి మధుబాబు ,మధుసూదనరావు , నాగేశ్వరరావు సమితి సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా జమ్మివేట ఉత్సవం





**సింహాచలం, అక్టోబరు 2, ప్రభాతవార్త**

శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరిగిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. స్వామివారు శ్రీరామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పండుగ చివరి ఘట్టంగా కొండపై అంగ రంగ వైభవంగా జమ్మి వేట ఉత్సవాన్ని నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను అత్యంత కమనీయంగా నిర్వహించారు. సహాయ కార్య నిర్వహణ అధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి బి.సత్య శ్రీనివాస్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి వారిని శ్రీరామావతారంలో అలంకరించి, నాదస్వర, వేద మంత్రాల నడుమ పల్లకిలో కొండపైకి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయ ఆస్థాన మండపంలో స్వామివారిని అధిష్ఠింపజేసిన అనంతరం, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి.?ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టిపి రాజు గోపాల్, ప్రధానార్చకులు శ్రీ సీతారామాచార్యుల పర్యవేక్షణలో అర్చకులు, వేద పండితులు, విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో సహ శాస్త్రోక్తంగా పూజలు జరిపించారు. ఆలయ ఈవో శ్రీ వేంద్ర త్రినాధరావుతో పాటు పలువురు భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ?స్వామివారి పూజానంతరం ఆలయ అర్చకులు అత్యంత భక్తిశ్రద్ధలతో జమ్మి వేట ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారి తిరువీధి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాలలో సహాయ కార్య నిర్వాహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకులు బి.సత్య శ్రీనివాస్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా శ్రీరామావతారంలో దర్శనమిచ్చిన సింహాద్రి అప్పన్నను భక్తులు అధిక సంఖ్యలోదర్శించు కున్నారు.

## యుద్ధ ప్రాతిపదికన విద్యుత్తును పునరుద్ధరించాం : జి. శ్యాంబాబు, ఎస్ఈ, ఏపీఈపీడీసీఎల్



**విశాఖపట్నం, అక్టోబరు 2, ప్రభాతవార్త**

వర్షాలు, తీవ్రగాలుల ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్తు సరఫరా వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించామని ఏపీఈపీడీసీఎల్ విశాఖపట్నం సర్కిల్ ఎస్ఈ జి.శ్యాంబాబు పేర్కొన్నారు. విశాఖ పట్నంలో గురువారం ఉదయం కురిసిన వర్షానికి తోడుగా వీచిన తీవ్రగాలులకు విశాఖ నగర పరిధిలోని మూడు డివిజన్ల లో చాలా చోట్ల విద్యుత్ లైన్లపై భారీ వృక్షాలు, చెట్ల కొమ్మలు విరిగిపడిన కారణంగా విద్యుత్ వ్యవస్థకు నష్టం వాటిల్లిందని తెలిపారు. విశాఖపట్నం సర్కిల్ పరిధిలో 33 కెవి ఫీడర్లు 95 ఉండగా వాటిలో 39 దెబ్బతిన్నాయని, 11 కెవి ఫీడర్లు 574 ఉండగా వాటిలో 120 దెబ్బతిన్నాయని, అదేవిధంగా 33 కెవి, 11 కెవి విద్యుత్ స్తంభాలపై చెట్ల కొమ్మలు విరిగిపడిన కారణంగా 65 స్తంభాలు పడిపోగా వాటన్నిటిని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించామని ఎస్ఈ పేర్కొన్నారు. వర్షాల కారణంగా తెగిపడిన విద్యుత్ వైర్లను, విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్ఫార్మర్లను సరిచేయడానికి అవసరమైన యంత్రాంగాన్ని, పరికరాలను అందుబాటులో ఉంచుకొని, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచామని తెలిపారు. తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, స్తంభాలపైన, లైన్లపైన పడిపోయిన చెట్లు/చెట్లకొమ్మల పట్ల, పాడైపోయిన ట్రాన్స్ఫార్మర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని శ్యాంబాబు సూచించారు. ప్రజల నుంచి సమాచారం తీసుకొనేందుకు కంట్రోలు రూములను 24.7 అందుబాటులో ఉంచామని, విద్యుత్ ప్రమాదాలు, అంతరాయాలకు సంబందించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు తెలియచేయాలని ఎస్ఈ శ్యాంబాబు విజ్ఞప్తి చేసారు.

## అప్పుల బాధ తాళలేక హోంగార్డు ఆత్మహత్య

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**



అప్పుల బాధ తాళలేక ఓ హోంగార్డు ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించి చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఆరిలోవలోని బీచ్ మొబైల్లో పనిచేస్తున్న డ్రైవర్ (హెచ్ జి 597) అప్పల నాయుడు ఇటీవల అప్పుల పాలయ్యారు. ఈ నేపథ్యంలో అతను నివాసం వుంటున్న పెందుర్తిలోని ఇంటికి చేరుకొని అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటున్నానని భార్యతో చెప్పి గదిలోకి వెళ్లి ఉరి వేసికుని ఆత్మహత్యకు ప్రయత్నించారు. వెంటనే భార్య, పిల్లలు గది తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లగా ఉరి వేసుకుని వేలాడుతున్న నాయుడుని కిందకు దించి వేపగుంటల హాస్పిటల్ కి తీసికొని వెళ్లారు. అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి కేజీహెచ్ కి తీసుకొని వెళ్ళమని చెప్పడంతో వారు కేజీహెచ్ లో చేర్చారు. అయితే కేజీహెచ్లో చికిత్స పొందుతున్న నాయుడు శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ మేరకు పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కే జి హెచ్ మార్చురీకి తరలించారు. అందరితో సరదాగా కలిసిమెలిసి తిరిగే నాయుడు చనిపోయాడు అన్న విషయాన్ని కుటుంబ సభ్యులు, హోం గార్డ్స్ సిబ్బంది జీర్ణించుకోలేక పోతున్నారు. ఒకరోజు వేతనాన్ని ఆర్థిక సహాయంగా నాయుడు కుటుంబానికి హోంగార్డ్స్ ప్రకటించారు. సీఐ సతీష్ ఆధ్వర్యంలో పెందుర్తి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాలయాల్లో చోరీ.!

### ఉలిక్కి పడ్డ ఉద్యోగులు.. కేసు నమోదు..!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



ఒకేసారి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయాల్లో గురువారం తెల్లవారుజామున చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ముందుగా ఎంపీడీవో కార్యాలయం కిటికీని తొలగించి లోపలకు ప్రవేశించిన దుండగులు తలుపులు పగలగొట్టి బీరువాల్లో ఉన్న ఫైల్ కిందిని పడేసి చిందరవందరగా పడేశారు. అక్కడ ఏమీ కనిపించకపోవడంతో పక్కనే ఉన్న తాసిల్దార్ కార్యాలయంలోకి నిచ్చెన ద్వారా పైకి ఎక్కి లోపలికి ప్రవేశించి ఆర్ఐ, డి టి గదులను తలుపులు పగలగొట్టి బీరువాలు ఉన్న ఫైల్ చిందరవందరగా పడేసి ఏమి దొరకకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఉదయాన్నే దుర్గా అమ్మవారి పూజ నిమిత్తము కార్యాలయానికి వచ్చిన సిబ్బంది ఒక్కసారిగా కంగుతున్నారు. హుటాహుటిన తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, డిటి జీవిఎస్ నారాయణరావు, ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు లకు సమాచార అందజేశారు. సమాచారం తెలుసుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించిన అధికారులు సీఐకే. కుమార్ స్వామికి ఫిర్యాదు చేశారు. ఆ మేరకు సీఐకే. కుమార్ స్వామి, ఎస్సై సన్నీ బాబు, క్లూస్ టీం చేరుకొని అణువు అణువు పరిశీలించారు. సిసి పుటేజ్ లను పరిశీలించారు. చోరీకు పాల్పడిన గుర్తు తెలియని వ్యక్తులు తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న బీసీ ఫుటేజీ లా బాక్సును పట్టుకు వెళ్ళిపోయారు తప్ప ఏమి పట్టుకెళ్ళకపోవడంతో ఉద్యోగులు ఊపిరి పీల్చుకున్నారు. ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు, డి టి జీవీఎస్ నారాయణరావు లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐకే. కుమారస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ చోరీలకు పాల్పడిన గుర్తుతెలియని వ్యక్తులను వేగవంతంగా పట్టుకుంటామని పట్టణంలో రాత్రి గస్తీ పెంచమని సిఐ కె. కుమార్ స్వామి చెప్పారు.

## హోరుగాలికి విద్యుత్ వైర్లు తెగి మీద పడడంతో టీ వ్యాపారి దుర్మరణం

### మరొకరికి తీవ్ర గాయాలు

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**



హోరుగాలికి హై టెన్షన్ విద్యుత్ వైర్లు తెగి పడడంతో ఓ టీ వ్యాపారి దుర్మరణం పాలవ్వగా, మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానిక కంచరపాలెం మెట్టు సమీపంలోని ముత్యాలమ్మ ఆలయం పక్క రోడ్డులో బత్తిన ఈశ్వరరావు (52) టీ బడ్డీ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం కురిసిన కుండపోత వర్షంతో పాటు మధ్యాహ్నం ఒక్కసారిగా హోరుగాలి రావడంతో టీ బడ్డీ పైన ఉన్న హై టెన్షన్ వైర్లు తెగిపోయి సర్వీస్ వైర్ల పై పడి అవి తెగి బడ్డీపై పడ్డాయి. అదే సమయంలో దసరాను పురస్కరించుకొని మామిడి కొమ్మలతో ఐరన్ బడ్డీకి అలంకరణ చేస్తుండగా కరెంటు వైర్లు బడ్డీ మీద పడడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే ఈశ్వరరావు దుర్మరణం చెందారు. అదే సమయంలో బడ్డీ వద్దకు టీ తాగడానికి వచ్చిన మామిడి తులసీరావ్ విద్యుత్ షాక్ కు గురై తీవ్రగాయాల పాలయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక, కరెంటు, పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు. గాయాలపాయాలైన ఈశ్వరరావును స్థానిక ఆసుపత్రికి తరలించగా, ఈశ్వరరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. పండగ పూట జరిగిన ఈ విషాద సంఘటన స్థానికులను కలిచివేసింది. సీఐ కె రవికుమార్ నేతృత్వంలో కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఈదురు గాలులకు పద్మనాభంలో ధ్వంసమైన అరటిపంట

### నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు



**పద్మనాభం, అక్టోబరు 3, ప్రభాతవార్త**

పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి వల్ల గురువారం ఈదురు గాలులకు పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో అరటి పంట ధ్వంసమైంది.దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. ముఖ్యంగా మద్దిగ్రామం కాలనీ వద్ద విజయనగరం, సింహాచలం రోడ్డులో భారీ చెట్లు, విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయి. దీంతో ఇరువైపుల సుమారు మూడు గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. అయితే విజయదశమి సందర్భంగా విద్యుత్ శాఖ సిబ్బంది కానరాలేదు. దీంతో స్థానికులు స్పందించి కొంతమేరకు చెట్లును తొలగించారు.అనంతరం వాహనాలు రాకపోకలు సాగాయి. అలాగే అదేకాలనీ వద్ద సుమారు ఎకరంలో అరటి పంట ధ్వంసమైంది. మరో నెలరోజులలో గెలలు దిగాల్సిన పంట వర్షం పాలైదని కొండయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అయితే శుక్రవారం విద్యుత్ శాఖ సిబ్బంది స్పందించి రోడ్డుపై చెట్లును, స్థంబాలను తొలగించి,నూతన స్థంబాలను ఏర్పాటు చేసి కరెంటు ఇచ్చారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గడ్డి మందు తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి. అనందపురం మండలం గిరిజాల గ్రామంలో మృతి చెందిన వ్యక్తి కోరాడ సంతోష్ (36) అనే వ్యక్తి భార్య పిల్లలతో నివసిస్తున్నాడు. ఇతను డ్రైవర్గా పనిచేస్తున్నాడు. మద్యం అలవాటు కారణంగా తనతో భార్యతో గొడవలు పడుతూ ఉండేవాడు. దీంతో వారి మధ్య మనస్పర్థలు వచ్చాయి అక్టోబర్ 1వ తేదీన, మధ్యాహ్నం సమయంలో పోటీగా మద్యం సేవించి ఇంటికి రావడంతో, భార్యతో గొడవపడ్డాడు, అదే రోజు రాత్రి 7 గంటల సమయంలో అతను గడ్డి మందు తెచ్చుకుని మద్యం బాటిల్ లో గడ్డి మందు కలుపుకొని త్రాగుతుండగా, అనుమానం వచ్చి భార్య చూసి, దగ్గర్లో ఉన్న తమ్ముని పిలిచి, వెంటనే తగరపువలస ఎస్ఆర్ఎ హాస్పిటల్ కి తీసుకొని వెళ్లారు.. అప్పటికే అతను మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుని భార్య కోరాడ అచ్చియమ్మ ఫిర్యాదు మేరకు, సీఐ వాసునాయుడు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి, ఎస్సై జి సంతోష్ దర్యాప్తు చేస్తున్నారు.

## అక్టోబర్ 7న మన్యుసూక్త హోమం

**విశాఖపట్నం, అక్టోబరు 3, ప్రభాతవార్త**



స్థానిక మెయిన్ రోడ్లో గల శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లో ఆశ్వయుజ పౌర్ణమినాడు ఉదయం 9 గంటలకు మాన్యుసూక్త హోమం జరుగును కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథరావు తెలిపారు. రుసుము 516 ప్రతి నెల పౌర్ణమి తిది నాడు మన్యుసుక్త హోమం జరుగును. సదరు హోమం ఫలితం నరగోషా, శత్రుగోషా, ఋణబాధ, గ్రహదోషా నివారణ మరియు కార్యసిద్ధి కలుగును.

## అలుపెరుగని పోరాట యోధుడు మహాత్మగాంధీ : జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ



**పాడేరు,అక్టోబర్3, ప్రభాతవార్త**

సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకొని దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు మహాత్మగాంధీ అని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ కొరియాడారు. 156 వ గాంధీ జయంతిని పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీ కీలకపాత్ర పోషించా రన్నారు. హింసతో సాధ్యం కాదని అహింసా పద్దతుల ద్వారానే స్వరాజ్యం సిద్ధిస్తుందని చేసి నిరూపించారన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గాంధీ కోరుకునేవారన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సాహిత్ తదితరులు ఉన్నారు.

## జాతి పితకు పీఓ తిరుమణి శ్రీపూజ ఘన నివాళి

**పాడేరు,అక్టోబర్3,ప్రభాతవార్త**



పాడేరు సమగ్ర గిరిజన అభివృద్ధి అధికారి తిరుమణి శ్రీపూజ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి సందర్భంగా శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని మరియు దుర్గామాత వారిని దర్శించుకున్నారు. మహాత్మా గాంధీ జయంతి మరియు లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా దేశానికి వారు చేసిన సేవలను కొనియాడి వారి చూపిన ఉన్నతమైన మార్గాలలో నడుచుకొని రాబోయే తరాల వారికోసం కోసం అన్ని రంగాలలో దేశ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు.

## అహింసే ఆయుధంగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానీయుడు

### జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్



**పాడేరు,అక్టోబర్ 3,ప్రభాతవార్త:**

అహింసే ఆయుధంగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానీయుడు మహాత్మా గాంధీ అని, ఆయన మార్గం అనుసరణీయమని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయలో జాతిపిత మహ్మాత గాంధీజి 156వ జయంతి సందర్భంగా గాంధీజి చిత్ర పఠానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుపరిపాలన ద్వారా గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా గాంధీ కలలు కన్నారని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ దేశం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. లాల్ బహదూర్ శాస్త్రి రైతులకు అందించిన సేవలను గుర్తుచేశారు.

## వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి


### సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి -పిజిఆర్ఎస్కు 67 అర్జీలు : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు,అక్టోబర్3,ప్రభాతవార్త:**



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 67 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ గౌడ్, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, డిఆర్ఓ కె. పద్మలత సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. హుకుంపేట మండలం మత్స్యపురం పంచాయతి మత్స్యపురం గ్రామానికి చెందిన పి. చందన్న పాత్రుడు వైస్ సర్పంచ్ సి సి రోడ్డు మంజూరు కోరుతూ అర్జి పెట్టుకున్నారు. ముంచింగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతి కొండపడ గ్రామస్తులు కే. బాల రాజు, పి.రామచంద్రరావు, పి. సోన్ను శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ భవనాన్ని తొలగించి నూతన భవన నిర్మించాలని కోరుతూ అర్జి పెట్టారు. కొయ్యూరు మండలం ఆడాకుల పంచాయతి డి.కొత్తూరు, రామ్ నగర్, మల్లవరం గ్రామస్తుడు కే. స్వాతి కుమార్ త్రీ ఫేజ్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు కోరుతూ ధరఖాస్తు చేసారు. దుంబ్రిగుడ మండలం గసబ పంచాయతి చిమిలి గుడ గ్రామం నుండి వయ్య సిరసగుడ గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం కొరకు ఎన్. సునీత గ్రామసర్పంచ్ దరఖాస్తు చేసారు. ముంచింగిపుట్టు మండలం పెదగుడ పంచాయతి పెదగుద గ్రామస్తుడు వారి అబ్బాయి తమిక్యమనిత్ సికిల్ సెల్ అనేమియా ట్రీట్మెంట్ అయ్యిందని ప్రభుత్వం వారు మంజూరు చేసిన పది వేల రూపాయలు ఖాతాలో జమ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసారు. గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి. పరిమళ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఎ పిడి వి మురళీ, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, డిపివో కె.పి. చంద్ర శేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విశ్వేశ్వర నాయుడు, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ.జయప్రకాష్ పలువురు తహశీల్దార్లు ఉన్నారు.

## సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్ రైతులకు ఎంతో లాభం



**గూడెం కొత్త వీధి అక్టోబర్ 3, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో సూపర్ జి ఎస్ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ పథకం లో బాగంగా వ్యవసాయ పరికరాల పై జి ఎస్ టి బారి తగ్గింపు అయ్యాయని తెలిపారు .అనగా ట్రాక్టర్ కు (12%-5%), వ్యవసాయ యంత్ర పరికరాలపై 7% తగ్గింపు, బయో పెస్టిసైడ్స్ 7%, డ్రోన్స్ పై 13%, టార్పాలిన్లు 7%, తగ్గిందని అలాగే బిందు, తుంపర్ల సేద్యం పై 7% వరకు జి ఎస్ టి తగ్గిందనీ వివరించారు. అలాగే వివిధ పంటలకు బిందు సేద్యం పై ప్రయోజనాల కోసం రైతులకు వివరించటం జరిగిందనీ. అదే విధంగా ర్యాలీ కూడా ఏర్పాటు చేయటం జరిగిందని మండల వ్యవసాయ అధికారి డి . గిరిబాబు తెలియజేసారు. మండల అభివృద్ధి అధికారి రమణ బాబు, ఏ.సీ.టి.ఓ గోవింద రావు, ఏ పి ఓ, పంచాయతీ కార్యదర్శి, ఎం పి టి సి లు ,కూటమి సభ్యులు,వైస్ సర్పంచ్, పీసా కమిటీ సభ్యులు, రైతుసేవ కేంద్ర సిబ్బంది మరియు వివిధ గ్రామం రైతులు పాల్గొన్నారు.

## ఈ అసమ్మతి ఆవిరయ్యేనా? ఇలాగే కొనసాగేనా?

### ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుతో విభేధిస్తున్న మండల వైసీపీ సీనియర్ నేతలు



**కొయ్యూరు అక్టోబర్3 ప్రభాతవార్త**

పాడేరు వైసీపీ ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు, మండల వైసీపీ సీనియర్ నేతలకు మధ్య ఏర్పడిన విభేదాలు ఇంకెంతకాలం కొనసాగుతాయో? నంటూ వైసిపిలోనే కాక, అధికార కూటమి పార్టీ నేతలలో చర్చ కొనసాగుతుంది. ఇటీవల కాలంలో మండల కేంద్రంలో ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన 'బాబు షూరిటీ మోసం గ్యారంటీ' కార్యక్రమానికి మండల వైసీపీ సీనియర్ నేతలైన ఎంపీపీ బడుగు రమేష్ బాబు, జడ్పిటిసి వారా నూకరాజు, వైసిపి సీనియర్ నేతలు గాడి సత్యనారాయణ, జల్లిబాబులు, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలమ్మ, అలాగే పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు సహా చెప్పుకోదగ్గ నాయకులెవరూ హాజరు కాకుండా గైర్హాజరై అనూహ్య ఝలక్ ఇచ్చారు. తాజాగా జరిగిన డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమానికి కూడా ఈ నేతలెవరూ హాజరు కాకపోగా, ఎమ్మెల్యే విధేయులుగా భావిస్తున్న ప్రస్తుత వైసిపిమండల అధ్యక్షుడు బిడిజన అప్పారావు, అచ్యుత్, పొట్టిక పోతురాజు, ముసిలి నాయుడు, నర్సికృష్ణ, నర్సి కిరణ్, రీమేల గంగన్న తదితరులు మాత్రమే హాజరయ్యారు. దీనితో మండల వైసిపి రెండు వర్గాలుగా చీలిపోయిందని, ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుతో మండల సీనియర్ నేతలకు ఏర్పడిన విభేదాలు ఇంకా తొలగినట్టు లేదని పలువురు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. ఈ విభేదాలు ఇలాగే కొనసాగితే రానున్న స్థానిక, పంచాయతీ ఎన్నికలలో పార్టీ నష్టపోవడం ఖాయమని పార్టీ అభిమానులు అభిప్రాయపడుతుండగా, 'ఆసన్నతి' మండల సీనియర్ నేతలను బుజ్జగించాల్సిన బాధ్యత ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పైనే ఉందని పార్టీలోని కొంతమంది సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు.

## ముంపు గ్రామాల ప్రజలకు తక్షణమే వరద సహాయం అందించాలి

**వి.ఆర్.పురం,అక్టోబర్ 3,ప్రభాతవార్త**



మూడు నెలలుగా ఐదు విడతలు సంభవించిన గోదావరి వరదలకు సుమారు నెల రోజులపాటు ప్రజలు జలదిగ్బంధంలో మగ్గారని, తక్షణమే ప్రభుత్వం వరద ప్రభావిత గ్రామాల ప్రజలకు వరద సహాయం అందివ్వాలని, ఎంపిపి కారం.లక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని రామవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఈ మేరకు సిపిఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు గ్రామ పంచాయతీ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లాడారు. రామవరం గ్రామ పంచాయతీతోపాటు మండలంలోని అనేక గ్రామాల్లో రైతులు వేసిన వరినాట్లు వరదకు మునిగి కుళ్ళిపోయాయన్నారు. వెంటనే గ్రామాల్లో సర్వేచేసి నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందివ్వాలన్నారు. రైతులు తిరిగి సాగు చేపట్టేందుకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కారం.బుచ్చమ్మ, సిపిఎం మండల నాయకులు కారం.సుందరయ్య, వడ్లాది.రమేష్, కుంజా.నాగిరెడ్డి, ఆసు లక్ష్మయ్య, సుధీర్, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 6న స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రధానం

### అల్లూరి జిల్లాకు ఒక రాష్ట్ర స్థాయి 38 జిల్లా స్థాయి అవార్డులు -జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వెల్లడి



**పాడేరు,అక్టోబర్3,ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన స్వచాంధ్రా అవార్డులు 2025 పోటీలలో అల్లూరి జిల్లా ఒక రాష్ట్ర స్థాయి అవార్డు, 38 జిల్లా స్థాయి అవార్డులు సాధించినట్లు జిల్లా కలెక్టర్ ఏ.యస్.దినేష్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వచ్ఛంద్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం కింద రాష్ట్ర/జిల్లా స్థాయిలలో తొలి సారిగా సమగ్ర పరిశుభ్రతా సర్వే నిర్వహించి, ఘన, ద్రవ్య వ్యర్థాల నిర్వహణ, ప్రజోపయోగ ప్రదేశాల పరిశుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ నిషేధం, రెడ్యూస్, రీసైకిల్, రీయూజ్ పద్ధతుల స్థిరమైన ఆచరణలో విశిష్ట ప్రతిభ కనబరచిన సంస్థలకు/వ్యక్తులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవార్డులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయిలలో పరిశుభ్ర ప్రభుత్వ కార్యాలయాలుగా పాడేరు ఐటిడిఎ కార్యాలయం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయం మరియు అరకు మండల పరిషత్ కార్యాలయాలు అవార్డులు సాధించినట్లు తెలియచేశారు. స్వచ్ఛ గ్రామాల కేటగిరిలో 5, స్వచ్ఛ అంగన్వాడీ కేటగిరిలో 5, స్వచ్ఛ బస్ స్టేషన్లు కేటగిరిలో 1, స్వచ్ఛ ఆసుపత్రులు కేటగిరిలో 3, స్వచ్ఛ పాఠశాలలు కేటగిరిలో 06, స్వచ్ఛ రైతుబజార్లు కేటగిరిలో 1, స్వచ్ఛ హాస్టల్స్ కేటగిరీలో 2, స్వచ్ఛ గ్రామైఖ్య సంఘాలు.5 పారిశుధ్య సిబ్బంది కేటగిరిలో 4, స్వచ్ఛంద సంస్థల కేటగిరిలో 3, మొత్తం 38 జిల్లా స్థాయి అవార్డులతో పాటు అల్లూరి జిల్లా దుంబ్రిగూడ మండలం కించుమండ పంచాయతీలో క్లాప్ మిత్రాగా పనిచేస్తున్న ఏ.మల్లేశ్వర రావుకు రాష్ట్ర స్థాయి అవార్డు లభించినట్లు తెలిపారు. అవార్డుల ప్రకటన కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ పాల్గొన్నారు. ఈ నెల 6 వ తేదీన జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి శ్రీమతి గుమ్మడి, సంధ్యారాణి ముఖ్య అతిథిగా నిర్వహించబోవు జిల్లా స్థాయి వేడుకలో అవార్డులు ప్రధానం మరియు అవార్డ్ గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

## అనంతగిరిలో రెండు గంటలపాటు విధ్వంసం

### -ఈదురు గాలుల బీభత్సం -ఘాట్ రోడ్డులో విరిపడిన చెట్లు -తుమ్మనవలస గ్రామంలోని నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు -పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘాట్ రోడ్డులో చెట్లు తొలగింపు

**అనంతగిరి, అక్టోబర్ 3,ప్రభాతవార్త**




మండలంలోని ఉదయం నుంచి భారీ వర్షం.. మరోవైపు రెండు గంటలపాటు ఈదురు గాలులకు బీభత్సం సృష్టించాయి. ఘాట్ రోడ్డుతో పాటుగా పలు గ్రామాల్లో చెట్లు విరిపడగా తుమ్మనవలసలోని విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. అనంతగిరి పోలీస్ స్టేషన్ పై భారీ మామిడి చెట్టు కూలడం భవనం వెనుకవైపు గోడలు విరిపడ్డాయి..అదృష్టవశాత్తు పెనుప్రమాదమే తప్పింది.. పోలీస్ శాఖ స్పందించి, అప్రమత్తం కావడంతో అనంతగిరి ఎస్ఐ డీ. శ్రీనివాసరావు, ఆయా గ్రామాల్లో యువత, స్థానికులను సాయంతో తుమ్మనవలస నుంచి ఘాట్ రోడ్డు వరకు విరిగిపడిన చెట్లను తొలగింపు చర్యలు చేపట్టగా.. బిసుపుర%శీ% నుంచి ములియగుడ వరకు అరకు సీఐ హిమగిరి పోలీస్ సిబ్బంది, స్థానికులు సహకారం రోడ్డుకు అడ్డంగా విరిపడిన చెట్టు తొలగింపు చర్యలు చేపట్టారు.. ములియగుడ వద్ద భారీ చెట్టు విరిపడడంతో సుమారు రెండు గంటలపాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.. చెట్టు తొలంపులు సీఐ హిమగిరి స్వయంగా పాల్గొని శ్రమించారు.. అనంతరం ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహన రాకపోకలు సాగాయి.. పండగపూట పోలీస్ శాఖ స్పందించిన తీరు పర్యాటకులు, స్థానికులు హర్షం వ్యక్తం, ప్రశంసలు కురిపించారు.

## రూ. 50 లక్షలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన

### స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గెలుపుతో మరింత అభివృద్ధి

**రాజవొమ్మంగి, అక్టోబరు 3, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలంలో గల కిర్రాబు పంచాయితీ రూ. 38 లక్షల వ్యయంతో నూతన భవన నిర్మాణానికి పనులకు శుక్రవారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి భూమి పూజను చేశారు. కిర్రాబు సర్పంచ్ బొర్రా బుజ్జమ్మ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. మొల్లిమెట్ల గ్రామంలో రూ. 12 లక్షలు వ్యయంతో చేపట్టనున్న అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పాత్రికేయులుతో మాట్లాడుతూ కిర్రాబు గ్రామ సమీపంలో మడేరు వాగుపై ఆనకట్ట నిర్మాణంతో చాలా పంట పొలాలకు సాగునీరు అందటంతో రెండు పంటలు పండి సస్యశ్యామలం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి పలుమార్లు తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. స్థానిక ఎన్నికల్లో అధికారపార్టీ అభ్యర్థులను గెలిపించడంతో గ్రామస్తాయి నుండి మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.వాహనమిత్ర పదకాన్ని శనివారం రంపచోడవరంలో ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.రెండేళ్ల కూటమి పాలనలో జరిగిన అభివృద్ధిని గమనించాలన్నారు. జి.ఎస్.టి తగ్గింపు జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, సర్పంచ్ బొర్రా బుజ్జమ్మతెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, ఎం పి డి ఓ యాదగిరేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బోదిరెడ్డి త్రిమూర్తులు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు తాము సూరిబాబు, ఎం పి టి సి నల్లా సత్తిబాబు, గట్టు మాణిక్యం, వజ్రపు అప్పారావు, లొసుల రాజబాబు, బొర్రా నరేంద్ర, శెట్టి సుబ్బారావు, కేసిరెడ్డిశివ, బారంగి అనుదీప్, ఈరే రాజబాబు, సిడిపిఓ సుజాత, వ్యవసాయశాఖ అధికారి చక్రధర్, ఎం ఇ ఓ 2 తూము సూరయ్య రెడ్డి, ఎన్ ఆర్ జిఎస్ఎ పి ఓ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి మురళీ, ఐసీడియస్ సూపర్ వైజర్ అమ్మిరాజు, వర్కర్స్ పూర్ణిమ, రాజేశ్వరి, స్థానికులు పాల్గొన్నారు.



## చేతిలో ' బిఎస్ఎన్ఎల్ సెల్ '.. ఉపయోగం నిల్..!

### సిగ్నల్స్ లేక రీఛార్జ్ పేరుతో రూ.వేలల్లో నష్టపోతున్న వినియోగదారులు



కొయ్యూరు అక్టోబర్ 3 ప్రభాతవార్త

'చేతిలో బిఎస్ఎన్ఎల్ సెల్... అయినా ఉపయోగం మాత్రం నిల్ 'అనే చందంగా తయారయింది మండలంలోని బిఎస్ఎన్ఎల్ సెల్ వినియోగదారుల పరిస్థితి. మండల కేంద్రమైన రాజేంద్రపాలెంతో పాటు మండలంలోని ఆడాకుల, మంప తదితర పలు గ్రామాలలో బిఎస్ఎన్ ఎల్ అధికారులు సెల్ టవర్లు నిర్మించారు. దీనితో బిఎస్ఎన్ఎల్ సెల్ వినియోగదారుల సంఖ్య వేలల్లో ఉంది. అయితే నెల నెలా రీఛార్జ్, టాప్ అప్ ల పేరుతో రూ. వేలల్లో వినియోగదారుల నుండి గుంజుతున్న బిఎస్ఎన్ఎల్ అధికారులు, సిగ్నల్స్ ను మాత్రం సక్రమంగా ఇవ్వడం లేదు. సాంకేతిక లోపంతో సిగ్నల్స్ ఆగిపోయినా పునరుద్దించే నాధుడే కనబడలేదు. సెల్ టవర్ల వద్ద కనీసం జనరేటర్లు కూడా లేకపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోతే చాలు, వెంటనే బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ ఆగిపోతున్నాయి. గత కొన్ని రోజులుగా బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ సరిగా ఉండటం లేదు. దీనితో బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు సమాచార రాకపోకల సౌకర్యం కోసం జియో, ఎయిర్టెల్ తదితర నెట్వర్క్లపై ఆధార పడాల్సి వస్తుంది. కొంతమంది వినియోగదారులు ఇప్పటికే వేరే నెట్వర్కులకు మారిపోతున్నారు. బిఎస్ఎన్ఎల్ అధికారుల పరిస్థితి చూస్తుంటే, పరోక్షకంగా ప్రైవేట్ నెట్వర్కులను ప్రోత్సహించేలా ఉందని వినియోగదారులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఆ సంస్థ అధికారులు పట్టించుకొని సంకేతాలను పునరుద్ధరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

## గిరిజన రైతు కొడుకుకి రెండు ఉద్యోగాల్లో ఎంపిక.. గ్రామస్తులు సన్మానం

రాజవొమ్మంగి, అక్టోబరు 03, ప్రభాతవార్త



వంచంగి పంచాయితీ బలిజిపాడు గ్రామానికి చెందిన గిరిజన రైతు మిరియాల సోమరాజు, అమ్మాజీల రెండో సంతానమైన శివరామకృష్ణ ఒకే సారి రెండు ఉద్యోగాల్లో అర్హత సాధించారు. మెగా డిఎస్సీ ఓ ఎస్. జిటి, పోలీస్ కానిస్టేబుల్గా రెండు ఉద్యోగాల్లో ఎంపిక కావడంపై వైస్సార్సీపీ నాయకులు, గ్రామస్తులు శివరామకృష్ణను సన్మానించారు. వైస్సార్సీపీ నాయకులు కూంద్రు అర్జున్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. అభినందనలు తెలిపారు. మారు మూల గ్రామం నుండి ఎంపిక కావడం పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో కూంద్రు అర్జున్, జి.ఆదిలక్ష్మి టీచర్, కె.కరుణకుమార్ (ద్రైవజనులు), ఎం.శేఖర్ బాబు మాస్టర్ వారి దంపతులు. జి.దేవుడబ్బాయి, పీసా సెక్రటరీ ఎం.నల్లబ్బాయి, డి.ఇజ్రాయెల్, కె.రాంబాబు, ఎం.రాంబాబు, జి.రాంబాబు, డి.ప్రకాశం, మంపా నరసింహం, అంగన్వాడీ వర్కర్ దబ్బా దైవ కృపాలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్.జి.ఎస్.ఏ.నిధులు 32 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

### అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ లక్ష్యం - వనబసింగి పంచాయతీ సర్పంచ్ వి.లక్ష్మణ్



ముంచంగిపుట్టు అక్టోబర్ 3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం వనభసింగి పంచాయతీ గ్రామంలో స్థానిక సర్పంచ్ వండడేబు లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ మరియు ఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ.32 లక్షలతో పంచాయతీ భవనం నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. వి లక్ష్మణ్ సర్పంచ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర టీడీపీ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత అభివృద్ధి పనులు సరేవేగంగా జరుగుతుందని, పంచాయతీ భవనం లేక పంచాయతీ ప్రజలు అనేక ఇబ్బందులు పడే పరిస్థితి ఉండేదాని కానీ టీడీపీ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అంగన్వాడీ భవనానికి మోక్షం కలిగిందన్నారు. గత వైసీపీ జగన్ ప్రభుత్వం కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని కానీ టీడీపీ కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యలు తెలిసిన మరుక్షణమే సమస్యలను పరిష్కరించే గొప్ప ప్రభుత్వం కూటమి ప్రభుత్వామని అన్నారు, త్వరలోనే ఆటో డ్రైవర్లుకు రూ.15,000 వారి అకౌంట్లోలో జమ అవుతాయని, రాష్ట్ర ప్రజలందరు ఈ విషయాన్ని గమనించగలనీ అన్నారు. జనసేన అధ్యక్షులు ఆర్ శ్రవణ్కుమార్, ఉపాధ్యక్షులు పి కామేశ్వరరావు, సర్పంచ్ వి లక్ష్మణ్,మండల ఉప కార్యదర్శి బి రామారావు, జనసేన మండల కార్యదర్శి జి సతీష్,గ్రామ నాయకు జి.సోనాధోర్,జి ఆనంద్ బూత్ ఇంచార్జ్ పి.శంకర్,పంచాయతీ అధ్యక్షులు డి తిరుపతి,పీసా అధ్యక్షులు ఎం రామచంధర్,వార్డ్ మెంబర్ బి తిరుపతి, బి కుమారి, జి దశరధి,గ్రామస్తులు జి సింహాద్రి, కె వెంకట రావు, కె సీతారాం,ఎం శ్యామ్,వి కార్తీక్, కె ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఎన్ సూర్యనారాయణలు పాల్గొన్నారు.

## దుర్గాదేవిని దర్శించుకున్న పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణిశ్రీపూజ



పాడేరు,అక్టోబర్3, ప్రభాతవార్త:

విజయదశమి దసరా సందర్భంగా పాడేరు ఐటీడీఏ కాంప్లెక్సు సమీపంలో ఉన్న దుర్గాదేవి ఆలయాన్ని,అలాగే దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహాన్ని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా పీఓ తిరుమణి శ్రీ పూజ పేరిట పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు రొబ్బి రాము, నిర్వాహకులు పాల్గొన్నారు.

## నల్లగొండలో 'ఆది కర్మయోగి గ్రామసభ ..!



కొయ్యూరు అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని నల్లగొండ పంచాయతీ నల్లగొండలో శుక్రవారం 'ఆది కర్మయోగి' గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో బాల మురళీకృష్ణ, జీఎస్టీ అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలమురళీకృష్ణ మాట్లాడుతూ - పేద మధ్యతరగతి వర్గాలకు ఎల్పీజి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ బహుమతి ఈ సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పథకం అంటూ అభివర్ణించారు. జీఎస్టీ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోరారు.

## జాతిపిత స్వతంత్ర సమరయోధుడు



పాడేరు,అక్టోబర్3,ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పాడేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మగాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. జాతిపిత మహాత్మా గాంధీ మన భారతదేశానికి సేవలు అందించినటువంటి తెలియజేస్తూ ప్రపంచంలో ఎటువంటి ఆయుధాలు ఉపయోగించకుండా శాంతి కరుణ నినాదంతో మన భారతదేశానికి స్వతంత్రం కాపాడుతూ వీరాధివీరు డు మహాత్మా గాంధీ గురించి చాటిచెప్పారు. గాంధీజీ మన భారత దేశంలో కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు భారతదేశ రాష్ట్రాలన్నీ కూడా తన పాదయాత్రతో ప్రజలకు చైతన్యం చేస్తూ మనమందరం కూడా కలిసి బ్రిటిష్ వారిని తరిమికొట్టాలని ప్రతి ఒక్క భారతీయుడు మనసులో సంకల్పం తెచ్చినటువంటి మహానుభావుడు జాతిపిత మహాత్మ గాంధీ అని కొట్టగుల్లి సుబ్బారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఘా రెడ్డి రాము నాయుడు,వార్డ్ మెంబర్ రమేష్, వార్డు నెంబర్ అమరావతి, సచివాలయం సిబ్బంది పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన దేవి నవరాత్రులు ఉత్సవాలు

### ఊరేగింపుతో దుర్గాదేవి నిమజ్జనం



పాడేరు,అక్టోబర్3,ప్రభాతవార్త:

శ్రీశ్రీశ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో దేవి నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, రమాదేవి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు రామం పంతులు విశిష్ట పూజలను నిర్వహించి భక్తులందరికీ ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో మొట్టమొదటిసారిగా భవాని మారకారు భక్తులు విగ్రహాన్ని ఆవిష్కరించి గురుస్వామి అయినటువంటి ఏడుకొండలు విజయ్ మధు ప్రధానంగా వారి యొక్క పూజలను భక్తులందరికీ విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే అమ్మవారి విగ్రహాన్ని అనుపమహోత్సవాన్ని వందలాది భక్తులతో ఊరేగింపుగా నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, వైదేహి దంపతులు ఆలయ ఉపాధ్యక్షులు ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, భాగ్యలక్ష్మి దంపతులు, కమిటీ సభ్యులు దేశిది బాబూరావు, కోనేటి కోమాలి వెంకటరమణ, పతిక్రమూర్తులు, వంతెన రాజబాబు, కీముడు ప్రభాకర్, కాత్యాయని, గాయత్రి, దేవి, జ్యోతి, సత్యవతి, గీతారాణి, అధిక సంఖ్యలో భవానిమాలలు భక్తులు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం నిర్వహించారు.

## నూరుశాతం ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.. ఆదివాసీ నేత సిరిమల్లిరెడ్డి



రాజవొమ్మంగి, అక్టోబరు 3, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతంలో నూరుశాతం ఉద్యోగాలు ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆదివాసీ హక్కులు ఉద్యోగాల సాధన కమిటీ గౌరవ అధ్యక్షులు ఇ.సిరిమల్లిరెడ్డి అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగిలో సాధన కమిటీ అధ్యక్షులు జి.లోవప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా సిరిమల్లిరెడ్డి మాట్లాడుతూ మెగా డీఎస్సీ ప్రకటించిన చంద్రబాబు ప్రభుత్వం నూరు శాతం ఉద్యోగాలు మీకేనని హామీ ఇచ్చి ఆదివాసీలకు అన్యాయం చేయడం జరిగిందని అన్నారు. ఈ విషయమై పలుమార్లు ప్రభుత్వానికి విన్నపాలు సమర్పించినప్పటికీ కనీసం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో డిఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఆదివాసి అభ్యర్థుల తోనే చేపట్టాలని గత నెల 19వ తేదీన ఐటీడీఏ పిఓకు సమస్యను వివరించామన్నారు. ప్రభుత్వానికి విన్నవించు కోవడం జరిగిందన్నారు. ఈ నెల 13వ తేదీ లోగా ప్రభుత్వం మా సమస్య పరిష్కరించకపోతే ఆదివాసీల ఉద్యమం చేపడతామని అన్నారు. ఈకార్యక్రమంలో జి.లోవప్రసాద్, ఇ.సిరిమల్లిరెడ్డి, వంతు బాలకృష్ణ, టి. వరప్రసాద్, ఇ. వెంకటరమణ, పి.రాజకుమార్, డి.శ్రీనివాస్, సి.హెచ్.స్వామి పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా విద్యుత్ పునరుద్ధరణ : విద్యుత్ శాఖ ఎస్ఈ ప్రసాద్

పాడేరు,అక్టోబర్3, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పలు మండలలో ఇటీవల కురిసిన బారి వర్షాలకు విద్యుత్ స్తంబాలు, సింగెల్ పేస్ ట్రాన్స్ఫార్మర్లు నేలకొరిగాయి. చింతపల్లి, కొయ్యూరు, జి.మాడుగుల, పెదబయలు, అనంతగిరి, అరకు మండలాల్లో 30 గ్రామాల్లో విద్యుత్ సరపరకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ స్తంబాలు 11కేవి 21 నంబర్స్,ఎల్ టీ విద్యుత్ స్తంబాలు 33 నంబర్స్, 10 సింగెల్ పేస్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు మరమతులకు గురయ్యాయి. విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదిపదికన కూలిన విద్యుత్ స్తంబా లను, పాడైన ట్రాన్స్ఫార్మర్లను పునరిద్ధరిచడం జరిగిందనీ విద్యుత్ శాఖ (పాడేరు) జిల్లా సూపరైండెంట్ ఇంజినీర్ జి.ఎన్.ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారి వర్షాల సమయంలోను విద్యుత్ సిబ్బంది పాల్గొని సకాలంలో విద్యుత్ అంతరాయం లేకుండా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరా అందించటం జరిగిందనీ ఎస్ఈ ప్రసాద్ తెలిపారు.

## సచివాలయ సాంకేతిక సమస్యలు ఉంటే తెలుపండి : ఎమ్మెల్యే ఎం.శిరీషాదేవి

రాజవొమ్మంగి, అక్టోబరు 03, ప్రభాతవార్త




సచివాలయంలో పరిస్కారం కాని శాంకేతిక సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. శుక్రవారం కింద్ర గ్రామంలో సర్పంచ్ బూసరి సత్య నారాయణ అధ్యక్షతన ప్రత్యేకాదికారి టి.సూరయ్యరెడ్డి ఆధ్వర్యంలో ఆది కర్మ యోగి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ శాంకేతిక సమస్యతో భూమి ఎక్కువగా నమోదు కావడం వల్ల అనేక పథకాలను కోల్పోవడం జరుగుతుందన్నారు. రైస్ స్మార్ట్ కార్డులు పంపిణీ, జ్వరాలుపై అడగటం జరిగింది. శానిటేషన్ క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన కనీస సమస్యలు తెలిపితే ఆదికర్మ యోగిలో ప్రతిపాదనను అధికారులు తయారు చేసి పంపుతారని ఎంపిపి గోము వెంకటలక్ష్మీ అన్నారు. జిఎస్టీ తగ్గింపుపై ప్రజలకు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు వివరించారు. వై ద్య సిబ్బంది వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బూసరి సత్యనారాయణ, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, ఎంపిపి గోము వెంకటలక్ష్మీ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, పీసా కమిటీ గంపా నాగరాజు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, మండల జనసేన అధ్యక్షులు బోదిరెడ్డి త్రిమూర్తులు, బీజేపీ అధ్యక్షులు తాము సూరిబాబు, పంచాయితీ కార్యదర్శి రవికుమార్, సిడిపిఓ సుజాత, సూపర్ వైజర్ అమ్మిరాజు, ఎం.ఎల్.హెచ్. పి.బాగ్య, సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా లేక రోగులు అనేక ఇబ్బందులు

### సెల్ ఫోన్, టార్చ్ లైట్లు వెలుగులో వైద్య సేవలు

పాడేరు, అక్టోబర్3, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా లేక రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఐతే ఆస్పత్రి యాజమాన్యం జనరేటర్ వినియోగిస్తూ జనరేటర్లో అయిల్ అయిపోతే మళ్ళీ అయిల్ వేయడం ఆ సమయంలో ఆస్పత్రిలో ఉన్న రోగులకు అలాగే అత్యవసర వైద్యం కోసం వైద్య సిబ్బంది సెల్ ఫోన్ లేదా టార్చిలైట్ వెలుగ్గుల్లో వైద్య పరీక్షలు వైద్యం అందించిన దుస్థితి జిల్లా ఆస్పత్రిలో నెలకొంది. అల్లూరి సీతా రామరాజు జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రాత్రి అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుమారు గంటన్నరపాటు కరెం టు రాకపోవడంతో అత్యవసర విభాగం సహా అనేక వార్డుల్లో చీకటి వ్యాపించింది. ఈ సమయంలో డాక్టర్లు, సిబ్బంది మొబైల్ ఫోన్ లైట్తోనే చికిత్స అందించాల్సి వచ్చింది. ఆస్పత్రి అంతా చీకటి మాయం కావడంతో రోగులు, వారి బంధువులు భయాందోళనలకు గురయ్యారు. వైద్యసేవలు అంతరాయం కలగకుండా సమ యానికి జనరేటర్ వినియోగించకపోవడంపై రోగులు, వారితో ఉన్న బంధువులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### ఆస్పత్రి ఇంచార్జి డా.హేమలత దేవి వివరణ

తుఫాన్ ప్రభావం కారణంగా జిల్లా ఆస్పత్రిలో గురువారం నుంచి కరెంట్ సమస్య వచ్చిందని అయితే ఆస్పత్రి రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జనరేటర్తో ఆస్పత్రి నిర్వహణ (ఆపరేట్) చేస్తున్నామని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్, అండ్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. హేమలతాదేవి పేర్కొన్నారు. జనరేటర్ మూడు, నాలుగు గంటలకొక సారి హీట్ ఎక్కడం వలన జనరేటర్ను సుమారు గంట వరకూ అప్ జేస్తున్నామన్నారు. అయితే జనరేటర్ అప్ చేస్తున్న సమయంలో రోగులకు, అత్యవసర కేసులకు యిబ్బంది లేకుండా వైద్యులు, వైద్య సిబ్బంది ఆసమయంలో సెల్ఫోన్, టార్చి లైట్ సహకారంతో వైద్యసేవలు అందించటం జరుగుతుందన్నారు. గురువారం రాత్రి సుమారు 11గంటల బామయంలో జనరేటర్లో ఆయిల్ అయిపోవడంతో ఆయిల్ తీసుకురావడం సమయం పట్టిందని అసమయంలో రోగులకు ఇబ్బంది కలగకుండా సెల్ లైట్లు, టార్చ్ లైట్లు ద్వారా రోగులకు వైద్య సేవలు అందించటం జరిగిందన్నారు. తుఫాన్ కారణంగా ఆస్పత్రికి నుంచి కరెంట్ స్తంభానికి వెళ్లే విద్యుత్ వైర్లో ప్రాబ్లం రావడంతో విద్యుత్ శాఖ అధికారులకు సమస్య చెప్పడంతో ఆస్పత్రికి విద్యుత్ పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన ప్రయత్నిస్తున్నారని ఐతే రోగులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా జనరేటర్తో ఆస్పత్రి నిర్వహణ చేస్తున్నామని డా. హేమలతదేవి తెలిపారు. తుఫాన్, వర్షాల్లో విద్యుత్ సమస్యలు వస్తుంటాయని దీనికి ప్రజలు సహకరించాలని రోగులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమలతాదేవి పేర్కొన్నారు. కరెంట్ సమస్య పరిష్కారం కానుందన్నారు.

## హోంమంత్రి 'అనిత'కి నవభారత నిర్మాణం పుస్తకాన్ని బహూకరణ




నక్కపల్లి, అక్టోబర్3, ప్రభాతవార్త

విజయ దశమి సందర్భంగా గురువారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితలను నక్కపల్లిలో ఉన్న క్యాంప్ కార్యాలయం వద్ద రాష్ట్ర కిషన్ మార్చ ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు మర్యాద పూర్వకంగా కలిసి దేవీ పూజ అనంతరం ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన విషయం గుర్తు చేస్తూ పండిట్ దీన్ దయాళ్ జీ రచించిన నవ భారత నిర్మాతలు పుస్తకాన్ని అందజేశారు.

## హెటిరో బస్సును ఢీకొట్టిన అంబులెన్స్!

నక్కపల్లి, అక్టోబర్3, ప్రభాతవార్త




నక్కపల్లి జాతీయ రహదారిపై ఎలమంచిలి నుంచి మృతదేహంతో వస్తున్న ప్రైవేట్ అంబులెన్స్ ఎటిరో బస్సును అదుప తప్పి ఢీకొట్టిన ప్రమా దంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ అంబులెన్స్ మహారాష్ట్ర వెళ్లేందుకు గురువారం బయలు దేరింది. నక్కపల్లికి రాగానే ఆసుపత్రి వద్ద మలుపు తిరుగుతున్న హెట్టిరో ఉద్యోగులకు సంబంధించిన బస్ను గురువారం ఉదయం ఢీకొట్టింది. అంబులెన్స్లో ఉన్న మహారాష్ట్రకు చెందిన అర్జున్, దాదోసి, అనకాపల్లికి చెందిన శివశంకర్కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వీరిని ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడినుంచి అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు.

## 526 స్వయం సహాయక సంఘాలకు స్వయం ఉపాధి

### జిఎస్టిని భారీగా తగ్గించిన కేంద్రం, కూటమి ప్రభుత్వం -జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.జయరాజు



చింతపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త

స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్వయం ఉపాధి పథకంలో భాగంగా యూనిట్లు అందజేయడం జరుగుతందని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డా.వి.జయరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సబ్ డివిజన్ పరిధి పశుసంవర్ధకశాఖ వైద్యులు, ఉద్యోగులతో జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత మండల కేంద్రంలో ర్యాలీ చేశారు. అనంతరం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆశుసంవర్ధకశాఖ అధికారి మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గించి సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మేలు చేసిందన్నారు. పాలపై గతంలో ఐదుశాతం జీఎస్టీ ఉండేదని, ప్రస్తుతం ప్రభుత్వం పూర్తిగ తొలగించిందన్నారు. ఈమేరకు లీటరుకి రూ.మూడు తగ్గిందన్నారు. వెన్న, నెయ్యిపై గతంలో 12శాతం ఉన్న జీఎస్టీ ప్రస్తుతం 5శాతానికి చేసిందన్నారు. పాడి రైతులకు ఉపయోగపడే పాల క్యాన్లు, పాలు సేకరణ యంత్రాలు, దానా, మందులపై భారీగా ఉన్న జీఎస్టీని ప్రభుత్వం ఐదు శాతానికి తగ్గించిందన్నారు. నిత్యవసరాలు, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, చేపలు పెంపకంపై ప్రజలు ఉపయోగించిన యంత్రాలు, ఉత్తులపై జీఎస్టీని భారీగా తగ్గించిందన్నారు. అలాగే పశువుల వై చేసే బీమాపై కూడా జీఎస్టీనీ పూర్తి తొలగించిందన్నారు. అయితే బీమా పథకం మాత్రం యధాతధంగా ఉంటుందన్నారు. గతంలో బీమా ప్రీమియములు చెల్లించేవారని, ప్రస్తుతం జీఎస్టీ చెల్లించాల్సిన అవసరంలేదన్నారు. ప్రభుత్వం కల్పించిన జీఎస్టీ మినహాయింపై ప్రజలు ధన్యవంతులు కావాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల సమస్యలకు 526 స్వయంఉపాధి యూనిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. స్వయం సహాయ సంఘాల సభ్యుల విజ్ఞప్తి మేరకు దుక్కి తెద్దులు, పాడి గేదెలు, అవులు, జాతులు, కోళ్లు, అందిస్తున్నామన్నారు. కొన్ని ప్రాంతాల్లో వారికి అనుగుణంగా పెంపకం జరిగే వాటిని అడగడం జరిగిందని దాని విషయంలో పరిగణలోకి తీసుకుంటున్నామన్నారు. గతంలో లబ్దిదారులకు నగదు రూపంలో రుణాలు చెల్లించే వారమని, ప్రస్తుతం పశుసంవర్ధక శాఖ నేరుగా బ్యాంకుల ద్వారా రైతులకు కావలసిన వస్తువులను కొని స్తుందని ఆయన పేర్కొన్నారు. పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా.చంద్రశేఖరరావు, ఎంపీడీవో సీహెచ్ సీతా మహాలక్ష్మి, డా.లోకుల రమేష్, డా.చల్లంగి శాలిని, డా.సౌజన్యదేవి, పశు సంవర్ధకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## దసరా పండుగను పురస్కరించుకుని గిరిజనులకు తీపి మిఠాయిల పంపిణీ

చింతపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త



మండలంలోని ఆంధ్ర కాశ్మీర్ లంబసింగిలో సాన్ చారిటీ ఆధ్వర్యంలో గిరిజనులకు మిఠాయిలను పంచి ఆనందాన్ని నింపారు. ఈ సందర్భంగా ఫ్యాన్ చారిటీ ఫౌండర్ సూరెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఏజెన్సీ గిరిజన ప్రాంత వాసులకు వివిధ రూపాలుగా అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. విపత్తులు సంభవించిన సమయంలో నిత్యవసర వస్తువులు అందించడం, శీతాకాలంలో చలి ఎక్కువగా ఉండటం వల్ల గిరిజనులు చలి బారి నుండి తప్పించుకోవడానికి రగ్గులు, ఉన్ని వస్త్రాలు వంటివి అందిస్తున్నామన్నారు. చెడుపై మంచి విజయం సాధించింది అనేదానికి నిదర్శనంగా జరుపుకునే పండుగ దసరా అని పురస్కరించుకుని లంబసింగి వాసులకు తీపి మిఠాయిలను పంచడం జరిగిందన్నారు. సాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారికి సారే కార్యక్రమం

చింతపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త

చింతపల్లి మండల కేంద్రంలోని రంగా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీదుర్గా దేవి అమ్మవారి శరన్నవ రాత్రుల కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 9గంటలకు సారే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు ప్రతి ఏటా స్థానిక రంగా సెంటర్ వద్ద శ్రీ దుర్గా అమ్మవారిని ప్రతిష్టించి నిర్వాహకులు సాయం సత్య నారాయణ, వసుపరి హంసరాజు, వసుపరి శ్రీను, సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా పూజాధికాలు నిర్వహిస్తుం టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది రంగా సెంటర్ వద్ద ప్రతిష్టించిన అమ్మవారిని గ్రామంలోని భక్తులు యావన్మంది విచ్చేసి ఘనంగా పూజాదికాలు నిర్వహించి దుర్గామాత ఆస్సీసులు పొందారు. కాగా శనివారం ఉదయం 9 గంటలకు అమ్మవారి సారే కార్యక్రమం నిర్వహించబడనని అనంతరం 12 గంటల నుండి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించబడనని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులందరూ విశేషంగా పాల్గొని కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్

ఎలమంచిలి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



గాంధీ జయంతి సందర్భంగా అచ్యుతాపురం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గాంధీజీ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ అహింస మార్గంలోనే దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన మహనీయుడు గాంధీజీ అని అన్నారు. ప్రపంచానికి గాంధీజీ ఆదర్శనీయమని అన్నారు. గాంధీజీని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గాంధీజీని స్ఫూర్తిగా తీసుకోవాలి : ప్రగడ నాగేశ్వరరావు



ఎలమంచిలి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

నియోజకవర్గ అచ్యుతాపురంలోని వికలాంగుల ఇంటిగ్రేట్ ఆశ్రమ పాఠశాలలో మహాత్మా గాంధీజీ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి కూడా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రకట నాగేశ్వరావు మాట్లాడుతూ యువత గాంధీజీని స్ఫూర్తిగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్నాయక్, పుర్రె రవి, చొప్ప తాతారావు, గుర్రం గోవిందు పాల్గొన్నారు.

## వైయస్ఆర్సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్గా ఎంపీపీ బోదుపు గోవింద్

ఎలమంచిలి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



వైయస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం పార్టీకి సంబంధించిన కీలక పదవులను ప్రకటించారు. ఎలమంచిలికి చెందిన సీనియర్ నాయకులు ఎంపీపీ బోదుపు గోవిందుకు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్గా నియమించారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్గా ఎన్నికైన గోవిందుకు పలువురు వైసీపీ నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోధపు గోవింద్ మాట్లాడుతూ అధినేత జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీని మరింత బలోపేతంగా దిశగా తీసుకువెళ్లి రాబోయే ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.

## నూతన దుకాణాలను ప్రారంభించిన పప్పల చలపతిరావు



ఎలమంచిలి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

నియోజకవర్గ రాంబిల్లి మండలం హరిపురం గ్రామంలో రాష్ట్ర కార్యదర్శి యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు నూతన దుకాణములను బుధవారం సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కరణం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

ఎలమంచిలి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



పట్టణంలోని గాంధీ జయంతి సందర్భంగా రైల్వే స్టేషన్ రోడ్డు వద్ద గాంధీజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బండారు సత్య బంగారు శెట్టి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుప్త, బంగారు శెట్టి మాట్లాడుతూ యువత గాంధీజీని ఆదర్శంగా అహింస సత్య మార్గంలో నడవాలని సూచించారు. గాంధీజీ లాంటి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని తద్వారా దేశ ఉత్తమ పౌరుడుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరం కాదు.. ప్రగడ నాగేశ్వరరావు



ఎలమంచిలి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

నియోజక వర్గంలో అచ్చుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ గూగుల్ను అడ్డుకునేందుకు వైసిపి పార్టీ మాస్టర్ ప్లాన్ వేసి అడ్డంగా దొరికిపోయిందని, ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ మ్యాప్‌పై నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రపంచ పఖ్యాత కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చిందని, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకు రావాలి.. తద్వారా రాష్ట్ర అభివృద్ధిని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే, వాటిని అడ్డుకోవడం కోసమే పనిగా వైసిపి పార్టీ వ్యవహరిస్తుందని, రాష్ట్ర అభివృద్ధిలో పాల్పంచుకోవడానికి వచ్చిన టిసిఎస్‌ను అడ్డుకునేందుకు వైసిపి నేతలు పావులు కదిపారని, టిసిఎస్ స్థాపనకు ప్రభుత్వం ఎకరా 99 పైసలకే భూమి కేటాయిస్తే దానిపై హైకోర్టుకు వెళ్లి అబాసు పాలయిందని, నేను టిసిఎస్ భవన కట్టడం పూర్తి అయిందని త్వరలో సంస్థ కార్యకలాపాలు మొదలు చేస్తారని, నేడు అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా విశాఖకు మరో దగ్గర గూగుల్ ను రప్పించడానికి యువ నాయకులు రాష్ట్ర మంత్రి లోకేష్ నేతృత్వంలో ఐటి శాఖ అహర్నిశలు కష్టపడి పని చేస్తుందని, చివరకు ఆరు బిలియన్ డాలర్లు పెట్టుబడితో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ సంస్థ ముందుకు వచ్చిందని, భీమిలి నియోజవర్గంలో తుర్లవాడలో గూగుల్ స్టేటస్ సెంటర్ ఏర్పాటుకు రైతుల నుంచి భూములు సేకరించి 200 ఎకరాల కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మార్కెట్ ధర ప్రకారం ఎకరాకు 12 లక్షలు ప్రకటించిన రైతులు విజ్ఞప్తి మేరకు ఎకరాకు రెండు 2.55 లక్షలు పెంచి ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, పెంచిన దానితో కలిపి మార్కెట్ ధర 19.55 లక్షలకు అంటే భూసేకరణ చట్ట ప్రకారం 2.5 రెట్లు పరిహారంగా ప్రభుత్వం ఇచ్చేందుకు పెద్ద మనసుతో ముందుకు వచ్చిందని, భూ సేకరణకు ఇబ్బందులు తొలగిపోయాయని, గూగుల్ భావిస్తున్న తరుణంలో రైతుల ముసుగులో వైసీపీ నేతలు కోర్టులో కేసులు వేసారని, వైసీపీ నేతలు వారి బినామీ పేర్లతో ఉన్న భూమిని కాపాడటంతో పాటు విశాఖకు గూగుల్ సంస్థ వస్తే రాష్ట్ర అభివృద్ధిని ఆపడం ఎవరి తరం కాదని భావించి అడ్డుకునే ప్రయత్నం మొదలుపెట్టారని, ఆనంద పురం, పద్మనాభం, పెందుర్తి, భీమిలి మండలాల పరిధిలో జగన్ హయాంలో కొందరు వైసీపీ నేతలు, వైసిపి సన్నిత ప్రభుత్వ అధికారులు బినామీల పేర్లతో పెద్ద ఎత్తున డి పట్టా భూములను కొనుగోలు చేశారని, ఐదేళ్ల వైసీపీతో అండ కీలక పోస్టులో పనిచేసిన ఒక ప్రభుత్వ అధికారి కొందరు బినామీ పేర్లతో 300 ఎకరాల్లో పాగా వేశారని, ఉత్తరాంధ్ర వైసీపీ పెద్దలు కూడా తమ బినామీ పేర్లతో ఎస్సీలకు చెందిన డీ పట్టాలు 100 ఎకరాలకు కొనుగోలు చేసి ఒప్పందాలు చేసుకున్నారని, ప్రస్తుతం గూగుల్ సంస్థకు ప్రభుత్వం కేటాయించాలనుకున్న భూమి కూడా అవే కావడంతో వైసీపీ బినామీలు గూగుల్‌ను అడ్డుకున్నందుకు కోర్టుకు ఎక్కారని, చనిపోయిన ఓ రైతు పేరుతో కేసు వేయడంతో వైసిపి కుట్ర బట్టబయలు అయిందని, వైసీపీ నేతలు ఎన్ని అడ్డంకులు సూచించిన ఎన్ని కుట్రలు పడిన రాష్ట్ర అభివృద్ధిని ఎవరు ఆపలేరని, ప్రజల ఆశీర్వాదం, భవిష్యత్తు తరాల ఆకాంక్షలతో రాష్ట్రం ముందుకు వెళుతుందని గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రగతిని ఎవరు అడ్డుకోలేరని, గూగుల్, టీసిఎస్, కాగ్నిజెంట్, యాక్షమాచర్ రాకతో ఐటీ హబ్‌గా విశాఖ వెలగ ఉందని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీల తులసీరామ్, కాండ్రేగుల అప్పారావు, క్లస్టర్ ఇంచార్జ్ యాండ్రా అప్పలనాయుడు, లాలం రాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం పడితే మా పరిస్థితి ఇంతేనా...



ఎలమంచిలి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

నియోజకవర్గం అచ్చుతాపురం మండలం మల్లవరం శివారు గ్రామం నరేంద్రపురం గ్రామానికి చెందిన రోడ్డు పరిస్థితి చాలా దారుణంగా ఉంది అంటూ అధికారుల కు నాయకులకు తెలిపిన ఇప్పటి వరకు స్పందనలేదని ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు. వర్షం పడితే మా పరిస్థితి ఏమిటి అంటూ ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి రోడ్లను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు నాయకులకు దృష్టికి తీసుకెళ్లామని రోజులు గడిచిపోతున్న రోడ్డుకి మోక్షం కలగలేదని, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తక్షణం స్పందించి మా గ్రామానికి గుంతల పడిన రోడ్డును బాగు చేయాలంటూ కోరుతున్నారు.

## నామవరంలో దివంగత మహానటి సావిత్రి సాంస్కృతిక కళ్యాణ వేదిక నిర్మాణం

### బ్యానర్‌ను ఆవిష్కరించిన జనసేన నాయకులు గెడ్డం బుజ్జి

పాయకరావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని నామవరం గాంధీనగర్‌లో దివంగత మహా నటి సావిత్రి అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో సావిత్రి సాంస్కృతి కళ్యాణ వేదిక నిర్మాణం చేపట్టినట్లు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మండలంలోని గుంటపల్లిలో తన స్వగృహం వద్ద సావిత్రి అభ్యుదయ సేవా సంఘం సభ్యులతో కలిసి బ్యానర్ను ఆవిష్కరించారు. ఈ కళ్యాణ వేదికను నవంబర్ ఒకటవ తేదీ (శనివారం) ఉదయం 9.45 నిమిషాలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. సకల సదుపాయాలతో నిర్మించ తలపెట్టిన ఈ కళ్యాణ వేదికను నామవరం పరిసర ప్రాంతంలోని నిరుపేద కుటుంబాల పిల్లలు కళ్యాణోత్సవాలకు వినియోగిస్తారని జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో దివంగత మహా నటి సావిత్రి అభ్యుదయ సేవా సంఘం సభ్యులు గెడ్డం వెంకటేశ్వరరావు గాంధీ, నాగం వెంకటలక్ష్మి, ఐసరపు తాతారావు, గదుల లోవరాజు, కొత్తపల్లి చిట్టిబాబు, పల్లి దుర్గారావు, తాకాసి రవిచంద్ర పాల్గొన్నారు.

## జి.ఎస్.టి.పై విద్యార్థులకు అవగాహన



(నక్కపల్లి, ప్రభాతవార్త)

జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్లో హెచ్.ఎమ్ ఎస్.జయశ్రీ ఆధ్వర్యం లో వస్తు, సేవల పన్నులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వస్తుసేవలపన్ను అనేది భారతదేశంలో అనేక విడివిడి పన్నులను ఒకే పన్నులో విలీనం చేసే పన్నుల వ్యవస్థ అని, 2022లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల తగ్గింపు విధానం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పన్నుల చెల్లింపులో పూర్తి పారదర్శకత విధానం అమలు కావడమేకాక సామాన్య వ్యక్తి కూడా సరకులను కొనుగోలు చేయడంలో లాభదాయకంగా ఉండేలా ఈ విధానం ప్రవేశ పెట్టడం అభినందనీయమన్నారు. పన్నుల సరళీకరణ వలన ధరలు తగ్గే వీలున్నదని, చాలావరకూ వస్తువుల ధరలు తగ్గడంవలన వారి ఆదాయంలో పన్నులు పోను ఖర్చుచేయడానికి డబ్బు ఉండే వీలున్నదని ఆమె అన్నారు. తెలుగు ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, ఎస్.పాల్గుణరావు, వి. పద్మావతి, శ్రీదేవి, రమేష్‌బాబు, నాగేశ్వరరావు విద్యార్థులకు వస్తు సేవల పన్నులపై అవగాహన కల్పించారు.

## మహాత్ముడు స్ఫూర్తితో బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేకంగా పోరాడుతాం..

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని రాజయ్య పేట గ్రామంలో బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేయాలని కోరుతూ గత పంతొమ్మిది రోజులుగా మత్స్యకారులు నిరసన చేపట్టారు. గురువారం స్వాతంత్ర్య సమర యోధులు, జాతిపిత మహాత్మాగాంధీ నూట యాభై ఆరవ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆనాడు మహాత్ముడు దేశ స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలకు వ్యతిరేకంగా పోరాడి స్వాతంత్ర్యం సాధించారో అదే విధంగా మత్స్యకారులు ఉపాధికి, ప్రాణాలకు, పర్యావరణానికి నష్టం కలిగించే బల్క్ డ్రగ్స్ పార్కు వ్యతిరేకంగా మహాత్ముడు స్ఫూర్తితో పోరాడుతామని తెలిపారు. ఇది మా మత్స్యకారుల జీవితాలకు సంబంధించిన పోరాటమని ప్రాణాలైనా అర్పిస్తాము కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటును ప్రభుత్వం చేపట్టకూడదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బాబ్జీ, పి.తాతీలు, ఎ.నాగేష్, జి.సోమేశ్వరరావు, నానాజీ, పి.నల్ల, నరేష్, కాశీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పేట విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తు పనులు పలు గ్రామాలకు విద్యుత్‌కు అంతరాయం

పాయకరావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మండల కేంద్రం పాయకరావుపేటలో గల 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు 33 కెవిఎ మరమ్మత్తు పనుల కారణంగా మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలిగే వీలున్నదని అనకాపల్లి ఏపీఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియచేసారు. ఇక్కడ గల 33/11కెవిలో మరమ్మత్తు పనుల కారణంగా మండలంలోని సత్యవరం, శ్రీరాంపురంలలో గల 33/11కెవి సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగే అవకాశం ఉందన్నారు. ఇందులో మండలంలోని మంగవరం, సత్యవరం, పెంటకోట, పెద్దిరాజుపాలెం, గోపాలపట్నం, ఆరట్లకోట, కుమారపురం, వెంకటనగరం, రాజానగరం, పాల్మాన్‌పేట, రత్నాయ్‌పేట, కొత్తయ్యపేట, ఈదటం, చిన్న కండిపూడి, పెద్ద కండిపూడి, రాజగోపాలపురం, శ్రీరాంపురం, కేశవరం, రాజవరం, గుటపతినగరం, పెదరామభద్రపురం పాక్షిక గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగవచ్చని తెలియజేశారు. కావున ఈ ఒక్కరోజు వ్యవసాయ మోటార్లకు (బోర్లు) విద్యుత్ సరఫరా సమయాలను మార్పు చేస్తూ ఉదయం 4గం. నుండి 9గం. వరకు, మధ్యాహ్నం 1గం. నుండి 5గం. వరకు విద్యుత్ సరఫరా చేస్తారని అనకాపల్లి ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ ద్వారా తెలియచేసారు.

## ప్రభుత్వం స్పందించాలి- బల్క్ పార్క్ రద్దు చేయాలి

### వైకాపా రాష్ట్ర నేత, మాజీ ఎమ్మెల్యే "చెంగల" సంఘీభావం కంచాలతో భిక్షాటన చేస్తూ వినూత్నంగా నిరసన తెలిపిన మత్స్యకారులు.!



(నక్కపల్లి, ప్రభాతవార్త)

బల్క్ పార్కు వ్యతిరేకంగా మత్స్యకారులు వివిధ ప్రజాసంఘాలు వారికి మద్దతుగా రాజకీయ పక్షాలు చేస్తున్న ఆందోళన శుక్రవారం నాటికి 20 రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయడం వలన మత్స్యకారులకు సముద్రం దూరం అవుతుందని వినూత్న నిరసన భిక్షాటన ద్వారం నిరసన తెలియజేశారు. 20వ రోజు చేస్తున్న దీక్ష శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెంగల వెంకటరావు సందర్శించి వారికి మద్దతు తెలిపారు. వారితోపాటు వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి.బాబ్జిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెంగల వెంకటరావు మాట్లాడుతూ మత్స్యకారులు ఇప్పటికే రాజయ్యపేట గ్రామాన్ని ఆనుకొని ఔషధ పరిశ్రమ ఏర్పాటు చేశారని, ఈ కంపెనీ 2007లో ఉత్పత్తి ప్రారంభించారని, ఈ 18 సంవత్సరాల కాలంలో డ్రగ్ కంపెనీలో వాడే వ్యర్థ రసాయన జలాలు సముద్రంలో వదలడం వలన చేపలు చనిపోయి ఇక్కడ వేట సాగక గ్రామాలు ఖాళీ చేసి వలసలు పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులు పూర్తిగా ఉపాధి కోల్పోయి పదివేల మంది నివసిస్తున్న రాజయ్యపేట గ్రామాన్ని ఖాళీ చేసి వెళ్లి పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, అంతేకాకుండా ఈ గ్రామంతో పాటు ఈ చుట్టూ పక్కల ఉన్న గ్రామాల్లో జల, వాయు కాలుష్యం వలన అనేక రకాల వ్యాధులు బారిన పడే ప్రమాదం ఉందని, రాజయ్యపేట పరిసర ప్రాంతాలలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయవద్దని, 2025 సెప్టెంబర్ 14వ తేదీ నుండి నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బల్క్ డ్రగ్ పార్క్ ఇక్కడ ఏర్పాటు చేయమని చెప్పేవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాసులమ్మ, మత్స్యకార నాయకులు పిక్కి స్వామి, సోములు, సూరిబాబు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## హెూం మంత్రి అనిత నివాసం వద్ద దుర్గాష్టమి పూజ..

### ఘనంగా దసరా పండుగ.. గ్రామాల్లో ప్రత్యేక పూజలు..

నక్కపల్లి, ప్రభాతవార్త



దసరా పండుగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాహనాలకు పూజలు చేశారు. ఈ మేరకు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఇంటి వద్ద ఆయుధాలకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా పెద్ద ఎత్తున ఊరేగింపులు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాలు చేశారు. రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం ప్రజలకు క్షేమం కలగాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పాయకరావుపేట నియోజకవర్గం చెందిన కూటమి నాయకులతో పాటు పోలీసు అధికారులు ఉన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో "దెందుకూరి"

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని చుక్కల వాణి లక్ష్మీపురం గ్రామంలో పారిశుధ్య పనులను ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు శుక్రవారం ఉదయం పరిశీలించారు. గ్రామంలో ఎక్కడ కూడా తడి పొడి చెత్త ఉండడానికి వీలులేదని గ్రామస్తులకు సూచించారు. గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా రహదారులతో సహా వీధుల్లో కూడా శుభ్రంగా ఉంచుకుంటే మంచిదని ఆయన సూచించారు. అనంతరం వాటర్ ట్యాంకులను పరిశీలించి క్లోరినేషన్ చేయించారు. ఆయనతోపాటు కార్యదర్శి ఉన్నారు.

## జిఎస్టి తగ్గింపుపై గ్రామాల్లో విస్తృత ప్రచారం

(నక్కపల్లి, ప్రభాతవార్త)




జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు శుక్రవారం ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో వస్తు,సేవల పన్నులపై అవగాహన కార్యక్రమం మండలంలోని నెల్లిపూడి గ్రామంలో నిర్వహించారు. వస్తుసేవలపన్ను అనేది భారతదేశంలో అనేక విడివిడి పన్నులను ఒకే పన్నులో విలీనం చేసే పన్నుల వ్యవస్థ అని, 2022లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల తగ్గింపు విధానం ప్రవేశపెట్టడం జరిగిందని కరపత్రాలు అందజేస్తూ ఇంటింటికి ప్రచారం చేశారు. ప్రధానంగా చేనేత కార్మికులకు ప్రభుత్వం కల్పించిన గొప్ప అవకాశాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల చెల్లింపులో పూర్తి పారదర్శకత విధానం అమలు కావడమేకాక సామాన్య వ్యక్తి కూడా సరకులను కొనుగోలు చేయడంలో లాభదాయకంగా ఉండేలా ఈ విధానం ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. పన్నుల సరళీకరణ వలన ధరలు తగ్గే వీలున్నదని, చాలావరకూ వస్తువుల ధరలు తగ్గడంవలన వారి ఆదాయంలో పన్నులు పోను ఖర్చుచేయడానికి డబ్బు ఉండేవీలున్నదని అన్నారు. ఏపీఎం శ్రీనివాసరావు, కార్యదర్శి సత్యం డ్వాక్రా మహిళలు ఉన్నారు.

## వేంపాడులో అమ్మవారికి ప్రత్యేక పూజలు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేంపాడు గ్రామంలో ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మేరకు ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారు విశేష అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు) కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక సారెను సమర్పించారు.

## డ్వాక్రా మహిళలకు జీఎస్టీపై అవగాహన

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలో వెలుగు కార్యాలయంలో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్"కార్యక్రమంలో పైన మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ దెందుకూరి సీతారామరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ పైన డ్వాక్రా మహిళలకి నిత్యావసర సరుకులు పైన నెలకు దాదాపు 1200వరకు మిగులు ఉంటుందని, సంవత్సరానికి 14,647 వరకూ ఆదా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసరావు, ఏపీవో భాగ్యలత, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## పారా వాలీబాల్ వరల్డ్ కప్‌కు ఎంపికైన సోముదేవపల్లి వాసి అన్నం గణేష్‌ను అభినందించిన జనసేన నాయకులు గెడ్డం బుజ్జి

పాయకరావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త

అమెరికాలో జరగనున్న పారా వాలీబాల్ వరల్డ్ కప్‌కు ఎంపికైన ఎస్.రాయవరం మండలం సోముదేవపల్లి గ్రామానికి చెందిన అన్నం గణేష్‌ను నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి అభినందించారు. మండలంలోని గుంటపల్లిలో గల అభిమాన జనసేన నేత బుజ్జి గృహానికి శుక్రవారం విచ్చేసిన పారా వాలీబాల్ క్రీడాకారుడు గణేష్‌ను ఆయన శాలువాతో సత్కరించి నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ చిన్ననాటి నుంచి పారా వాలీబాల్ క్రీడలలో ఆసక్తితో శ్రమిస్తున్న గణేష్ భారత జట్టుకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. అక్టోబర్ 12 నుంచి అమెరికలో జరిగే పారా వాలీబాల్ వరల్డ్ కప్‌లో రాణించి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు. వరల్డ్ కప్‌కు ఎంపికైన వాలీబాల్ క్రీడాకారుడు గణేష్‌కు ప్రభుత్వం నుంచి కూడా ప్రోత్సాహం అందేలా చూస్తానని జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకులు గెడ్డం ఆకాష్ బాబు,ఎస్.రాయవరం మండల యూత్ అధ్యక్షుడు లింగంపల్లి జ్యోతి కుమార్, మండల జనసేన నాయకులు టి.అరవింద్, వినోద్ రాయల్స్, మాలేం రాజు, వీసం సాయి పాల్గొన్నారు.



## భూలోకమాంబ అమ్మవారి ఉత్సవరాట వేసిన ఆడారి ఆనంద్ కుమార్



ఎలమంచిలి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

పట్టణంలోని భూలోకమాంబ ఆలయం వద్ద ప్రతి సంవత్సరం దీపావళి నుండి నాగలి చవితి వరకు జరిగే భూలోకమాంబ ఉత్సవాలలో భాగంగా గురువారం భూలోకమాంబ అమ్మవారి ఆలయం వద్ద ఉత్సవరాటను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ వేశారు. ఈ సంవత్సరం అమ్మవారి ఉత్సవాలు మరింత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్ల కొండబాబు, ఆడారి సత్యనారాయణ, రాజు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారులు భరత నాట్యం

అనకాపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



స్థానిక గవరపాలెం పార్క్ సెంటర్‌లో దివంగత ప్రముఖ శిల్పి పీలా రమేష్ స్మృత్యర్థం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులు చేసిన భరత నాట్యాలు అలరించాయి. ముందుగా పీలా రమేష్ విగ్రహానికి ప్రముఖులు నివాళులు అర్పించారు. అనంతరం గవరపాలెంకు చెందిన సిరి స్పందన నృత్యాలయంకు చెందిన చిన్నారులు అద్భుత ప్రదర్శనలు ఇచ్చారు. ముఖ్యంగా ఐదేళ్ల చిన్నారుల నృత్యాలకు ప్రశంసల వర్షం కురిసింది. చదువుతో పాటు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలైన నృత్యాలను విద్యార్థులకు నేర్పిస్తున్న సిరి స్పందన నృత్యాలయంకు చెందిన శిక్షకులను అభినందించారు.

## గూగుల్‌ను అడ్డుకునేందుకు జగన్ వేసిన మాస్టర్ ప్లాన్ ఫెయిల్



అనకాపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన గూగుల్ కంపెనీని అడ్డుకునేందుకు జగన్ వేసిన మాస్టర్ ప్లాన్ అట్టర్ ఫ్లాప్ అయిందని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువకులకు యువతలకు ఉద్యోగాలు ఇవ్వాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఉందని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తలంపుతో నిరంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేసి పరిశ్రమలు తీసుకు రావడానికి శత విధాల ప్రయత్నం చేస్తుంటే అభివృద్ధి నిరోధకుడు జగన్ రెడ్డి గ్యాంగ్ కోర్టుల్లో కేసులు వేసి, అమరావతి నిర్మాణం జరగకుండా ప్రపంచ బ్యాంకుకు ఫిర్యాదులు, సింగపూర్ ప్రభుత్వానికి అమరావతిలో పెట్టుబడులు పెట్టవద్దని మెయిల్స్ చేస్తూ రాష్ట్రానికి నష్టం కలిగిస్తున్న జగన్ రెడ్డి రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. విశాఖను ఐటి హబ్‌గా మార్చాలని ఉద్దేశంతో ప్రముఖ కంపెనీలైన టిసిఎస్ కంపెనీకు ఎకరాకు 99 పైసలు భూములు కేటాయించినందుకు వైసీపీ సైకోలు హైకోర్టును ఆశ్రయించారని, హైకోర్టు జడ్జి చేత చివాట్లు తిన్నప్పటికీ వీరికి బుద్ధి రాలేదని, విశాఖకు గూగుల్ డేటా సెంటర్‌ను తీసుకురావడానికి నారా లోకేష్ అహర్నిశలు కష్టపడి 55000 కోట్లు పెట్టుబడితో అతి పెద్ద డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ సంస్థ ముందుకు వచ్చిందని అన్నారు. జగన్ రెడ్డి గ్యాంగ్ భీమిలి నియోజకవర్గంలో తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు రైతుల నుండి 200 ఎకరాలు సేకరించడానికి నిర్ణయించిందని, మార్కెట్ ధర ప్రకారం ఎకరాకు 17 లక్షలు మొదట ప్రకటించిన రైతులు విజ్ఞప్తి మేరకు ఎకరాకు 2,55,000 పెంచారని మొత్తంగా ఎకరాకు 19,55,000 పెద్ద మనసుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు వచ్చినందుకు అభినందించవలసింది పోయి భూసేకరణకు ఇబ్బందులు తొలిగిపోయనే దురుద్దేశంతో రైతుల ముసుగులో చనిపోయిన వారితో హైకోర్టులో కేసులు వేశారని అన్నారు. వైసిపి నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఎన్ని కుట్రలు పన్నిన పన్నిన రాష్ట్ర అభివృద్ధిని ఎవరూ ఆపలేరని, గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రగతిని ఎవరు అడ్డుకోలేరని, అరచేతిని అడ్డం పెట్టుకొని సూర్యకాంతి ఆపలేరు అన్నట్టుగా విశాఖ మహా నగరానికి గూగుల్ డేటా సెంటర్, టిసిఎస్, కాగ్నిజెంట్, యాక్సింజర్, రాకతో ఐటి హబ్‌గా మరో సిలికాన్ వ్యాలీగా విశాఖ మహానగరం వెలగనుందని నాగ జగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ ఉపాధ్యక్షులు బొడి వెంకటరావు, ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ పాల్గొన్నారు.

### నేడు ఏ ఎల్ పురంలో...స్పీకర్ అయ్యన్న చేతుల మీదుగా

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ప్రారంభం

గొలుగొండ అక్టోబర్ 3, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సాఫ్ట్ బాల్ పోటీలను అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ ఎల్ పురం హైస్కూల్లో శనివారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్యఅతిథిగా ప్రారంభమవుతున్నాయి. ఈ మేరకు శుక్రవారం హైస్కూల్లో ఆటలు పోటీలకు సిద్ధమవుతున్న గ్రౌండ్‌ను నర్సీపట్నం డి.ఎస్. పి శ్రీనివాసరావు రూరల్ సీఐ రేవతమ్మ పరిశీలించారు. 4,5,6 తేదీల్లో రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహణకు హై స్కూల్ వేదికగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలకు ముఖ్య అతిథిగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎంపీ సీఎం రమేష్, డిజిపి, డిఐజి, జిల్లా పోలీసు యంత్రాంగం పాల్గొంటున్నారని అన్నారు. 13 జిల్లాల నుండి బాలురు, బాలికల విభాగాల నుండి 26 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. వీరికి అన్ని వసతి సౌకర్యాలు ఏర్పాట్లు సిద్ధమయ్యాయని స్థానిక ఎస్ఐ తారకేశ్వరరావు, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు చిటికెల తారక వేణుగోపాల్ ఆటల పోటీలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారని అన్నారు.

## జీఎస్‌టి సంస్కరణలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..



గొలుగొండ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల విధానంలో జిఎస్‌టి మార్పులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని జిఎస్‌టి ఓ.వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలో నిర్వహించిన జిఎస్టి సంస్కరణలపై సమావేశం ర్యాలీలో ఆయన పాల్గొని ప్రస్తుతం అమలు జరుగుతున్న పన్నుల విధానంపై వివరించారు. ప్రస్తుతం 18, 5%లుగా పన్నుల విధానం ఉందని 30 శాతం నుండి ఈ విధానాన్ని కుదించారని తెలిపారు. ప్రతి వినియోగదారుడు నూతన జిఎస్‌టిపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రధానంగా వ్యవసాయ రంగానికి ఎంతో మేలు జరుగుతుందని కొత్త విధానంలో రైతులకు అవసరమయ్యే అన్ని రకాల పనిముట్లపై పన్ను 5శాతం తగ్గించారని మండల టిడిపి పార్టీ మాజీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. ప్రతి గ్రామ సచివాలయాల్లో జిఎస్టి విధానంపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఏవో సుధారాణి తెలియజేశారు. అనంతరం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి నూతన విధానాలపై వివరిస్తూ సంస్కరణలపై నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు, ఏపిఎం కరుణానిధి, అన్ని శాఖల అధికారులు, సర్పంచ్ కసిపల్లి అప్పారావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, మండల యూత్ ఉపాధ్యక్షుడు గండేపల్లి రాము, మాజీ అధ్యక్షుడు గెడ్డం ఆనంద్, మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు, గెడ్డం సత్యనారాయణ, గెడ్డం నానాజీ, కోటమి నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణుల కోసం ప్రత్యేక పూజలు

అనకాపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



మానవ సేవే... మాధవ సేవ అంటూ గర్భిణీ స్త్రీలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం విశేషం. సబ్బవరం మండలం, చిన మల్లాం గ్రామంలో దేవీ నవరాత్రు లలో భాగంగా శ్రీ చక్ర మేరువుకు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా 23 మంది గర్భిణీ స్త్రీలకు సుఖ ప్రసవం, ఆయురారోగ్యాలు కలగాలని ప్రత్యేక పూజలు చేసినట్లు లలితాదేవీ ఉపాసకురాలు తాటికొండ సరస్వతీ శ్రీలక్ష్మీ తెలిపారు.

## బోల్తాపడ్డ చేపల బోటు వేటకు వెళ్లిన వ్యక్తి గల్లంతు... మృతి

ఆరిలోవ, అక్టోబర్ 3, ప్రభాతవార్త



తన స్నేహితులతో కలిసి చేపల వేటకు వెళ్లిన గరికిన నూకరాజు (36) అనే వ్యక్తి శుక్రవారం ఉదయం 3 గంటల సమయంలో బోటులో చేపల వేటకు వెళ్లారు. ఈ క్రమంలో వేటకు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో ఒడ్డుకు చేరేసరికి బోటు అలలో తాకిడికి ఒక్కసారిగా బోల్తా పడడంతో నూకరాజు 10.30 గంటల సమయంలో గల్లంతయ్యాడు. గల్లంతైన నూకరాజును తన స్నేహితులు, బంధువులు కలిసి సుమారు రెండు గంటల పాటు వెతికి సాగారు. సుమారు 12:30 గంటలకు సముద్రపు అలలపై తేలాడుతూ కనిపించడంతో గ్రామస్తులైన గరికిన నర్సింగ్, అప్పలరాజు మృతదేహాన్ని ఒడ్డికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న ఆరిలోవ పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం నూకరాజు మృతదేహాన్ని కేజీహెచ్‌కి తరలించారు. ఈ కేసును సీఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

4-10P□g7exHMNWJQE.qxd:4-10P□g7exHMNWJQE.qxd 1/1/02 8:01 AM Page 1



# పుష్కరాల నాటికి పోలవరం పూర్తి

- 2026 జనవరి కల్లా ఎడమ కాలువ పనులు పూర్తి కావాలి
- ఈ నవంబరు నుంచే ప్రధాన డ్యామ్ పనులు మొదలెట్టండి
- సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**విజయవాడ, అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలనే లక్ష్యంతో పనులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను, కాంట్రాక్టు సంస్థలను ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా లక్ష్యానికి అనుగుణంగా వేగంగా పనులు పూర్తి చేయాలని సీఎం సూచించారు. సచివాలయంలో శుక్రవారం పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. కేంద్ర జలసంఘం, నిపుణుల కమిటీ నుంచి ఎప్పటికప్పుడు ప్రాజెక్టు పనులపై అనుమతులు తీసుకుని పనుల్ని పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ వద్దని ముఖ్యమంత్రి అధికారులకు సూచనలు జారీ చేశారు. డయాఫ్రం వాల్ మొత్తం 63,656 క్యూబిక్ మీటర్లకు గానూ 37,302 క్యూబిక్ మీటర్ల మేర పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. బట్రస్ డ్యామ్ పనులు వందశాతం పూర్తి అయినట్టు తెలిపారు. వైబ్రో కాంపాక్షన్ పనులు కూడా 74 శాతం మేర పూర్తైనట్టు సీఎంకు తెలియచేశారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పనులు పూర్తి కావాలని సీఎం స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ప్రధాన డ్యామ్ ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనుల్ని నవంబరు 1 నుంచే ప్రారంభించాలన్నారు. 2027 డిసెంబరుకు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పోలవరం కుడి కాలువను అనుసంధానించే సొరంగాల నిర్మాణం, ఎడమ కాలువకు అనుసంధానం చేసేలా అప్రోచ్ ఛానల్, హెడ్ రెగ్యులేటర్, ఇరిగేషన్ టన్నెల్, కేవల్ బండ్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

ప్రధాన ఎడమ కాలువను 2026 జనవరి నాటికల్లా అనకాపల్లి వరకూ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ, నిర్వాసితులకు పరిహార, పునరావాసాన్ని నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.

**పోలవరం వద్ద పర్యాటక ఆకర్షణలు**

దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న పోలవరం వద్ద పర్యాటకులను ఆకర్షించేలా నిర్మాణాలు ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రాజెక్టు నుంచి భద్రాచలం, పాపికొండలు, దిగువన ధవళేశ్వరం వరకూ వివిధ ప్రాంతాలను అద్భుతంగా తీర్చిదిద్దాలన్నారు. పోలవరం ప్రాజెక్టు కనెక్టివిటీ కింద ఐకానిక్ రోడ్డు నిర్మించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిని జాతీయ రహదారికి అనుసంధానించేలా చూడాలన్నారు. రాజమహేంద్రవరం కేంద్రంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేసేలా అఖండ గోదావరి ప్రాజెక్టును చేపట్టాలన్నారు. పోలవరం ప్రాజెక్టులో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఆర్టీజీఎస్‌కు అనుసంధానించాలని సూచించారు. వచ్చే వర్షాకాల సీజన్‌లోగా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షకు సీఎస్ కె.విజయానంద్, జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## హంసవాహనంపై ఆదిదంపతుల విహారం

### విజయవంతంగా దసరా ఉత్సవాలు... పూర్ణాహుతితో స్వస్తి



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. విజయ దశమి పర్వదినాన ఆదిదంపతులు హంసవాహనంపై పవిత్ర కృష్ణానదిలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజాది కాలు నిర్వహించిన అర్చకస్వాములు శ్రీ స్వామి అమ్మవార్లకు ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. దుర్గమ్మవారిని బాట్మింటన్ క్రీడాకారిణి పివి సింధు దంపతులు, కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు.

**రు.5.64కోట్ల ఆదాయం**

దుర్గమ్మవారిని దర్శించుకున్న భక్తులు కొనుగోలు చేసిన టికెట్లు, ప్రసాదాల ద్వారా మొత్తం రు.5,64,92,651ల ఆదాయం సమకూరిందని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. మొత్తం 11 రోజుల్లో 15,90,400 మంది భక్తులు దుర్గమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. దుర్గమ్మవారి అన్నప్రసాదం మొత్తం 3,45,163 మంది స్వీకరించారన్నారు.

**వెల్లువలా భవానీ మాలధారులు**



దుర్గమ్మవారి ఆలయంలో భవానీ మాలదారులు గురువారం పోటెత్తారు. శుక్రవారం కూడా భవానీల రద్దీ కొనసాగింది. భవానీ మాలదారులకు సులభంగా త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. 24 గంటలు తాగునీరు, అన్నప్రసాదం అందిచేలా ఇఓ వికె శీనా నాయక్ చర్యలు తీసుకోవడంతో భవానీ మాలధారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా శ్రీ అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా భవానీ మాలధారులు ఈఓ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. విజయదశమి సందర్భంగా 1,71,363మంది భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నారు.

## పంటల నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలి

### - వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, అక్టోబర్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఒడిశాలోని గోపాల్‌పూర్ సమీపంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో విస్తృతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుక్రవారం వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినే అవకాశం ఉందని, వ్యవసాయ మరియు హార్టికల్చర్ అధికారులు తక్షణమే ఫీల్డ్‌లోకి దిగి పంటల నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని ఆదేశించారు. అవసరమైతే ఇతర జిల్లాల సిబ్బందిని కూడా ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలకు తరలించి పంటల అంచనాలు వేయడంలో, రైతులకు సహాయం చేయడంలో వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వాయుగుండం ప్రభావం తగ్గిన తరువాత ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై స్పష్టమైన సూచనలు అందించాలంటూ వ్యవసాయ శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెవెన్యూ, విద్యుత్, పోలీస్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రైతులు నష్టపోకుండా ప్రతి ఒక్క అధికారి కట్టుదిట్టమైన పర్యవేక్షణతో పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం రైతుల పక్కన నిలబడి ఉంది. వాయుగుండం, వర్షాల ప్రభావం ఎంతటి సవాళ్లను విసిరినా, అధికారులు క్షేత్రస్థాయిలో జాగ్రత్తలు తీసుకుని రైతులకు అండగా నిలవాలని మంత్రి పేర్కొన్నారు.

ఒడిశా, ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలలో కురుస్తున్న భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదులు ఉప్పొంగుతున్న నేపథ్యంలో మంత్రి అచ్చెన్నాయుడు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఫోన్ ద్వారా ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మంత్రి అచ్చెన్న అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూములు 24/7 ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో విదీఆనీ, ఆఏదీఆనీ, పోలీసు, ఫైర్ సిబ్బంది సమర్థంగా, వేగంగా స్పందించాలని మంత్రి స్పష్టం చేశారు. వంశధార, నాగావళి నదుల తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులను ఆదేశించారు.



## మొలకలచెరువులో కల్తీ మద్యం డంప్ సీజ్

**మదనపల్లె క్రైమ్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లాలోని ములకల చెరువులో భారీ కల్తీ మద్యం తయారీ కేంద్రాన్ని శుక్రవారం ఎక్సైజ్ అధికారులు, పోలీసులు సంయుక్తంగా గుర్తించి సీజ్ చేశారు. ఈ డంప్‌లో సౌత్ ఆఫ్రికా తరహాలో నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన కల్తీ మద్యం తయారీ డంప్ విలువ సుమారు కోటి రూపాయలకు పైనే ఉంటుందని అధికారులు అంచనా వేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, తంబళ్లపల్లె నియోజకవర్గం పరిధిలోని ములకలచెరువులో ఈ అక్రమ కేంద్రాన్ని కనుగొన్నారు. కల్తీ మద్యం తయారీకి వినియోగిస్తున్న ముడిసరుకు, తయారైన బాటిళ్లను గుట్టలు గుట్టలుగా చూసి అధికారులు సైతం ఆశ్చర్యపోయారు. కోటికి పైగా విలువ చేసే తయారీ యంత్రాలు, కల్తీ మద్యానికి ఉపయోగించే రెక్టిఫైడ్ స్పిరిట్ డ్రమ్ములు, కార్కులు, ఖాళీ సీసాలు, మ్యానుఫ్యాక్చరింగ్ యంత్రాలు, పెద్ద సంఖ్యలో బాక్సుల్లో నింపిన తయారైన కల్తీ మద్యం బాటిళ్లు, మద్యం బాటిళ్లపై అతికించేందుకు సిద్ధంగా ఉన్న నకిలీ స్టిక్కర్లను సీజ్ చేశారు. స్థానికంగా పెద్ద ఎత్తున ఈ నకిలీ మద్యాన్ని తయారు చేస్తున్న 9 మందిని ఎక్సైజ్, స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన అక్రమ మద్యం, యంత్రాలు, ముడిసరుకు మొత్తాన్ని సీజ్ చేశారు. కల్తీ మద్యం తయారీ ముఠాపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ జరుపుతున్నట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఈఎస్ మధుసూదన్ రావు వెల్లడించారు. ఈ అక్రమ మద్యం తయారీకి సంబంధించి మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. అయితే ఈ కల్తీ మద్య వెనుక అధికార పార్టీ నాయకులు ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



## రైల్వే జోన్ ఆదాయం అదుర్స్

- ఈ ఆర్థిక ఏడాది 6 నెలల్లోనే రూ.10,143 కోట్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలోని దక్షి ణ మధ్య రైల్వే ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో తొలిఅర్ధ సంవత్సరంలో రూ.10,143 కోట్ల స్థూల ఆదాయాన్ని ఆర్జించింది. సరుకు రవాణా విభాగంలో 71.14 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా రూ.6,635 కోట్లతో పాటు, ప్రయాణీకులను వారి గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.2,991 కోట్ల ఆదాయాన్ని ఆర్జించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఇది గత ఆర్థిక సంవత్సరం కంటే 1.7 శాతం అధికం. సరుకు రవాణాలో గతంలో ఎన్నడూలేని విధంగా 71.14 మిలియన్ టన్నుల సరకు లోడింగ్‌ను చేయగా, దక్షి ణ మధ్య రైల్వే సిబ్బంది అసాధారణ సమిష్టి కృషి అన్ని విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా రికార్డు స్థాయి పనితీరును సాధించగలిగింది. జోన్ పరిధిలో సరుకు రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూనే, సరుకు రవాణా విభాగంలో నూతన పంథాలను ప్రవేశ పెడుతున్నారు. ఈదిశలో నిరంతర ప్రయత్నం ఫలితంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 6 నెలల్లో జోన్ 71.14 మిలియన్ టన్నుల సరుకు రవాణా వస్తువులను రవాణా చేయడం ద్వారా అత్యుత్తమ సరుకు రవాణాను నమోదు చేసింది. ఇదే కాలంలో గత సంవత్సరంలోని సరుకు రవాణా కంటే ఇది 4.13 మిలియన్ టన్నులు అధికం. (67 మిలియన్ టన్నులు) ఇనుప ఖనిజం, ఉక్కు కర్మాగారాలకు ముడి పదార్థాలు, సిమెంట్ మొదలైన వస్తువుల లోడింగ్ పెరగడంతో సరుకు రవాణాలో పెరుగుదల ప్రధానంగా ఉంది. అదేసమయంలో, వీలైనంతవరకు అవసరాన్ని బట్టి ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడానికి, నడపడానికి జోన్ ప్రయాణీకుల రవాణా ధోరణులను నిరంతరం పర్యవేక్షి స్తోంది. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ప్రవేశపెట్టిన రైళ్లు మంచి ఆదరణతో నడుస్తున్నాయి. అదనంగా, డిమాండ్ ఉన్న ప్రాంతంల్లో అదనపు బోగీలతో రైళ్లను నడుపుతోంది, ప్రత్యేక రైళ్ల నిర్వహణకు అదనంగా దీని వలన వెయిట్‌లిస్ట్ లోనున్న ప్రయాణీకులకు ఉపయోగపడుతోంది. ప్రయాణీకుల విభాగంలో.. ఆదాయం పరంగా, ఈ కాలంలో జోన్ రూ.2,991 కోట్ల ఆదాయాన్ని సాధించింది. కంటే 2.8 శాతం అధికం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయ ఆశాజనకంగా ఉండటంతో దక్షి ణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సంతృప్తి వ్యక్తం చేసారు.

# ఇక జనాభా పునరుత్పత్తిపై దృష్టి

- ఫెర్టిలిటీ రేటు 2.1శాతం వృద్ధి చేసేందుకు చర్యలు
- స్థానిక సంస్థల్లో పోటీకి ఎందురు పిల్లలున్నా అర్హులు
- సాగు, తాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయింపు
- ధాన్యం సేకరణ బకాయిల చెలింపునకు కేబినెట్ ఆమోదం
- మంత్రివర్గ భేటీ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారధి



**విజయవాడ, అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఇకపై జనాభా పునరుత్పతిపై అత్యంత దృష్టిని పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలసు పార్థసారధి స్పష్టం చేసారు. స్థానిక సంస్థల్లో పోటీకి, నీటి సంఘాలకు ఎంపికకు సంబంధించి ఇద్దరు పిల్లల మించి ఉండకూడదనే నిబంధన ఉండేదని ఇప్పుడు ఇక ఆ రూల్ లేదన్నారు. గతంలో అధిక జనాభాను నియంత్రించే క్రమంలో ఇద్దరు పిల్లలు అనే నిబంధనను ఏర్పాటు చేశారని తెలిపారు. మంత్రి పార్థసారధి శుక్రవారం సాయంత్రం తరువాత ఏపీ సమాచార శాఖ సమావేశ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ 28 సంవత్సరాలు అమలు చేసిన తర్వాత ప్రస్తుతం రాష్ట్రంలో సంతాన ఉత్పత్తి రేటు గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం టోటల్ ఫెర్టిలిటీ రేటు 1.6గా ఉంది. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్ర భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. అందుకే టోటల్ ఫెర్టిలిటీ రేటు కనీసం 2.1 ఉండాలి. ఇద్దరు పిల్లలు మించి ఉండరాదు అనే నిబంధనను తొలగించాల్సి ఉంది. ఈ విషయంపై సీఎం చంద్రబాబు స్థిర నిర్ణయంతో ఉన్నారన్నారు. ఆయన ప్రతిపాదన మేరకు నేడు జరిగిన మంత్రి మండలి సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఈ క్రమంలోనే జలవనరుల శాఖ పరిధిలో మేనేజింగ్ కమిటీ సభ్యునిగా చైర్మన్, వైస్‌చైర్మన్, ప్రెసిడెంట్, వైస్‌ప్రెసిడెంట్) ఎంపికకు లేదా కొనసాగడానికి అనర్హతకు సంబంధించిన ఉపసెక్షన్ (5)ని తొలగించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రైతుల నిర్వహణ నీటిపారుదల వ్యవస్థ చట్టం, 1997లోని సెక్షన్ 14కి సవరణ చేయడానికి రూపొందించిన ముసాయిదా బిల్లుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పిందని మంత్రి పార్ధసారధి వివరించారు.

ఇకనుంచి ఇద్దరి నుంచి పిల్లలు కలిగిన వ్యక్తులను కూడా మేనేజ్మెంట్ కమిటీలో సభ్యులుగా ఎంపిక చేయవచ్చు, కొనసాగించవచ్చు. ఈ సవరణ ద్వారా ఏపీ ఎఫ్ఎంఐఎస్ చట్టం, 1997 సెక్షన్ 14లోని సబ్ సెక్షన్ 5 తొలగించబడుతుంది.

- హెచ్ఎన్ఎస్ఎస్-దశ 1: రాకెట్ల గ్రామం సమీపంలో అమిద్యాల లిఫ్ట్ పథకాన్ని ప్రారంభించేందుకు, హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్-దశ 2: ప్యాకేజీ 52ఏ (బ్యాలెన్స్ వర్క్)కు రూ.72.30 కోట్ల విలువైన రెండు పనులకు పరిపాలనా ఆమోదాన్ని ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. 2019లో ప్రారంభించిన పనులను గత ప్రభుత్వం రద్దు చేసింది.
- ప్రకాశం బ్యారేజీ, దివిసీమ ప్రాంతంరెండింటి యొక్క కీలకమైన భద్రత మరియు నిర్మాణ సమగ్రత కోసం రూ.449.92 లక్షల విలువైన 4వ వరద నష్ట మరమ్మతు పనులకు పరిపాలనా ఆమోదం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెల్పింది. గత సంవత్సరం వచ్చిన వరద కారణంగా జరిగిన నష్ట నివారణకు 517 పనులను రూ. 107 కోట్లతో ఇప్పటికే చేపట్టడం జరిగింది.
- రూ.3,19,48,000/ అంచనా వ్యయంతో "వైఎస్ఆర్ కడప జిల్లాలోని మైలవరం ఆనకట్టకు అవసరమైన ప్లేట్లు, యాంగిల్స్, హై టెన్షన్ బోల్టులు, నట్లలతో రేడియల్ క్రెస్ట్ గేట్లను బలోపేతం చేసే పనికి పరిపాలనా ఆమోదం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెల్పింది. 2021 నవంబరులో వచ్చిన భారీ ఇన్‌ఫ్లో మూలంగా ఇవి అన్ని డ్యామేజీ అయితే గత ప్రభుత్వం ఏమీ పట్టించు కోలేదు.
- 1154.03 ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందజేయడానికి తిరుపతి జిల్లాలోని తిరుపతి, తిరుమలకు మంచి నీరు అందించడానికి ములపల్లి ట్యాంక్ (నారావారిపల్లె సమీపంలో) 4 క్యాస్కేడింగ్ ట్యాంకులు, కల్యాణి డ్యామ్‌కు నీటి సరఫరా పనులకు రూ.126.06 కోట్లతో పరిపాలనా ఇచ్చే ఆమోదం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెల్పింది.
- అనంతపురం జిల్లాలోని ఉరవకొండ, వజ్రకరూర్, విడపనకల్ మండలాల్లోని 10,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడానికి వజ్రకరూరు మండలం, రాగులపాడు గ్రామం సమీపంలోని కొట్టాలపల్లి లిఫ్ట్ పథకం నుండి ప్రధాన కాలువ నుండి 177.000 కి.మీ. వద్ద 100 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయడానికి రూ.55.60 కోట్లకు పరిపాలనా ఇచ్చే ఆమోదం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెల్పింది. 10,500 ఎకరాలకు సాగు, మంచినీరు అందజేయడం జరుగుతుంది.
- అనంతపురం మిడ్ పెన్నార్ ప్రాజెక్ట్‌కు రబ్బరు సీల్స్ మార్చడం, కొత్త వాక్‌వే వంతెన నిర్మాణం, రేడియల్ క్రెస్ట్ గేట్లకు ఇసుక బ్లాస్టింగ్ పెయింటింగ్, కొత్త ప్రధాన కంట్రోల్ ప్యానెల్ బోర్డుల సరఫరా నిర్మాణం, సబ్‌డిస్ట్రిబ్యూషన్ ప్యానెల్ బోర్డులు, కంట్రోల్ ప్యానెల్ బోర్డులు, ఆనకట్ట సుందరీకరణ పనులకు రూ.5.20 కోట్లకు పరిపాలనా ఇచ్చే ఆమోదం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెల్పింది.
- ఆటో డ్రైవర్ల సేవ పథకం అమలు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2,90,669 డ్రైవర్లకు రూ.436 కోట్ల మేర లబ్ధి చేకూరనుంది. 4వ తేదీన ఈ పథకాన్ని అమలుపర్చనుంది. అర్హులు ఎవరికైనా ఈ పథకం అందకపోతే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మహిళా శక్తి పథకాన్ని ఇప్పటికే 10 కోట్లు మంది మహిళలు వినియోగించుకున్నారు. ఈ కారణంగా ఆటో డ్రైవర్లకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారి సమస్యలను పరిష్కరించేందుకు ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

- నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుండి స్టేట్ కోఆపరేటివ్ మార్కెలింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ ద్వారా రూ.1,000 కోట్ల అదనపు వర్కింగ్ క్యాపిటల్ రుణాన్ని పొందేందుకు ప్రభుత్వ హామీని పొడిగించడానికి మరియు ఆ మొత్తాన్ని విజయవాడలోని స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లెఫ్టినెంట్కి ఇంటర్‌కార్పొరేట్ రుణంగా బదిలీ చేయడానికి, మంత్రి మండలి ఆమోదం తెల్పింది.
- ఈ ఏడాది దాదాపు 53 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించి, 95 శాతం ధాన్యానికి 24 గంటల్లోనే చెల్లింపులు చేయడం జరిగింది. 20 మిలియన్ కేజీల పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేసింది. కోకో రైతులకు అదనంగా కేజీకి రూ.50లు, మామిడి రైతులకు అదనంగా కేజీకి రూ.4/ ప్రభుత్వం ఇవ్వడం జరిగింది.
- ఛారిటబుల్ హిందూ మత సంస్థలు. ఎండోమెంట్స్ చట్టం, 1987 (1987 చట్టం నం.30) లోని సెక్షన్ 19(1) ను సవరిస్తూ ఆ సెక్షన్ నుండి "లేదా కుష్టు వ్యాధితో బాధపడుతున్నారు" అనే పదాలను తొలగించే ముసాయిదా బిల్లు ఆమోదం కోసం ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.
- ఏపీ. నిరంతరం పనిచేసే రిఫరెన్స్ స్టేషన్ నెట్‌వర్క్‌ను నేషనల్ సిఓఆర్ఎస్ ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు సర్వే ఆఫ్ ఇండియా, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, బివీ। మధ్య కుదిరే అవగాహన ఒప్పందాన్ని ఆమోదించడానికి మరియు మంగళగిరిలోని సర్వే సెటిల్‌మెంట్స్ ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్‌కు అవగాహన ఒప్పందంపై సంతకం చేయడానికి అధికారం ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. ఈ డాటా బేస్ వల్ల భూ వివరాలు సర్వే చేయడానికి ఉపయోగపడుతుంది. ఎవరికైనా ఈ డాటా సరఫరా చేసేందుకు అవకాశం ఏర్పడుతుంది.
- నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని 174.10 ఎకరాల భూమిని మెస్సర్స్ గ్రీన్కో ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ స్థాపన కోసం నెడ్‌క్యాప్‌కు బదిలీ చేయడానికి అప్పటి విధానం ప్రకారం జీవో ఎంఎస్ 16, ఎనర్జీ డిపార్ట్‌మెంట్, తేదీ జూన్ 13న 2020 ప్రకారం ఎకరాకు రూ.5,00,000/ నిర్ణయించిన భూమి రేటును ఆ సమయంలోని అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని సాధారణ షరతులకు లోబడి నిర్ణయించడం అయిందని, అయితే జిల్లా కలెక్టర్ ప్రతిపాదించిన విధంగా ఇంధన శాఖ స్పష్టం చేసిన విధంగా ఎకరా మార్కెట్ విలువ రూ. 6.25 లక్షలుగా నిర్ణయిస్తూ రెవిన్యూ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.
- విజయవాడలోని ఏపీ ట్రాన్స్‌కో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అభ్యర్థన మేరకు, జీవో నెంబర్ 36 సవరణకు ఆ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది, ఏపీలోని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ప్రకారం గ్రీన్ హైడ్రోజన్ దాని ఉత్పన్నాల ప్రమోషన్ కోసం ఒక సలహా కమిటీని ఏర్పాటు చేయడానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. దేశంలోనే తొలిసారిగా గ్రీన్ హైడ్రోజన్ మన రాష్ట్రంలోనే అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగింది.
- కాకినాడలోని 1.0 ఎంఎంటిపిఏ గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత గ్రీన్ అమ్మోనియా తయారీ కంపెనీ గ్రీన్ అమ్మోనియా (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్థన మేరకు పత్రాల సమర్పించడంలో జాప్యానికి విధించిన జరిమానాతో పాటు, ఇండియన్ స్టాంప్ చట్టం, 1899లోని సెక్షన్ 9 (1) కింద స్టాంప్ డ్యూటీని,రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 78 కింద రిజిస్ట్రేషన్ రుసుమును మినహాయించడానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పిందని మంత్రి పార్థసారథి వివరాలు వెల్లడించారు.

## విజయవాడలో దారుణం

**తెలంగాణ మహిళకు విజయవాడలో వేధింపులు**

**ఇద్దరు యువకులపై కేసు నమోదు**

**విజయవాడ, అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ మహిళపై విజయవాడలో ఇద్దరు యువకులు వేధింపులుకు గురిచేసినట్లు కీలక సమాచారం. ఈ వ్యవహారనఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.దసరా సందర్భంగా శ్రీ దుర్గాదేవి దర్శనం కోసం వచ్చిన తెలంగాణ నుంచి ఒక మహిళ వచ్చింది. ఆమెను ఇద్దరు యువకులు వెన్నంటి చాకచక్యంగా నగ్న వీడియోలు చిత్రీకరించారు. గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన చోటు చేసుకుంది. గవర్నర్ పేటలోని ఓ లాడ్జిలో స్నానం చేస్తున్న మహిళను పక్క రూంలో నుంచి ఇద్దరు యువకులు వీడియో చిత్రీకరించారు. అలజడి కావడంతో యువకుల్ని గుర్తించిన బాధితురాలు వెంటనే గవర్నర్ పేట పోలీసులను బాధితురాలు ఆశ్రయించింది. అయితే ఈ విషయంలో పోలీసులు తాత్సారర్యం చేసినా చివరికి ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

## ఉగ్రవాదంపై రాజీపడే ప్రసక్తే లేదు

**రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

**హైదరాబాద్, అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి:** భారత గౌరవం, భూభాగ విషయంలో తామెప్పుడూ రాజీ పడలేదని, పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా దాడులు చేసినప్పుడు ఉగ్రవాదుల మతం ఏమిటో తాము అడగలేదని, సాధారణ ప్రజలను, సైనిక స్థావరాలను ఉగ్రవాదులను మాత్రమే టార్గెట్ చేశామని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జిఐటిఐ) హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో హైటెక్స్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న జీటో కనెక్ట్ 2025 ప్రారంభ సెషన్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ప్రారంభించారు. 2016 సర్జికల్ స్ట్రైక్, 2019 బాలాకోట్ ఎయిర్‌స్ట్రై, 2025లో ఆపరేషన్ సింధూర్ సమయంలోనైనా మరెప్పుడైనా ఇదే విధానంలో మన విధానం ఉంటుందన్నారు. భారత దేశం తన సైనిక, ఆర్థిక శక్తిని పెంచుకోవడం ఇతరులపై ఆధిపత్యం చెలాయించడానికి కాదని, దేశ సాంస్కృతిక విలువలు, ఆధ్యాత్మిక సంప్రదాయాలు, మహావీరుడు బోధించిన మానవీయ ఆదర్శాలను కాపాడుకోవడానికేనని మంత్రి స్పష్టం చేశారు.